ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 184, పేజీలు : 10+4 వెల : 6.50

## మహిళా సాధికరతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి: మోడీ

## మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది అదృశ్యం

5లో

## ఎమ్మెల్యేల ఆస్తులు 55వేల కోట్లు పైనే..

అందరూ బిలియనీర్లే..
మొత్తం బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు - 16,234 కోట్లు
కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 15,798 కోట్లు
వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు 3,379 కోట్లు
బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 1,443 కోట్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశంలోని సంపన్నులైన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సుమారు 4వేల మందికిపైగా ఉన్నసంగతితెలిసిందే. ఇపుడు వీరందరి వద్ద ఉన్న ఆస్తుల విలువ అక్షరాలా 55 వేల కోట్ల రూపాయలని తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ నేషనల్ ఎలక్షన్‌వాచ్, ఎన్ఇడబ్ల్యు సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసిన నివేదికను తాజాగా విడుదలచేసారు. ఈ ఎమ్మెల్యేల్లో ఒక్క కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలే దేశంలోని మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తంకలిపినా కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఇక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల మొత్తం విలువలు 32 వేలకోట్లకుపైగానే ఉనర్నాయి.
దేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి అందించిన అఫిడవిట్‌లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే ఈ నివేదికనుక్రోడీకరించారు. మొత్తం 28రాష్ట్రాలు, అసెంబ్లీలు ఉన్న రెండు కేంద్ర పాలితప్రాంతాల్లోని ఎమ్మెల్యేల సమాచారంతో ఈ నివేదిక విడుదలయింది. ≫2

## గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం

### చిన్నారులకు అత్యంత నాణ్యమైన చదువు

### ఆంగ్ల పరిజ్ఞానం, సామాజిక విజ్ఞానం బోధన

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ్ ప్లస్ కిట్ల పంపిణీని ప్రారంభించిన సిఎం జగన్


వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ టెక్‌హోమ్ రేషన్ కిట్లుపంపిణీ చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా అంగన్‌వాడీలను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ ఫౌండేషన్ స్కూళ్లలో పిల్లలకు అత్యంత నాణ్యమైన విద్య.శక్తివంతమైన పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాల కోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసామన్నారు.చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యాఅవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు.ఈ పూర్వ ప్రాథమిక విద్యాలయాలో విద్యార్థులను అతి చిన్న వయస్సునుంచే ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామాజిక విజ్ఞానం, ఆంగ్ల పరిజ్ఞానం అందిస్తామన్నారు.
ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు.సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. ఫౌండేషన్ స్కూళ్ళలో చిన్నారులకు బోధనపై దృష్టిపెట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు గర్భిణీలు,బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్‌హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు,బాలింతలకు టేక్‌హోమ్ కిట్‌లను సిఎం అందించారు.వారితో చిన్నారులతో ముచ్చటించారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా,అరకిలో వేరుశెనగచిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలోబెల్లం,అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో ≫2



## ఈ సభకు.. నే రాను!

### ఇంత గందరగోళమా! సభ జరగనివ్వరా?

### ఎంపిల ప్రవర్తనలో మార్పు వచ్చేదాకా లోక్‌సభలో అడుగుపెట్టబోనంటూ ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** మణిపూర్ అంశంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముందుకు సాగడం లేదు. ఈ తరుణంలో బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. అయితే ఈ వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్రంగా పరిగణించారు. ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేంత వరకు తాను సభలో అడుగుపెట్టబోనంటూ ప్రకటించారు ఆయన. ఓ వైపు అధికార పక్షం, మరోవైపు విపక్ష సభ్యులపైనా ≫2

## టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

### కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికె సింగ్

5లో

## కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

### నలుగురు నిందితుల అరెస్ట్, తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు వెల్లడి


మీడియాతో మాట్లాడుతున్న ఎసిపి హనుమంతరావు

**విజయవాడ క్రైం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కిడ్నీ మార్పిడి కేసులో భవానీపురం పోలీసులు భవానీపురం, హెచ్‌బి కాలనీకి చెందిన కాటి కార్తీక్,కాటి నాగమణి,తమ్మిశెట్టి వెంకయ్య, బాలభాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన వనమాల కనకలక్ష్మి అలియాస్ బంగారిలను అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి మధ్యాహ్నం 2 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న భవానీపురం తహసీల్దార్ భవానీపురం పోలీసులకు ఒక ఫిర్యాదు చేశాడని తెలిపారు. అందులో ఒక మహిళ తన బంధువుకు కిడ్నీ సమస్య ఉందని తన కిడ్నీని అతనికి దానమివ్వడానికి నిర్ణయించుకున్నానని, దీని నిమిత్తం ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకున్నామని,సదరు అర్జీని విచారించగా సదరు మహిళ డబ్బు కోసం తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దానిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అంతేకాక సదరు తహసీల్దారుపై వ్యక్తులు కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్,వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకుందని మరొక ఫిర్యాదును దాఖలు చేయగా దానిపై కూడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సిపి క్రాంతి రాణా టాటా తీవ్రంగా స్పందించి, ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి హనుమంతరావు,భవానీపురం సిఐ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేసామని వెల్లడించారు.
బుధవారం భవానీపురం షాదీఖానావద్ద పై నిందితులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. కాటి కార్తీక్ తాపి పనిచేస్తుంటాడు. కరోనా అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యవహరించే బాబూరావు అను వ్యక్తి పరిచయం కాగా,బాబూరావు వద్ద కొన్ని రోజులు రోజు వారి జీతం క్రింద పనిచేస్తూ బాబూరావు చెప్పిన వ్యక్తులను ఆస్పత్రికి తీసుకెళ్లడం,పరీక్షలు చేయించడం,తీసుకురావడం వంటి పనులను చేసేవాడు. ఈ క్రమంలో ప్రముఖ ఆస్పత్రిలో పనిచేసే ఒక వ్యక్తి ద్వారా దీపక్‌రెడ్డి(కిడ్నీ రిసీవర్)ని పరిచయం చేసుకుని కిడ్నీ ఇచ్చినందుకు గాను రూ.29 లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్తీక్ తనకు తెలిసిన మహిళ ద్వారా వేరొక మహిళ కిడ్నీ, ఇవ్వడానికి సుముఖం తెలిపిందని ఆమెను తనిఖీ ≫2

## కమిషన్లకోసమే వారందరు

### పెండింగ్ పనులను పరిశీలించిన చంద్రబాబు

### వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తాం


బుధవారం జమ్మలమడుగు పట్టణం రోడ్డుషోలో పాల్గొన్న చంద్రబాబు

**జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** . బుధవారం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడు జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గాల్లో రోడ్డుషో క్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే కేవలం కమీషన్లు తినేందుకే పని చేస్తున్నారని తోపుడు బండి వ్యాపారం చేసుకునే వారి దగ్గర నుంచి చికెన్ సెంటర్ నడుపుకునే వారి వరకు ఒక్కొక్కరి వద్ద కమీషన్ల కోసమే పని చేస్తున్నారన్నారు. వారి ఆస్తులు పెంచుకునేందుకే వారి పనితీరు ఉందన్నారు. భూపేష్‌రెడ్డి అలా కాదని జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కావునా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే భూపేష్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి తల్లులు, ఆడపడుచులు మహిళలకు టిడిపి మేనిఫెస్టో ఎంతో ఉపయోగపడుతుందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకంతో ప్రతితల్లి ఖాతాలో రూ.15వేలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**వైఎస్సార్సీ నాయకుల రాకతో కాసేపు ఉత్కంఠ**

చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పులివెందుల పూలంగళ్ల వద్ద వైఎస్సార్సీకి చెందిన కొంతమంది వైఎస్సార్సీ జెండాలు పట్టుకొని కేకలు వేయడంతో టిడిపి వర్గీయులుమధ్య ఘర్షణవాతావరణం ఏర్పడింది. చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భంగా టిడిపి శ్రేణులు పులివెందుల పూలంగళ్ల వద్ద భారీగా చేరుకున్నారు. అయితే వైఎస్సార్సీ శ్రేణులు రెండు వాహనాల్లో వైఎస్సార్సీ జెండా చేతబట్టి జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఇక్కడికి రావడంతో, దీంతో కోపోద్రిక్తులైన టిడిపి శ్రేణులు వారిని వెంబడించారు. దీంతో కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది క్రింద పడిన వైఎస్సార్సీ జెండాను టిడిపి కార్యకర్తలు కాల్చాలని చూస్తున్న తరుణంలో అక్కడే ఉన్న ఒక వైఎస్సార్సీ కార్యకర్త జెండాపై నీళ్లు చల్లారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టి వైఎస్సార్సీ కార్యకర్తను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## జనసేన తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

### ఖరారు చేసిన పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు.తనకు అత్యంత సన్నిహితుడు,పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌ను తెనాలి జనసేన అభ్యర్థిగా ప్రకటించారు.ఈ స్థానం నుంచే 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు.ఆయనకు ఆ ఎన్నికల్లో 25వేల వరకు ఓట్లు లభించాయి. ఎన్నికల అనంతర పరిణామాల్లో ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, ఐపిఎస్ అధికారి వివి (జెడీ) లక్ష్మీనారాయణ పవన్‌ను వదిలి వెళ్లినా, వైకా ంగ్రెస్‌ను నుంచి భారీ ఆఫర్ లభించిన నాదెండ్ల పవన్‌ను అంటి పెట్టుకుని ఉన్నారు. ఆయన పవన్ కీలక రాజకీయ మార్గనిర్దేశకుడు. ఆయన గత నాలుగేళ్లుగా తెనాలి నుంచే పోటీచేసి గెలుస్తాననిస్పష్టం చేసారు.
ఈ క్రమంలో తమ పార్టీ తొలి అభ్య ≫2

## అమాయకులకు 'షేర్' టోకరా

### హైదరాబాద్‌లో పట్టుబడిన ఎపి నేరగాళ్ల ముఠా

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులను నిండా ముంచిన ఓ ముఠా బాగోతాన్ని నగర సైబర్ క్రైం పోలీసులు రట్టు చే శారు. ఈ సందర్భంగా ఎపిలోని పీలేరుకు చెందిన ఐదుగురు నేరగాళ్లను అరెస్టు చేసి వారి వద్దనుంచి 31 లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. పీలేరుకు చెందిన తిప్పనగిరి సాయిచరణ్ కుమార్ రెడ్డి ఎనిమిది నెలల క్రి తం ఇంటిగేయర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశాడు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి సలహాలు ఇచ్చేందు కోసం దీనిని ఏర్పాటు చేశాడు. ఈ కంపెనీకి సెబి నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి వుండగా అలాంటిది ఏమీ చేయలేదు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అను మతి పొందలేదు.
ఇదే సమయంలో పీలేరులో తన కంపెనీని ప్రారంభించి 38 మంది టెలికాలర్స్‌ను ఉద్యోగులుగా చేర్చుకున్నాడు. దీంతో పాటు తన కంపెనీలో సహాయంగా వుండేందుకు తానుండే ప్రాంతానికే చెందిన కొత్తల మహేష్‌ను మేనేజర్‌గానూ, రెడ్డివారి హరిబాబు యాదవ్, కొర్రు అజిత్‌లను ఫ్లోర్ మేనేజర్లుగానూ మాదిగ దివాకర్‌ను టీం లీడర్‌గానూ నియమించుకున్నాడు. దీని తరువాత సాయిచరణ్ కుమార్ రెడ్డి తన కార్యాలయంలో పనిచేసే టెలికాలర్స్ సహాయంతో దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాలకు చెందిన షేర్ మార్కెట్ ≫2



## రైతు బజారులో టమాటా రూ.50కే

### విజయవాడలో టమాటాల కోసం బారులు తీరుతున్న జనం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** టమాటాధరలు ఆకాశంవైపు దూసుకుని పోతుంటే వినియోగదారులు అల్లాడుతున్నారు. మార్కెట్లో రూ.120 నుంచి రూ.160 టమాటా ధర ఉంటే, కార్పోరేట్ మాల్స్‌లో రూ.200లు అమ్ముతున్నారు.ఈ క్రమంలో మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వం రూ.50కే విక్రయిస్తుంది.రైతు బజారుల్లో రాయితీపై ఇచ్చే ఈ టమాటాల కోసం వినియోగదారులు తెగ ఎగబడుతున్నారు. విజయవాడలో ఉదయం ఏడు గంటల నుండే జనం రైతు బజా రుల వద్ద టమాటాల కోసం బారులు కట్టి ఉంటున్నారు.మాములు మార్కెట్లో టమాటా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతుబజారుల్లో టమాటాలు రూ.50కే ఇవ్వడంతో క్యూలుకట్టి కొనుగోలు చేస్తున్నారు.

## అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మప్రచారం

### 6న అన్నవరం దేవస్థానం నుంచి ప్రారంభం: మంత్రి సత్యనారాయణ



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మ ప్రచారం చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో రుజువర్తనం, మౌలిక, నైతిక విలువలను పెంపొందిస్తామన్నారు.ఈ నెల 6వ తేది నుంచి అన్నవరం దేవస్థానం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.
నెలరోజుల పాటు చుట్టుపక్కల ఉన్న దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆధ్యాత్మిక, తాత్విక, ధర్మ ప్రవచనాలతో పాటు చట్టుపక్కల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్థానిక కళాకారులను ఇందులో భాగస్వాములను చేసి,వారి ప్రతిభకు గుర్తింపుగా పారితోషకం అందిస్తామన్నారు. సనాతన ధర్మప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ధర్మప్రచార పరిషత్‌ను త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు.తిరుపతి హథీరాంజీ మఠానికి గతంలో మహోతుగా ఉన్న అర్జున్‌దాస్ పలు అక్రమాలకు పాల్ప డినట్లు త్రిసభ్య కమిటీ ధ్రువీకరించిందన్నారు. అతనిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ధార్మిక పరిషత్ నిర్ణయించింద న్నారు.శ్రీవాణి ట్రస్టు నిధులతో చేపట్టిన 1917 దేవాలయాల నిర్మాణాలు నవంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు.
రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను కలుషితం చేయడానికి చంద్రబాబు,ఆయన దత్త పుత్రుడు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంత చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలును అడ్డుకోవాలని నానా తిప్పలు పడుతున్నారన్నారు.



బుధవారం గురుగ్రామ్‌లో ఆందోళనకారుల ఆగ్రహానికి ధ్వంసమైన దుకాణాలు

# పౌష్టికాహారం

లబ్ధిదారులలోపై నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపదార్థాల నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సులోనే పసిమొగ్గలలాంటి బాలికల జీవితాలను చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు. మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గత 46నెలల తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలకు ఎంతటి మంచి స్పందన లభిస్తోందన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాస్యత ఉండగా..ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఆ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు.సంపూర్ణపోషణ్,ఫ్లస్.గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.వైఎస్ఆర్ కాలనీల్లో అక్షరాల 31లక్ష ఇళ్ల నిర్మాణం అక్కచెల్లెమ్మలకే హక్కు కల్పిస్తూ చేస్తున్నామన్నారు.రాజకీయంగా కూడా అక్కచెల్లెమ్మలు వాళ్లకాళ్ల మీద నిలబడటానికి వీలుగా నామినేటేడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో గతంలో పోల్చితే మహిళలపై నేరాలు తగ్గాయన్నారు. మహిళలపై నేరాల దర్యాప్తుకు గతంలో100 రోజులు పడితే ఇప్పుడు 53రోజుల అంతకన్నా తక్కువకు తగ్గించామన్నారు.1000 వరకు నేరాలకు వారం రోజుల లోపు చార్జిషీటులు తయారు చేసినట్లు తెలిపారు.సైబరు నేరాలకు సంబంధించి కేసుల్లో, లైంగిక నేరాలకు సంబంధించి కేసుల్లోను చార్జీషీటు అత్యంత వేగంగా నమోదు చేసామన్నారు.ఈ రోజున అక్క చెల్లెమ్మ ఫోన్లు ఏ సమస్య వచ్చినా ఎటువంటి వేదింపు జరిగినా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకుని వాళ్ల ఫోటో దిశ యాప్ బటన్ నొక్కిన వెంటనే కేవలం 20 నిమిషాల్లో పోలీసులు వారి దగ్గరకు వచ్చి,వారికి అన్ని విధాలుగా తోడుండే వ్యవస్థను తీసుకుని రాగలిగామన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లను సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.900ల దిశ పెట్రోలింగ్ న్యూటిలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్కులను ఏర్పాటు చేసామన్నారు.అక్కచెల్లెమ్మలకు మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకుతెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు. వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు స్టేట్‌సిలబస్‌లో చదివే స్టూడెంట్ కన్నా మంచి అవగాహనని కలిగివుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యాంశాలు అందుబాటులో ఉండాలన్నారు.

గర్భిణీలు, బాలింత తలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు,అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. మూడవ తరగతి నుండే టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలైందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కచ్చితంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించాలన్నారు.పట్టి పరిస్థితులో ఫౌండేషన్ స్కూళ్లలో చదువు విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం, ఫొనెటిక్స్, వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.మాంటిసోరి విద్యావిధానంపైన శ్రద్ధపెట్టాల న్నారు. మాంటిసోరి విద్యావిధానంపై ఆ సంస్థ ప్రతినిధితో ఇదే సమావేశంలో సీఎం జగన్ చర్చించారు. సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖామంత్రి కెవి ఉషాకిరణ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమశాఖ ముఖ్యకార ్యదర్శి ఎ.జయలక్ష్మి,పౌరసరఫరాల శాఖ (వ్యవసాయ,కమిషనర్(పౌరసరఫరాలు మార్కెటింగ్ ఆహార సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ లిమిటెడ వీసీ అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత,ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ జె.నివాస్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ దృశ్యం

# 55వేల కోట్లు పైనే..

మొత్తం 84 రాజకీయ పార్టీలకు చెందిన 4033 మంది శాసనసభ్యుల్లో సిట్టింగ్‌లుగా ఉన్న 4001 మంది అఫిడవిట్లను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన ఆస్తులవివరాలు వెల్లడి అయ్యాయి. వీరి మొత్తం ఆస్తుల విలువ 54,545 వేలకోట్లుగా ఎమ్మెల్యేల సగటు ఆస్తివిలువలు 13.63 కోట్లుగా ఉంది. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో సగానికిపైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలవేనని తేల్చింది. ఈ రెండుపార్టీలకు చెందిన ఎమ్మెల్యేలకు మొత్తం 32,032 కోట్ల ఆస్తులున్నాయి. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో 58.73 శాతం బిజెపి,కాంగ్రెస్ పార్టీలవేగా బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తుల విలువ సిక్కింలో బడ్జెట్ 11,807 కోట్లు, మిజోరామ్‌బడ్జెట్ 14,210 కోట్లు బడ్జెట్లు కంటే ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఇక మొత్తం ఆస్తుల విలువను చూస్తే నాగాలాండ్, మిజోరాం, సిక్కిం రాష్ట్రాల్లోని తాజా బడ్జెట్‌కంటే ఎక్కువ ఉంది. ఈ మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా 49,103 కోట్లుమాత్రమేనని ఎడిఆర్ స్పష్టం చేసింది. దేశంలో అత్యధిక ఆస్తులున్న ఎమ్మెల్యే రాష్ట్రంగా కాంగ్రెస్‌పాలిత కర్ణాటక ఎక్కువగా ఉంది.మొత్తం 14,359 కోట్లుగా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయి. ఇక త్రిపురలో అతితక్కువ ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా నిలిచింది. ఇక్కడ మొత్తం 90 కోట్లుమాత్రమే ఉన్నట్లు తేల్చింది. ఇక కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలు మిజోరం, సిక్కిం రాష్ట్రాల బడ్జెట్‌కంటే ఎక్కువ ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలోపొందుపరిచారు. ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల్లో కర్ణాటక సభ్యుల వాటాయే 26శాతంగా ఉంది. ఇక రాజస్థాన్, పంజాబ్, బీహార్,బెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, అస్సాం ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మేఘాలయ సిక్కిం, నాగాలాండ్, జార్ఖండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి వంటి 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులకంటే కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ అని తేలింది. 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తుల విలువ 13,976 కోట్లు మాత్రమేనని నిర్ధారించింది. కర్ణాటకలో 223 మందిఎమ్మెల్యేలుండటే 14,359 కోట్లు ఆస్తులతో అగ్రస్థానంలో ఉంది.

రెండోస్థానంలో 284 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్ర 6679 కోట్లుతో ఉంది. మూడో స్థానంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేల ఆంధ్రప్రదేశ్ 4914 కోట్లతో ఉంది. ఇక చివరి మూడు స్థానాల్లో మణిపూర్, మిజోరం, త్రిపురలునిలిచాయి. 60స్థానాలున్న మణిపూర్‌లో ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల రూ.225 కోట్లు, 40 మంది స్థానాలున్న మిజోరామ్ ఎమ్మెల్యేల ఆస్తులు 190 కోట్లు, 59 స్థానాలున్న త్రిపుర ఎమ్మెల్యేల ఆస్తులు 90 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలో ఉన్న పార్టీల ఆధారంగా ఎమ్మెల్యేల లెక్కలు కూడా ఎడిఆర్ విడుదలచేసింది.

వీటిలో 1356 మంది ఉన్న బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లుగా ఉంది. 719 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తులు 15,798 కోట్లుగా ఉన్నాయి. ఇక146 మంది వైసిపి ఎమ్మెల్యేల ఆస్తులు 3379 కోట్లుకాగా 131 మంది ఎమ్మెల్యేలున్న డిఎంకెపార్టీ సభ్యుల ఆస్తులు 1663 కోట్లు అని తేల్చింది. 103 మంది ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు 1443 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్‌నివేదిక వెల్లడించింది.

# 'షేర్' టోకరా

వ్యాపారం చేసే వారి సెల్ నంబర్లను వెబ్‌సైట్ల ద్వారా సేకరించడం ప్రారంభించారు. వీరందరికి ఫోన్‌లు చేస్తూ మీ షేర్ మార్కెట్ వ్యాపారం బాగా సాగాలంటే మా సలహాలు తీసుకోండని నమ్మించేవారు. ముందుగా వారి వద్ద నుంచి కొంతమేర నగదు తీసుకుని లాభాలు వచ్చినట్లు వారిని నమ్మించి వారి ఖాతాల్లో కొంత డబ్బులను వేసేవారు. ఆ తరువాత తన ను నమ్మిన షేర్ మార్కెట్ వ్యాపారుల డి..మ్యాట్ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని వారి తరపు ఇవ్వాలని కోరేవారు. వీరిని తనతో నిర్విశామా నమ్మించేవారు. అనంతరం తనను నమ్మిన వారి నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు నగదు తీసుకుని ఆ తరువాత ఫోన్‌లను స్విచాఫ్ చేసేవాడు. ఈ క్రమంలో ఇతని వద్ద ఉద్యోగులుగా పనిచేసే టెలికాలర్స్ సిం కార్డులను మార్చేసే వారు. ఇలా ఇప్పటి వరకు 140 మందికి పైగా షేర్ మార్కెట్ వ్యాపారులను నిండా ముంచి వారి వద్ద నుంచి కోటి ఎనిమిది లక్షల రూపాయలను కాజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి రెండు లక్షల 60 వేల రూపాయలు ఇలా సమర్పించుకుని మోసపోయామని గత జూలై నెల 11వ తేదీన సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు సాయిచరణ్ కుమార్ రెడ్డి గోల్ మాల్ బండారాన్ని రట్టు చేశారు. ఇదే క్రమంలో వీరలో అతని కార్యాలయంపై దాడిచేసి అతని సహచరులుగా వున్న నలుగురు ఉద్యోగులను కూడా అరెస్టు చేశారు. దీంతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, 31 ల్యాప్‌టాప్ ‌ను జప్తు చేశారు. కాగా ఈ మోసకారి ముఠా తమ లావాదేవీల కోసం తాముండే ప్రాంతంలోనే ఐదు బ్యాంకు ఖాతాలను నిర్వహించింది. ఈ ఖాతాలను పోలీసులు జప్తు చేశారు. ఈ సంస్థలో టెలికాలర్స్‌గా పనిచేసిన 38 మంది మహిళా ఉద్యోగులకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరారు. ఈ సంస్థ ఇప్పటి వరకు మోసాలకు పాల్పడినట్లు రికార్డులు లేవని డిసిపి స్నేహ మెహ్రా తెలిపారు. ఇప్పటి వరకు 140 మందిని మోసం చేసినట్లుగా తేలినా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుండే వీలుందని ఆమె తెలిపారు.

బాధితులు ఏ ఏ ప్రాంతాలకు చెందిన వారన్నది ఇంకా తెలియరాలేదని ఆమె చెప్పారు. ఈ వివరాలు సేకరిస్తు న్నామని, దీంతో పాటు ఈ కంపెనీ అధిపతి సాయిచరణ్ కుమార్ రెడ్డి అతని అనుచరులు ఇంతకు ముందు ఏమైనా నేరాలకు పాల్పడ్డారా...? అనే విషయమై కూడా ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి శివమారుతితో పాటు ఇన్స్పెక్టర్ హరిభూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది టిడిపి నేతలకు పార్టీ షోకాజు నోటీసులు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త :** పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 16 మంది టిడిపి నాయకులకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు షోకాజు నోటీసులు జారీ చేశారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జిగా రాష్ట్ర మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నియమించారు. ఈ నేపథ్యంలో షోకాజు నోటీసులు జారీ చేసిన 16 మంది పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్న నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఇకనైనా పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ గెలుపుకు పాటు పడాలని నోటీసులో సూచించారు. నోటీసులు అందుకున్న వారిలో సయ్యద్ పెద్ద కరిముల్లా, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్ నాయక్, సయ్యద్ ఖాశిం, షేక్.పెద్ద మస్తాన్‌వలి, ఎన్.కృష్ణప్రసాద్, సునీల్, వెంకట్రావు, కొల్లు రామమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 155539
2nd Prize Rs.7000/- 07073
3rd Prize Rs.3500/-
23950 30623 32374 32518 33314
35355 45536 51247 62893 69327
4th Prize Rs.200/-
2380 2898 3823 4975 5345 5975 6131
7390 9521 9651
5th Prize Rs.100/-
0916 1283 1721 2314 3981 4145 5210
8160 8179 9809
6th Prize Rs.50/-
0063 1453 2263 3985 5469 7029 8623
0131 1504 2684 4026 5604 7049 8715
0269 1516 2836 4306 5628 7084 8725
0273 1552 3303 4373 5663 7143 8750
0297 1638 3396 4398 5726 7246 8980
0317 1682 3420 4417 5752 7261 8991
0596 1723 3454 4555 5821 7400 9122
0615 1771 3516 4603 5953 7544 9348
0687 1788 3555 4720 6048 7608 9454
0729 1939 3596 4778 6140 7655 9788
0835 1981 3651 4876 6376 8101
0887 1984 3661 4962 6534 8127
0941 2021 3702 5108 6739 8408
0961 2064 3776 5251 6825 8515
1163 2098 3936 5466 6995 8542

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 587293
2nd Prize Rs.7000/- 88015
3rd Prize Rs.3500/-
22503 60536 62204 63320 65460
70537 73039 77377 81209 81520
4th Prize Rs.200/-
0037 1231 3402 3964 4379 4598 5592
5855 6862 8071
5th Prize Rs.100/-
0095 3799 4261 4836 5049 5244 6506
7030 7410 9199
6th Prize Rs.50/-
0090 2369 3403 4848 6618 7560 8812
0103 2456 3750 4946 6620 7577 8840
0311 2462 4122 5061 6630 7623 8878
0893 2495 4138 5076 6641 7717 8991
1235 2679 4223 5106 6703 7786 9025
1262 2751 4290 5211 6761 7824 9204
1359 2769 4366 5549 6772 7961 9371
1604 2809 4466 5697 6887 8360 9765
1606 2899 4480 5719 6932 8366 9862
1641 2910 4487 5784 7007 8407 9911
1669 2963 4527 6179 7024 8449
1692 3035 4577 6220 7335 8620
1784 3058 4658 6227 7354 8645
2155 3178 4714 6245 7464 8698
2206 3283 4721 6497 7548 8720

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 539825
2nd Prize Rs.7000/- 07277
3rd Prize Rs.3500/-
17463 30891 32186 33631 34341
36432 50864 62456 77531 86720
4th Prize Rs.200/-
0410 0841 1295 1342 3829 4102 5982
7592 8394 9497
5th Prize Rs.100/-
0065 2139 4369 6327 6674 8361 8640
8822 9401 9864
6th Prize Rs.50/-
0218 2067 3451 4598 5807 7221 9136
0704 2302 3473 4812 5993 7347 9241
0801 2330 3491 4895 6010 7584 9410
0869 2352 3608 5100 6064 7638 9415
0980 2359 3625 5104 6210 7698 9556
0981 2669 3674 5175 6329 7801 9615
1130 2872 3931 5244 6339 7894 9706
1219 2976 3935 5270 6412 7959 9749
1347 3053 3944 5285 6474 8317 9952
1423 3094 4089 5428 6598 8598 9955
1494 3106 4246 5469 6679 8807
1779 3140 4288 5620 6756 8892
1859 3177 4512 5682 6783 8893
1871 3297 4526 5713 6821 8942
1900 3398 4565 5726 6856 9073

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 445457
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
02768 04419 06565 16063 26424
33715 45235 78301 86752 88378
4th Prize Rs.200/-
4564 6031 6049 6056 6660 6738 7717
8254 8934 9029
5th Prize Rs.100/-
1477 2932 3120 3363 3403 5902 6371
6972 8295 9883
6th Prize Rs.50/-
0302 1498 2835 4578 6016 7521 9333
0308 1712 2886 4678 6053 7527 9448
0465 1736 3116 4787 6193 7821 9504
0572 2105 3213 4806 6197 7932 9626
0717 2162 3369 4934 6241 8150 9698
0807 2216 3528 4952 6250 8458 9712
0906 2315 3633 4977 6429 8494 9731
1051 2461 3644 5107 6497 8642 9828
1072 2503 3655 5417 6502 8719 9835
1144 2525 3657 5434 6517 8953 9853
1283 2531 3703 5448 6524 8991
1302 2554 4139 5460 7167 9000
1322 2609 4216 5654 7300 9083
1331 2662 4220 5834 7485 9089
1362 2663 4395 5936 7506 9258

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 831156
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
02173 07621 37529 39789 44981
52043 52559 83511 87560 90803
4th Prize Rs.200/-
1026 1150 1544 1702 2496 4772 6095
7145 8365 8600
5th Prize Rs.100/-
0027 0765 2575 4288 4813 5661 6216
8064 8976 9462
6th Prize Rs.50/-
0009 0948 2815 3928 5597 7151 9283
0052 0993 2896 3961 5682 7210 9288
0214 1096 2906 4110 5705 7636 9307
0300 1130 3198 4309 5740 7970 9380
0319 1148 3220 4517 5855 8304 9534
0489 1335 3256 4552 5871 8310 9555
0494 1925 3502 4652 6285 8405 9750
0495 2210 3558 4859 6392 8458 9773
0535 2425 3638 5040 6505 8511 9811
0545 2443 3712 5055 6751 8547 9961
0613 2611 3759 5204 6826 8669
0716 2618 3835 5360 6897 8791
0866 2621 3839 5425 7006 9013
0874 2704 3869 5546 7044 9064
0915 2769 3925 5591 7084 9119

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 795728
2nd Prize Rs.7000/- 78912
3rd Prize Rs.3500/-
01058 08473 09868 19243 30547
32809 35456 83271 83745 90979
4th Prize Rs.200/-
0666 1001 1107 1744 4029 4360 4491
5348 7136 9698
5th Prize Rs.100/-
0878 1215 2017 2535 2842 4663 5097
6679 8063 9931
6th Prize Rs.50/-
0034 1498 2830 4470 5855 7222 8861
0075 1505 2879 4593 5874 7253 9034
0241 1531 2929 4630 5956 7459 9036
0301 1553 3282 4761 5984 7480 9245
0357 1560 3430 4881 6370 7485 9387
0566 1722 3488 4893 6640 7703 9584
0591 1880 3519 4928 6834 7805 9715
0728 2131 3570 5047 6869 7825 9746
0788 2132 3644 5138 6886 7861 9790
0929 2182 3649 5160 6988 7878 9861
1152 2295 3704 5454 6993 7993
1228 2391 3794 5571 7021 8061
1237 2439 4301 5731 7070 8108
1263 2464 4310 5771 7124 8599
1307 2791 4467 5822 7151 8638

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 763938
2nd Prize Rs.7000/- 79295
3rd Prize Rs.3500/-
13477 18720 34008 36475 40003
48651 73231 79780 84354 92100
4th Prize Rs.200/-
0917 1069 1151 1448 3963 4887 6313
7237 8784 9666
5th Prize Rs.100/-
0239 0245 1039 1519 3494 3697 4294
4839 6399 7893
6th Prize Rs.50/-
0006 2374 3414 4904 6318 7560 8869
0111 2381 3484 5087 6561 7773 8895
0249 2519 3699 5135 6575 7793 9004
0280 2652 3750 5195 6590 8086 9102
1083 2726 3919 5408 6685 8123 9261
1263 2773 3932 5487 6699 8130 9301
1286 2806 4057 5563 6768 8166 9540
1302 2817 4098 5653 6786 8181 9758
1436 2849 4351 5774 6852 8182 9782
1485 2870 4423 5828 7118 8199 9800
1492 2957 4471 5883 7186 8590
1656 2958 4502 5952 7270 8689
2167 3068 4538 5967 7290 8743
2177 3378 4809 5969 7368 8773
2324 3413 4901 6269 7386 8814

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 816638
2nd Prize Rs.7000/- 13529
3rd Prize Rs.3500/-
02697 04665 14906 17270 28794
30305 31068 34153 46274 81758
4th Prize Rs.200/-
0541 1768 3294 4623 5136 5278 6469
8737 9315 9794
5th Prize Rs.100/-
1276 1544 3005 4048 4715 6910 7035
7556 7583 7803
6th Prize Rs.50/-
0002 1952 3749 5135 6216 7599 8747
0011 2019 3790 5152 6251 7638 9087
0130 2099 3843 5175 6257 7719 9116
0432 2162 3879 5180 6492 7752 9126
0486 2186 3957 5195 6522 7779 9168
0543 2202 4038 5310 6542 7953 9365
0924 2328 4079 5408 6687 8004 9550
0936 2358 4195 5428 6778 8021 9707
1009 2656 4462 5469 7072 8102 9917
1082 2869 4643 5515 7131 8131 9991
1136 2902 4719 5567 7390 8321
1611 2997 4886 5606 7394 8547
1636 3350 4935 5623 7454 8551
1878 3448 4997 5640 7544 8600
1881 3556 5112 5958 7548 8609

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 923847
2nd Prize Rs.7000/- 33724
3rd Prize Rs.3500/-
11870 11988 17799 18465 33520
35710 50658 54772 73719 86646
4th Prize Rs.200/-
0843 1087 1933 2746 3485 4731 5088
6008 6842 8682
5th Prize Rs.100/-
0151 0178 0534 0713 3010 4299 4879
5435 7505 8860
6th Prize Rs.50/-
0025 1453 2945 4635 6097 7358 8924
0085 1642 2984 4705 6142 7405 8986
0139 1779 3040 4865 6263 7564 9037
0144 1868 3041 5067 6274 7771 9358
0162 2009 3092 5123 6384 7775 9395
0170 2309 3151 5154 6411 7886 9439
0236 2409 3183 5258 6547 8061 9571
0254 2438 3358 5359 6580 8117 9581
0313 2478 3671 5397 6780 8178 9693
0337 2577 3809 5438 6811 8254 9998
0498 2588 4118 5767 6982 8358
0669 2663 4170 5864 7085 8783
0676 2755 4558 5915 7213 8823
0717 2890 4617 5943 7214 8876
1208 2920 4621 5980 7235 8896

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 963504
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
11655 22003 22600 38058 38799
39337 47874 53444 61316 96612
4th Prize Rs.200/-
0626 0922 2590 3035 4676 4952 5785
6407 6920 7747
5th Prize Rs.100/-
0728 1146 5245 5598 6244 6401 7077
7165 7577 8115
6th Prize Rs.50/-
0224 1509 3311 4756 6092 7391 9007
0281 1514 3594 4849 6190 7397 9185
0449 1635 3630 4922 6493 7707 9187
0501 1801 3639 4976 6530 7733 9276
0551 1842 3666 5135 6536 7863 9306
0572 2079 3820 5249 6541 7905 9458
0612 2522 3850 5318 6574 8094 9543
0679 2622 3968 5419 6691 8129 9630
0793 2720 4132 5456 6766 8176 9854
0952 2802 4202 5730 6786 8402 9884
1183 3058 4242 5733 6891 8518
1262 3104 4305 5875 6946 8766
1358 3155 4426 5885 6956 8836
1449 3180 4618 5999 7207 8879
1463 3260 4622 6081 7353 8948

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:02/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 241802
2nd Prize Rs.7000/- 74861
3rd Prize Rs.3500/-
17258 28433 41171 52480 52726
63820 74303 85616 96118 96719
4th Prize Rs.200/-
1580 1708 2650 4019 4178 4416 4682
6383 6503 8641
5th Prize Rs.100/-
0164 0610 3919 3978 5014 5054 8796
9075 9228 9450
6th Prize Rs.50/-
0048 1363 2309 4005 5525 6707 9067
0200 1390 2660 4068 5636 6758 9200
0268 1444 2788 4077 5655 6772 9493
0526 1465 2910 4213 5778 7075 9600
0620 1486 2955 4235 5840 7495 9624
0701 1614 3016 4289 6024 7857 9636
0755 1633 3446 4320 6077 7865 9719
0760 1640 3469 4328 6165 8054 9777
0805 1654 3508 4706 6306 8401 9868
0899 1803 3568 4799 6487 8558 9950
1000 1815 3635 4851 6622 8702
1100 1907 3748 5079 6645 8869
1130 1914 3809 5415 6669 8932
1225 1990 3813 5498 6674 8965
1324 2294 3970 5523 6682 9041

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 527289
2nd Prize Rs.7000/- 49525
3rd Prize Rs.3500/-
16678 27738 38614 38782 49815
51540 62448 73470 84375 95641
4th Prize Rs.200/-
1047 3171 3712 5982 7317 7598 7640
7754 8946 9896
5th Prize Rs.100/-
0225 0880 1188 1192 4387 5108 5261
6007 6648 6873
6th Prize Rs.50/-
0111 1704 3073 4247 5777 7362 8702
0180 1763 3175 4280 5801 7410 8752
0309 1822 3265 4294 5854 7426 8925
0452 2020 3361 4391 5857 7564 9148
0627 2065 3492 4577 5910 7796 9320
0776 2163 3504 4990 6224 7887 9442
0982 2208 3620 5017 6281 7895 9555
1123 2414 3675 5038 6350 7918 9602
1351 2500 3676 5443 6507 7973 9638
1394 2587 3692 5481 6621 7982 9983
1400 2660 3699 5538 6841 8000
1404 2695 3765 5567 6937 8052
1429 2722 3814 5580 7123 8080
1533 2841 4056 5687 7137 8324
1657 2972 4100 5753 7234 8534

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

చేయగా ఆరోగ్యం సరిగా లేదని ఆమెను వద్దని అనుకున్నారు. తర్వాత మరో మహిళకు డబ్బులు ఆశ చూపి తీసుకురాగా ఆమెకూడ అనారోగ్యంతో ఇబ్బంది పడుతోందని వైద్య పరీక్షలో తేలింది. అనంతరం గతంలో బాబూరావు ద్వారా పరిచయమైన భవానీపురం బాలబాష్కర్ నగర్ ఏరియాకు చెందిన వనమాల కలకమహాలక్ష్మి అలియాస్ బంగారిని సంప్రదించగా తాను గాడు చిన్నా అనే మహిళకు ఎక్కువ డబ్బులు వస్తాయని మాయమాటలు చెప్పి కిడ్నీ ఇవ్వడానికి ఒప్పించి కార్తీక్,కార్తీక్ భార్య అయిన నాగమణికి అప్పగించింది. ఈ విధంగా కనకమహాలక్ష్మి ఒక కిడ్నీ డొనేట్ చేయడానికి అప్పచెప్పినందుకు గాను సుమారు 80 వేల రూపాయల నుండి లక్ష వరకు తీసుకుంటుందని తెలిపారు. ఈ ముగ్గురికి పరీక్షలు చేయించినందుకు గాను దీపక్ రెడ్డి వద్ద నుండి రూ.3లక్షల50వేలను కార్తీక్ తీసుకున్నాడు. గాను చిన్నా వైద్య పరీక్షలో సరిపోవడంతో దీపక్‌రెడ్డి తనకు అన్నయ అవుతాడని తప్పుడు పత్రాలను సృష్టించి అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు 2 నెలల క్రితం మరో మహిళ సత్యవతి(కిడ్నీ రిసీవర్)కు కిడ్నీ కావాలని బాబూరావు ద్వారా కార్తీక్‌కు పరిచయమైన రాజేశ్వరి అనే మహిళ ద్వారా తెలియగా, కార్తీక్ తన భార్య కాటి నాగమణి తన ఇంటి పక్కన నివసించే తమ్మిశెట్టి వెంకయ్యతో విషయం చెప్పి వెంకయ్య భార్యకు మాయమాటలు చెప్పి కిడ్నీ మార్పిడికి ఒప్పించి భాధితుల వద్దకు తీసుకెళ్లి డబ్బులకు కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకొనే నేపథ్యంలో డబ్బులు దగ్గర తేడా రావడంతో కార్తీక్ వదిలేశాడని తెలిపారు. కొద్ది రోజులకు తమ్మిశెట్టి వెంకయ్య సత్యవతి(కిడ్నీ రిసీవర్)కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడుకొని తన బార్య కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో మాట్లాడుకున్న తర్వాత కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం తప్పుడు వివరాలతో అర్జీ పెట్టారని తెలిపారు. సదరు అర్జీ విచారణలో తప్పుడు వివరాలని తెలియడంతో వీరిపై భవానీపురం తహాశీల్దార్ భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలుసుకొని వీరు ఎక్కడికైనా వెళ్ళిపోదామని నిర్ణయించుకొని భవానీపురం షాదీఖానా వద్ద నలుగురు కలుసుకున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.

# ఈ సభకు.. నే రాను!

స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ కార్యకలాపాలు జరగకుండా ఇరు పక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో బుధవారం సెషన్‌కు కూడా ఆయన హాజరు కాలేదు. ఎంపీలు సభ గౌరవానికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే తాను తిరిగి సభలో అడుగుపెడతానంటూ ప్రతిరంచారాయన. ఇక మణిపూర్ నినాదాల మధ్యే బుధవారం లోక్‌సభ జరగలేదు. గురువారానికి సభ వాయిదా పడింది. మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని రూల్ 267 ప్రధాని మోడీ మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తుండగా, స్వల్ప కాలిక చర్చతో రూల్ 176 సరిపెడతామని, అదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారంటూ కేంద్రం చెబుతోంది. మణిపూర్ అల్లర్లపైనా, హర్యానా హింసాకాండపైనా ప్రతిపక్షం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.ప్రత్యేకించి మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ నోరువిప్పాలని, ఆయన సభకు వచ్చి మాట్లాడాలని విపక్ష కూటమి ఇండియా డిమాండ్‌చేస్తోంది. వర్షాకాల సమావేశాలుప్రారంభం అయినప్పటినుంచి సభా సమావేశాలు సజావుగా సాగిన సందర్భాలు లేవు. దీనితో తీవ్ర అసహనం, ఉద్వేగానికి లోనయిన స్పీకర్ సభలో సామరస్య వాతావరణం ఏర్పడేంతవరకూ తాను సభకు హాజరుకానని స్పష్టంచేసారు. అందుకు తగినట్లుగానే బుధవారం లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ హాజరుకాలేదు. బిగ్గరగా నినాదాలు కొనసాగాయి. దీనితో మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదావేసారు. మళ్లీ అదేపరిస్థితి కొనసాగించడంతో చివరకు గురువారానికి వాయిదాపడింది. మణిపూర్ సంఘటనలపైనే విపక్షాలు ప్రభుత్వపరంగా సమగ్ర చర్చకు అనుమతించాలని, ప్రధానిమోడీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. బిజెపి సభ్యుడు కిరీట్‌సోలంకి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు సభ హుందాతనాన్ని గౌరవాన్ని పరిరక్షించాలని పదేపదే కోరారు. అయినా కూడా నిరసనల హోరు కొనసాగడంతో సభను వాయిదావేసారు. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ సేవలు అధికారుల బదలీలకు సంబంధించిన సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. సభ వాయిదాపడటంతో వోటింగ్, బిల్లుపై చర్చ జరగలేదు. అధికార, విపక్ష సభ్యుల వైఖరికి స్పీకర్ ఓంబిర్లా మనసు నొచ్చుకున్నారని తెలుస్తోంది. బిల్లుల ఆమోదంపరంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన సంఘటనలపై ఆయన కలతచెందారని నాయకులు చెపుతున్నారు.

# తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

ర్థిగా నాదెండ్లను పవన్ ప్రకటించారు.జెఎస్పీ,టిడిపి మధ్య పొత్తు ఉన్నా లేకున్నా టిడిపి ఇక్కడ పోటీ చేయాలని భావిస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేసినప్పుడు 70వేల ఓట్లు లభించాయి.నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆయన ఈ పర్యాయం అక్కడ నుంచి మంచి మేజార్టీతో గెలుస్తారని వెల్లడించడం విశేషం,పవన్ నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటించడం ఒక రకంగా షాకేనని చెప్పాలి. పొత్తులో ఈ సీటు తమదనుకున్న టిడిపికి ఇది ఊహించని పరిణామేనంటున్నారు. ఇంకా టీడీపీ,జెఎస్పీల మధ్య పొత్తులు ఖరారు కాలేదు.ఒక వేళ పొత్తులు ఖారైన ప్పటికి తాము ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తామో టిడిపి అక్కడ పోటీ చేయదని కార్యకర్తలతో వ్యాఖ్యానిస్తున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో జనసేన విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, మైలవరం, నందిగామ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.మచిలీపట్టణ పార్లమెంటు నియోజకవర్గంలో మచిలీపట్టణం, పెడన, పెనమలూరు ,పామర్రు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.ఈ నియోజకవర్గాలపై టిడిపి ఇప్పటికే ఆశలు పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

3-8-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుష్యమి
విదియ రా.07-39; ధనిష్ఠ మ.01-38
వర్జ్యం రా.08-20 ల 09-49
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ధన యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మకరం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** కొన్ని చోట్ల స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం




బుధవారం తిరుపతిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న నీరబ్ కుమార్

## తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాలు: స్పెషల్ సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్

**తిరుపతి, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేవ్‌రాష్ట్రంలో త్వరలో మరో రెండు ప్రధాన ఉక్కుకర్మాగారాలు తిరుపతిలో జిందాల్‌స్టీల్ (2.25 ఎంటి),కడపలో జెఎస్‌డబ్ల్యు (3ఎంటి)సామర్థ్యంతో ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూలమని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా 2వసారి ర్యాంకింగ్‌లో కూడా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. బుధవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో కాన్ఫెడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ), ఆంధ్రప్రదేశ్ దేశంలోని పలు రాష్ట్రాల స్టీల్ ఉత్పత్తిదారులు, ట్రేడర్స్, సప్లయిర్స్‌తో "ఉక్కు భవిష్యత్ రూపొందించడం"అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాల ఏర్పాటు జరుగుతుండటం శుభపరిణామమన్నారు. ఉక్కు మన జీవితంలో, సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని, కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని అన్నారు. స్టీల్ అల్లాయ్ సుస్థిరత, భవిష్యత్తుపై ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్టీల్ ఉత్పత్తిలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉందని అన్నారు. ప్రపంచంలో 8శాతం కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు స్టీల్ ఉత్పత్తి నుండి వస్తున్నాయనితద్వారా పర్యావరణ, వాతావరణ మార్పులకు దోహదం చేస్తున్నాయన్నారు. అలాగాకుండా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించే దిశలో పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి ఉండేలా సమర్ధ, వినూత్న విధానాల్ని, సరికొత్త టెక్నాలజీని అమలు చేయడం ద్వారా ఇది సాధ్యం అన్నారు. జాతీయ ఉక్కుపాలసీ 2017 సూచించిన మేరకు స్వల్పకాలిక ప్రణాళిక ప్రకారం 2030 నాటికి ముడి ఉక్కు ఉత్పత్తి తలసరి వినియోగాన్ని మూడురెట్లు పెంచడం, ఇనుము ఉక్కురంగం ప్రత్యక్ష సిఓ2 తీవ్రత తగ్గింపు, మధ్యస్థకాలం (2030-2047),గ్రీన్ హైడ్రోజన్ ,కార్బన్ క్యాప్చర్ ,నిల్వ, వినియోగం దీర్ఘకాలిక నికర సున్నాకి పరివర్తనను సాధించడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో 9.4ఎంటిప ఉక్కు ఉత్పత్తితో భారతదేశంలో ఉక్కు ఉత్పత్తిలో 7శాతం వాటాను కలిగి ఉందన్నారు. నెలకు 1.20లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దాదాపు 35పరిశ్రమల ఉనికితో ఫెర్రో మిశ్రమాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు.

ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమలకు కావలసిన వివిధ స్థాయిల్లో నైపుణ్యం వున్న ఇంజనీర్లను వివిధ యూనివర్సిటీలు తయారుచేస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు సిఐఐ ఛైర్‌పర్సన్ ప్రియమంజరి సదస్సు ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. ఈ సదస్సులో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఆచార్య డిసి కిరణ్, సిఐఐ ప్రతినిధులు మాజీ ఛైర్మన్ విజయ్‌నాయుడు గల్లా, తిరుపతి ఛైర్మన్ ప్రియమంజరి, వైస్‌ఛైర్మన్ పుస్‌పిట్‌గార్గ్, ఎలక్ట్రో స్టీల్ రాజీవ్ ప్రకాష్, టాటాస్టీల్ హరిబాబు ఉపాధ్యాయ, గాడ్రేజ్ గ్రీన్ ముతుసిజియన్, జిసి అడ్వయిజరీ ప్రియాంక, ఆర్ధాస్‌స్టీల్ కృష్ణమూర్తి, డేనియల్ ఇండియా గజేంద్రసన్వార్, వీల్స్ ఇండియా భారతి, వోల్వో -గిరీష్ ,నిస్సాన్‌స్టీల్ రాఘవన్, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

## సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి భేటీ

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందిస్తున్న సేవలు అపూర్వమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. సిఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఎపి,తెలంగాణా ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి ఆయనను కలుసుకున్నారు. విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎపిలో ఎన్‌సిసి విస్తరణ ప్రణాళికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. అదనంగా 60వేల మంది ఎన్‌సిసి క్యాడెట్‌లను రిక్రూట్ చేయడం ద్వారా ప్రతి జిల్లాలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందుబాటులో ఉంటారని సీఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి వివరించారు. ఎన్‌సిసి క్యాడెట్లు చాలా క్రమశిక్షణతో అందించే సేవలు స్ఫూర్తిదాయకమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎపిలో విద్యార్థులకు సమర్ధవంతమైన శిక్షణను అందించేందుకు వీలుగా ఎపిలో సెంట్రల్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం జగన్ వెల్లడించారు.

ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి సీఎం జగన్‌కు ఎన్‌సిసి తరపున జ్ఞాపికను అందించారు. ఎన్‌సిసి అసిస్టెంట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్‌గుప్తా,గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్ సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డితో కలిసి భేటీలో పాల్గొన్నారు.




## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 04వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# విజయవంతంగా ముగిసిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధికారిక రాష్ట్ర పండుగ అయిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అధికారికంగా గత నెల 29వ తేదీన ప్రారంభమై బుధవారం అన్ని శాఖల అధికారుల సమిష్టికృషితో విజయవంతంగా ముగిసింది. బుధవారం రొట్టెల పండుగలో చివరి రోజు దర్గాలో భక్తులు ప్రశాంతంగా దర్గాలో దర్శనం, స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దిశానిర్దేశంలో అలుపెరగక శ్రమించి అధికార యంత్రాంగం ప్రణాళిక మేరకు శాఖలను విడగొట్టి విధులు అప్పగించడంతో సత్ఫలితాలు వచ్చాయి. ఇందులో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయడంతో భక్తులందరూ అన్ని చోట్ల ఏర్పాట్ల విషయంలో సంతృప్తి వ్యక్తం చేయడంతో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతం అయింది. అధికారులు చేపట్టిన రొట్టెల పండుగ ఏర్పాట్లు ఘనంగా ఉండడంతో అందరితో ప్రశంసలు అందుకున్నారు. అన్నింటా భక్తుల సంతృప్తే ఈ పండుగలో ప్రధానాంశంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య విభాగానికి అధికంగా భక్తుల నుంచి విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.



శివయ్యను దర్శించుకుని వస్తున్న యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్

## శివయ్య సన్నిధిలో యుఎస్‌కాన్సల్ జనరల్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్‌లు విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి.సాగర్‌బాబు, ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డిలు దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో శిల్పకళ, ఇక్కడ వెలసిన పలువురు దేవుళ్ళను దర్శనం చేసుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో శిల్పకళ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వీరికి ఆలయంలోని మేధాగురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ ఇఓ కెవి.సాగర్‌బాబు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం పవిత్రారెడ్డి వారిని కలంకారి కండువాతో సత్కరించి స్వామిఅమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని బహూకరించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఏఈఓ సతీష్‌మాలిక్. సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్న కొడుకుకు కొరివి పెట్టిన తల్లి



కొడుకు అంతిమసంస్కారం చేస్తున్న తల్లి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని సంఘటనలు హృదయాన్ని ద్రవీస్తాయి.ఈ కష్టం ఎవ్వరికి వద్దు దేవా అన్పిస్తాయి. కడుపున మోసిన కన్నకొడుకుకే కొరివి పెట్టాల్సి వస్తే ఆ కన్నతల్లి గుండె ఆటకదరా శివా, ఆటకదారా కేశవా అంటూ తల్లడిల్లుతుంది.కృష్ణా జిల్లా మోపీదేవి మండలం మేరకపల్లి గ్రామంలో ఇటువంటి సంఘటననే చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన పామర్తి ప్రసాద్‌కు ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల ప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఆయనకు కొడుకులు లేరు, తండ్రిలేడు. ఈ క్రమంలో కన్నతల్లి పామర్తి ఝాన్సీ కొరివి పెట్టారు. ఆమెకు బదులుగా ప్రసాద్‌కు కొరివి పెట్టడానికి బందువులు, స్నేహితులు ముందుకు వచ్చారు. ఎందుకో కోడుకు పోయిన దుఃఖాన్ని గుండెల్లోనే దాచుకుని ఝాన్సీ కుమారుడి చితికి నిప్పు పెట్టారు. హృదయాలను ద్రవీంచే ఈ ఘటన ప్రజలందరి కళ్లలో నీళ్ల నింపింది.ఆ తరువాత ఆమె కన్నీటి వెక్కి,వెక్కి ఏడుస్తూ గుండెలు బాదుకుంది.ఎవ్వరు ఆమెను ఒదార్చినా ఆమె తన తలరాతను తిట్టుకుంటూ శోకిస్తోంది. ఆమెకు దేవుడే ధైర్యాన్నివ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వాటర్ హీటరుతో విద్యుత్ షాక్: తల్లి, కూతురు మృతి

**విజయవాడ, ఆగస్టు 2, ,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా బంటుమిల్లి మండల పరిధిలోని జానకీపురం బిసి కాలనీలో వాటర్ హీటరుతో విద్యుత్తు షాక్‌కుగురై తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన చోటు చూసుకుంది. గ్రామానికి చెందిన వల్లభు అనూష (23), ఆమె కుమార్తె చిన్నారి వల్లభ ధన్వీక(1) ఇంట్లో వాటర్ హీటరు ఆకస్మాత్తుగా పట్టుకోవడంతో విద్యుత్తు షాక్‌కు గురై అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు.ఈ సంఘటన గమనించిన వారిని ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది.ఈ ఘటనతో జానకీరామపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహకారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాటర్ హీటర్ల వాడకం విషయంలో పూర్తి స్థాయి భద్రత చర్యలు తీసుకోవాలని ఈ ఘటన సందర్భంగా అధికారులు ప్రజలు సూచించారు. పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా వీటి ఉంచకూడదని వారు సూచించారు.

# పెరుగుతున్న శివయ్య హుండీ రాబడి



శ్రీకాళహస్తీశ్వరుని హుండీల లెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఓ సాగర్‌బాబు

## రూ.1.28 కోట్ల ఆదాయం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల ద్వారా భక్తులు సమర్పిస్తున్న రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారధ్యంలో లెక్కింపు నిర్వహించారు. హుండీల్లో నగదు రూ.1కోటి, 28 లక్షల 91వేల 813లు వచ్చినట్లు అధికారికంగా తెలిపారు. అలాగే హుండీల్లో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు రూపంలో 412 కిలోలు వచ్చింది.

**పెరుగుతున్న హుండీ రాబడి:**
గతంలో నెలకు 60లక్షల లోపు వస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరగటానికి ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు, కఠిన చర్యలు,దళారులపై నిఘా,కంచుగడపల వద్ద దళారుల ఆటకట్టించటంతో హుండీల ఆదాయాలు పెరిగాయని చెప్పవచ్చు.స్వామి ఆదాయాలకు గండి పడకుండా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.మరో వైపు ఇఓ కె వి సాగర్‌బాబు నిత్య పరిశీలనలు పోలీసు అధికారి సిఐ అంజూ యాదవ్ దళారులపై నిఘా పెట్టి అరికట్టడానికి తీసుకున్న నిర్ణయాలు హుండీల్లో ఆదాయాలు పెరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు.గత కొంత కాలంగా శివయ్య రాబడికి గండిపడుతున్న అంశాలపై ఛైర్మెన్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించి కట్టడి చేసారు. ఎవరైనా సరే ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సిందే అని నిర్ధారించారు. అంతేకాక ఆయనే స్వతహాగా కంచుగడప వద్దకూర్చొని పరిశీలించటంతో భక్తులు ఆ సొమ్ములను హుండీల్లో వేస్తున్నారు. అంతేకాక పూజలు జరిపించుకున్న భక్తుల వద్ద నిర్బంధ వసూళ్లపై, ఆలయంలో హారతి తట్టలపై ఆంక్షలు విధించారు. ఇది కూడా హుండీల్లో ఆదాయాలు పెరగటానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. అయితే ఈ విధానాలు పూర్తిగా అమలు జరగకపోయిన సిబ్బందిలో విచ్చల విడి వసూళ్లకు తెరపడిందని చెప్పవచ్చు.దాంతోహుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. బుధవారం హుండీల లెక్కింపుల్లో ఇంజనీరింగ్ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డివారి సిబ్బంది పాల్గొన్నారు.21రోజుల హుండీ రాబడి గణనీయంగా పెరిగింది.

# ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు



కుమారస్వామి కొండ పై ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఓ సాగర్‌బాబు, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

## ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ఛైర్మన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడి కృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతినెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఈ నెల 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభమయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికె సాగర్‌బాబు వారి సిబ్బందితో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ నెలనెలా ఓ ఉత్సవంతో నిత్యకల్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఛైర్మెన్ అధికారులను కోరారు.

**ఉత్సవాలతో సందడి:**
'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని బుధవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సొదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్లేవారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి.

ఈ నెల 4 నుంచి ఆలయంలోనూ, 8నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.తాను ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన రెండవ ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.ఈ నెల 8 భరణి, 9 ఆడికృత్తిక, 10 తెప్పోత్సవం, 11 కల్యాణోత్సవం నిర్వహించబడుతుందని వివరించారు.

# రాజకీయాల్లోకి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా సినిమా

## పవన్ సినిమాలన్నీ ఇక అట్టర్ ఫ్లాప్‌లే: మంత్రి అంబటి



**విజయవాడ,ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా తామో సినిమా చేయాలనుకుంటున్నామని ఎపి జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ఈ సినిమాకు నిత్య పెళ్లికొడుకు, బహుభార్య ప్రవీణుడు, పెళ్లిళ్ల పెటాకులు, తాళి-ఎగతాళి,మూడు ముళ్ళు- ఆరుపెళ్లిళ్లు, మ్రో (మ్యారెజెస్ రిలేషన్స్ అఫెండర్) వంటి టైటిల్స్‌ను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆయన తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగంలో హీరోగా రాణించి, మూడు,నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఓవ్యక్తి కథతో తాము ఈ సినిమా చేయాలనుకుంటున్నామన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవన్నారు.ఆయన రాజకీయాల కోసం సినిమాలు తీస్తున్నందు వలనే అవి అట్టర్‌ప్లాప్ అవుతున్నాయన్నా,బ్రో సినిమాకు ఫ్లాప్ కావడం కోసం,ఓ ఎన్‌ఆర్‌ఐ నల్లధనం వైట్ కావడం కోసం చంద్రబాబు ఎత్తుగడ మేరకు తీసారన్నారు,బ్రోను తీసిన విశ్వప్రసాద్ ఎన్‌ఆర్‌ఐ,పైగా తెలుగుదేశం కార్యకర్త అన్నారు.,ఈ సినిమాకు అన్ని కలెక్షన్లు,ఇన్ని కలెక్షన్లు అని ఊదరగొట్టించారన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవని గతంలో తాను చేప్పిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు.ఎందుకంటే వారాహి వంటి పవిత్ర పేరును తన వాహనానికి పెట్టుకుని,దానిపై ఎక్కి ఆడిన అబద్దాలు, విమర్శలు, ఆఖరికి దిగజారి మరి బూతులు తిట్టన పవన్‌కు అమ్మవారి శాపం తగులుతుందన్నారు. పవన్ పూర్తి స్థాయి రాజకీయ చిత్రం తీసినా పర్వాలేదు,తప్పులేదన్నారు. ఒక కమర్షియల్ సినిమాలో కావాలని ఒక పాత్రను సృష్టించి తన కక్ష తీర్చుకోవాలనుకున్నారు.ఈ విషయంలో నిర్మాత విశ్వప్రసాద్ జాగ్రత్తగా ఉండాల్సిందన్నారు. విశ్వప్రసాద్‌కు అమెరికాలో చాలా సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయన్నారు.చంద్రబాబునాయుడు ఆయన ముఠా సభ్యులు అమెరికాలో డబ్బులు కలెక్ట్ చేసి, విశ్వప్రసాద్‌కు ఇస్తే, ప్యాకేజీ జమచేయడం కోసం పవన్‌కు ఇస్తున్నారన్నారు. రాజకీయాల్లో ఉండి సినిమాలు తీయొచ్చు.సినిమాల్లో ఉండి రాజకీయాలు చేస్తూ సినిమాలు వదలక పోతే ఇటు సినిమాలు, అటు రాజకీయాలు నాశనం అవుతాయ న్నారు. ఎన్టీఆర్ లాంటి వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఒకట్రెండు సినిమాలు తప్పపెద్దగా చేయలేదన్నారు.చిరంజీవి రాజకీయాల్లో ఉండగా సినిమాలు చేయలేదన్నారు.పవన్ కల్యాణ్ ఇటు రాజకీయాలు, అటు సినిమాలు చేస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ తనను కించపర్చడానికి సినిమాలు చేస్తున్నారన్నారు.పవన్ సినిమా హవాల సొమ్ముతో తీసారన్నారు.బ్రో సినిమా లావాదేవిల ఈ అంశంపై ఢిల్లీ వెళ్తామన్నారు. ఆయనకు దమ్ముంటే సినిమాలో తనపైవ్యంగ్యంగాపెట్టిన పాత్రకు శ్యాంబాబు అని కాకుండా రాంబాబు అనేపెట్టాల్సిందే నన్నారు. తానేమి అనుకునే వాడిని కాదన్నారు.బ్రో సినిమా కలెక్షన్లపై ట్రేడ్ వర్గాలు చెబుతున్న సమాచారం మేరకు భారీగానష్టాలు చవిచూస్తుందన్నారు. పవన్ కల్యాణ్‌కు ఇచ్చిన పారితోషకం కుడా సినిమా మీద కలెక్షన్ రాదన్నారు. రాద న్నారు. శ్యాంబాబు పాత్ర తనను ఉద్దేశించి తీసిం దని ప్రచారం చేసేందుకు ఆ సినిమాల్లో ఇతర నటులు ప్రయత్నిస్తున్నారన్నారు. మంచి కేరిర్‌ను పవన్‌మీద ఆశలు పెట్టుకుని నాశనం చేసుకుంటు న్నారన్నారు.

వార్త

ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

- రేనాల్డ్స్

# వాయిదాల పర్వం!

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి నేటికీ వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. పార్లమెంటు ప్రతిష్ట ఇలా దిగజారిపోతే ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభలకు, సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత వేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశాలు లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఈ సభల నిర్వాకం ద్వారా ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. ఒకటి,రెండు రోజులు కాదు. వారాల తరబడి సభలు చర్చలు లేకుండా వాయిదాలుపడుతుంటే ఏమనుకోవాలి? మణిపూర్‌లో జరిగిన అత్యంత దారుణమైన అమానవీయమైన సంఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఆసంఘటనపై పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు ప్రారంభమైన మొదటి రోజునుంచే డిమాండ్‌ చేస్తున్నాయి. గతనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన సిట్టింగ్‌ సభ్యులు మాజీ ఎంపిలకు ఉభయ సభలు సంతాపన ప్రకటించాయి. లోక్‌సభ తిరిగి సమావేశం కాగానే 'మణిపూర్‌, మణిపూర్‌' అంటూ ప్రతిపక్షపార్టీలు నినాదాలతో హోరెత్తించాయి. కొంతసేపు వాయిదాపడి తిరిగి సమావేశం అయినా ఇదే పరిస్థితి కొనసాగడంతో వాయిదాలపర్వానికి స్పీకర్‌ శ్రీకారం చుట్టారు. ఇక రాజ్యసభ మధ్యాహ్నం 12గంటలకు తిరిగి మొదలవ్వగానే అక్కడ కూడా అదే పరిస్థితి. మణిపూర్‌ అల్లర్లపై చర్చించాలని ప్రధానంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనసభను కుదిపేసింది. ఆనాటి నుంచి ఉభయసభలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నోరు విప్పి మాట్లాడాలని ప్రతిపక్షాల డిమాండ్‌కు సానుకూలత వ్యక్తం కాకపోవడంతో ఉభయ సభల్లోనూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డ్‌ ప్రదర్శిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అత్యంత కిరాతకమైన ఈ సంఘటనపై సమగ్రంగా చర్చిస్తే మరెన్నో వాస్తవాలు బయటకువచ్చే అవకాశాలున్నాయి. చర్చించకపోవడంతో అందుకు పాలకపెద్దలు ముందుకురాకపోవడం అనేక ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతుంది. వాస్తవంగా మణిపూర్‌లో సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్య వర్గీయులైన మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని ఎంతోకాలంగా కోరుతున్నారు. వారి డిమాండ్‌ను అంగీకరిస్తే తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని కుకీలతోపాటు మరికొందరు ఆదివాసులు గట్టిగా వాదిస్తున్నారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట నిర్వాసితులను రాష్ట్రప్రభుత్వమే ఖాళీ చేయించడం, గిరిజన వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పాలకులు తమపై సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని కుకీ విద్యార్థుల సంఘం చాలాకాలం క్రితమే గళమెత్తాయి. మైతీలను ఎస్టీజాబితాలో చేర్చడం కోసం కేంద్రానికి సిఫారసు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని మణిపూర్‌ హైకోర్టు కొద్దినెలల క్రితమే నిర్దేశించడంతో ఆదివాసుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో చోటు చేసుకున్న అమానుష సంఘటనల్లో దాదాపు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అరవైవేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. మహిళలకు భద్రత లేకుండా పోయింది. సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులను అడ్డుకునేవారే లేకుండాపోయారు. పోలీసులు ఒక వర్గం వారికి చేయూతనిస్తున్నారనే ఆరోపణలే కాదు జరిగిన, జరుగుతున్న సంఘటనలను చూస్తే అవివాస్తవమనే నమ్మకం ఏర్పడుతున్నది. కేంద్ర సాయుధబలాలు, సైన్యం రంగంలోకి దిగినా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు గవర్నర్‌ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు. స్థానిక పోలీసుయంత్రాంగం శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమైందనేది వాస్తవం. సోమవారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో తీవ్రమైన ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తంచేసింది. అత్యంత భయంకర పరిణామంగా పేర్కొన్నది. సాయుధమూకలకు మహిళలను పోలీసులే అప్పగించారన్న వార్తలు తమను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేసింది. మే 4 తేదీన సంఘటన జరిగితే పద్నాలుగు రోజుల తర్వాత ఎఫ్‌ఐఆర్‌ నమోదు చేయడం ఏమిటని పోలీసులనే సూటిగా ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్న మాటవాస్తవమే అయినా మణిపూర్‌లో జరిగింది అసాధారణ సంఘటన అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మరొకపక్క విపక్షాలు బుధవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. పార్లమెంట్‌ సమావేశాల నిర్వహణకు కోట్లాది ప్రజాధనం ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని పాలకపెద్దలు విస్మరించరాదు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చలకు అవకాశం ఇవ్వాలి. అలాగే దేశంలో ప్రజలు వరదలు, వానలు, ధరల మంటలు ఒకటేమిటి రకరకాల సమస్యలతో అల్లాడిపోతున్నారు. వాటిపై కూడా సమగ్రచర్చ జరిపి సమస్యలకు పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు



### పిఆర్‌సి మీద ప్రకటన చేయని కేబినెట్‌

తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిమీద నిర్ణయం తీసుకుని ఐ.ఆర్‌ ప్రకటిస్తారని ఆశపడ్డ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులునిరాశ, నిస్పృహలకు గురి అయినారు. వారం ముందు నుండే అన్ని పత్రికల్లో ఏజెండా అంశంగా పిఆర్‌సి ఉంటుందని కనీసం రెండు కరవు భత్యాలు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. తీరా కేబినెట్‌ సమావేశం తర్వాత టివీలకు అత్తుకుపోయి ఖుషీగా ఉన్న ఉద్యోగులకు తీపి కబురు లేకపోవడంతో నారాజు అయినారు. ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వరాలు ప్రకటించకపోవడం, పాత పెన్షన్‌ రద్దు పునరాలోచనగూర్చి చర్చించకపోవడం బాధాకరం. పిఆర్‌సి గడువు కూడా అయిపోయింది. నెల కూడా దాటింది. నాలుగు విడతల కరవు భత్యం బకాయి ఉంది. టీచర్లకు బదలీలు, పదోన్నతులు లేక అసంతృప్తిగా ఉన్నారు. కోర్టు కేసువల్ల వాయిదా పడుతూ ఉంది. ప్రభుత్వం మళ్లీ చర్చించి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు రక్షణ ఏది?

ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న తమపార్టీ గెలుపుకోసం ప్రచారం చేసుకునే ప్రధాని గృహదహనాలు, పౌరుల మరణాలు, మహిళలపై అత్యాచారాలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇంతవరకు పర్యటించలేదు. బాధితులను పరామర్శించలేదు. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్‌లో పర్యటించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇది ఎంతవరకు సమంజసం. మణిపూర్‌లో శాంతి భద్రతలనునెలకొల్పి ఆ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానికి లేదా?

-ఎం.శ్రీనివాస్‌, హైదరాబాద్‌

### దశాబ్దాలుగా అన్యాయమే

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడూ లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి. బిసిలకు న్యాయం చేయాలి.

-రంగు శశిగౌడ్‌, సిద్దిపేటజిల్లా

### నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలురోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏదో చోట అత్యంత ఘోర దుర్ఘటనలతో మరణాల సంఖ్య పెరుగుతుంది. అయితే ఇవి ఎక్కువగా నిద్రమత్తు, మద్యంమత్తు, అతివేగంతో జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రైవర్‌లేదా వాహనదారుడు గంటలు, రోజుల తరబడి నడపడంతో అలసిపోతారు. అదే విధంగా ప్రయాణానికి ముందురోజు మద్యంసేవించడం వల్లవాహనం నడుపుతున్నపుడు నిద్రమత్తులోకి జారే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ఆగిఉన్న,కదులుతున్న బండిని ఢీకొడితే ప్రమాదం జరుగుతుంది. నిద్ర వస్తోందని అనుకున్నప్పుడు నడపకుండా పక్కనఆపేసికొంతసేపు పడుకోవాలి. వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. మద్యం సేవించినడపరాదు. ఇవి పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

-తలారి గణేష్‌, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### ఆర్టీసీలో కొరవడిన అవగాహన

నగదురహిత లావాదేవీలు ప్రోత్సహించేందుకు ఎపిఎస్‌ఆర్టీసీ బస్సు ప్రయాణాలలో యూనిఫైడ్‌ టికెటింగ్‌ సొల్యూషన్‌ సిస్టం విధానాన్ని2022లో ప్రవేశపెట్టింది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిమొబైల్స్‌ నుంచే నేరుగా టికెట్లు అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫోన్‌పే, గూగుల్‌పే, క్యూఆర్‌కోడ్‌, ఇతర యూపిఐ ద్వారా నగదు చెల్లించి టికెట్‌పొందే అవకాశం ఉండడం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం. డిజిటల్‌ చెల్లింపులతో చిల్లర సమస్య ఉండదు. డిజిటల్‌ విధానంపై ఆర్టీసీ సిబ్బందికి కూడా పూర్తి అవగాహన ఉండటం లేదు. దీంతో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే డిజిటల్‌ విధానంలో టికెట్లు పొందుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలు, పోస్టర్ల రూపంలో ఈ విధానంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖరరెడ్డి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సెలవులు తగ్గించాలి

కరోనావైరస్‌ కారణంగా విద్యార్థుల భవిష్యత్‌ దెబ్బతిన్నది. పాఠశాలలు మూసివేయడం వల్లవిద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఆన్‌లైన్‌ చదువులు అంతగా ఒంటబట్టలేదు. అలా రెండు విద్యాసంవత్సరాలు గడిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా సెలవులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విద్యాభ్యాసానికి కొంత ఆటంకంగా ఉండడంతో 2023-24 విద్యాసంవత్సరంలో సెలవులను తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువల పతనం!

*తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయిఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు.*

డాక్టర్‌ కోలావాలం రామ్‌కిశోర్‌

మరికొద్ది రోజుల్లో దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమై అంగబలాన్ని, అర్థబలాన్ని సమకూర్చుకుంటున్నాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవగలిగిన అభ్యర్థులనే ఎంపిక చేసుకుంటున్నాయి. వారికి కావలసిన లక్ష్యం ఒక్కటే. ఎలాగైనా అధికారంలోకి రావటం. అందుకు కావల్సిన అర్హతలతో కుటుంబ వారసత్వం, అవినీతి, నేరచరిత్ర, అక్రమ సంపాదన, పార్టీ ఫిరాయింపులు ఏమివున్నా అసలు పట్టించుకోవడం లేదు. పైగా ఇవి అదనపు అర్హతలని కూడా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు, విలువలు, గతంలో ఇచ్చిన హామీలు, ఎన్నికల ప్రణాళికలు అంత ముఖ్యం కాదు. అవి పేపర్లలో ప్రజల జ్ఞాపకాల అట్టడుగున మరుగునపడి ఉంటాయి. ఇప్పుడు ప్రజలు కూడా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పరస్పరం ఇచ్చి,పుచ్చుకునే సంబంధాలే నడుస్తున్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలు ఎవరికి పట్టడం లేదు. తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయి ఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు. నిన్నటి దాకా చెడ్డ తిట్టిన పార్టీలోకే ప్రజలు ఏమనుకుంటారోననే వెరపు, జంకు లేకుండా తమ మందీమార్బాలంతో అట్టహాసంగా, బాజా బజంత్రీలతో పార్టీలు ఫిరాయిస్తున్నారు. అలాగే ఇతర పార్టీలు కూడా 'నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు' అన్నట్లుగా వారికి స్వాగత, సత్కార్యాలు చేసి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. పైగా చాటుమాటుగా కాకుండా బాజాప్తా బహిరంగ సభలుఏర్పాటు చేసి, తమ అనుచరులతో సహా మరీ పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఈ నాయకుల గుణగణాలతో, గత చరిత్రకు అంత ప్రాధాన్యత లేదు.



వారు వచ్చిందే చాలు అన్నట్లు మరోపార్టీ వారిని తమలో కలిపేసుకుని పార్టీ పదవులు కట్టబెడుతున్నారు. ఒకప్పుడు ఏ పార్టీ అయినా, తమ పార్టీ సీనియర్‌ నాయకులతో చర్చించి, అభ్యర్థుల ఎంపిక కమిటీతో పలు విధాలు ఆలోచించి అధిష్టాన వర్గం నిర్ణయించేది. వారి సలహా, సూచనల మేరకు పార్టీ టికెట్ల పంపిణీ జరిగేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎన్నికల వ్యూహరచన అంతా సాంకేతిక నిపుణులతో కూడిన ఎన్నికల కన్సల్‌టెన్సీలు చేస్తాయి. ఇటీవలే రంగప్రవేశం చేశాయి. ఈ సంస్థలకు పార్టీ పెద్దలు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి వారు చెప్పే సలహాలు పాటిస్తే చాలు. వారే నియోజకవర్గాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి గెలుపు గుర్రాలను నిర్ణయిస్తారు. ఈ కన్సల్‌టెన్సీలు చాలా ఖరీదైనవి. వీరి సలహాలను కేంద్రంలోని పార్టీ అధిష్టానం ఒప్పుకొని తీరాలి. లేకపోతే ఎప్పుడైనా వారు ఒప్పంద కాంట్రాక్టును రద్దు చేసుకుంటారు. వారు తమ సాంకేతిక నిపుణులతో సిబ్బందితో నియోజకవర్గాలను పోలింగ్‌ బూత్‌వైజ్‌గా విభజించుకొని, జల్లెడ పడతారు. వారు ఎన్నికల సర్వేలు చేయడంలో, సమస్యల అధ్యయనంలో శిక్షణ పొందిన నిపుణులు. వారు నియోజకవర్గంలో మొత్తం విస్తీర్ణంలో జనాభా స్త్రీ, పురుషులు, కులాలు, మతాలు, వర్గాలు టికెట్‌ ఆశించేవారు, గ్రూపు తగాదాలు, పార్టీలో అసంతృప్తులు వారి ఆర్థిక స్థితిగతులు, అనుకూల ప్రతికూల అంశాలు మొదలైన అన్ని విషయాలను స్పష్టంగా, క్షుణ్ణంగా, శాస్త్రీయంగా సర్వేలు నిర్వహించి ప్రతి చిన్న విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి నియోజకవర్గాల వారిగా గెలవగల అభ్యర్థుల లిస్టును, పార్టీ అధిష్టానవర్గానికి లిఖిత రూపంలో, పవర్‌పాయింట్‌ ప్రజెంటేషన్‌ ద్వారా తగిన విశ్లేషణలతో, గణాంకాల ఆధారాలతో గ్రూపులతో నిష్పాక్షిక నివేదిక తయారు చేసి ఇస్తారు. వారి సలహాలను పాటించిన పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గతంలో అధికారంలోకి వచ్చాయి. అందుకే ప్రశాంత్‌భూషన్‌ వంటి కన్సల్‌టెన్సీలకు ప్రాముఖ్యత, విశ్వసనీయత పెరిగాయి. వీరి సలహాలు, సూచనలు పార్టీ అధిష్టానం ఎంతమేరకు పాటిస్తాయి అనేది వారి ఇష్టం. ఇప్పుడు ఎన్నికలు చాలా ఖరీదైనవి. కోట్లు ఖర్చు పెట్టగలిగినవారే ఎన్నికల బరిలోకి దిగాలి. సిద్ధాంతాలు, విలువలుహుళక్కి వారికి అధికారం చేపట్టడమే అంతిమ లక్ష్యం. అభ్యర్థులు ఎంతగా దిగజారి, ఎన్ని బండబూతులు తిట్టగలిగితే సమాజంలో వారికి అంత పాపులారిటీ పెరుగుతుంది. ఈ రోజుల్లో ప్రచార, ప్రసార సాధనాలు, సోషల్‌ మీడియా గ్రూపులు అన్నీ తమ విశ్వసనీయతను కోల్పోయాయి. అవి కారుకూతలను యధాశక్తి ప్రచారం చేసి వాటిని వ్యాపార సరుకుగా అమ్ముకుంటున్నాయి. ఈ రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీకి సొంత మీడియా సంస్థలు ఉన్నాయి. అవి అందించే సమాచారం ఆడియో, విడియోలు 90 శాతం బూటకం అని సామాన్య ప్రజలకు కూడా తెలుసు. ఫేక్‌న్యూస్‌, పేయిడ్‌ న్యూస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారు. వాటిని ఆస్వాదిస్తున్నారు కూడా. టీవీల్లో రాజకీయ విశ్లేషకులు ముఖం చూడగానే ఆయన ఏ పార్టీకి కొమ్ముకాస్తున్నాడో, ఏం మాట్లాడతాడో ముందుగానే ప్రజలు అంచనా వేస్తున్నారు. టివీ చర్చల్లో పాల్గొనే రొటీన్‌ ఆస్థాన విద్వాంసులు విశ్లేషణలు వెగటు పుట్టిస్తున్నాయి. వారు ఎన్నడూ నిజాలు మాట్లాడరనీ, నిష్పాక్షికత పాటించరనీ ప్రజలు ముందుగానే నిర్ణయానికి వచ్చేశారు. ప్రస్తుతం మనదేశంలో రాజకీయ ముఖచిత్రం ఇలా ఉంది. భవిష్యత్తులో ఏమి కానుందో? ●

# పొత్తుల పంచాయతీ తెగేనా?

బొల్లం సునీల్‌ కుమార్‌

వచ్చే 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ హ్యాట్రిక్‌ కొట్టకుండా నరేంద్ర మోడీని ప్రధాని కాకుండా నిలువరించడానికి దేశంలోని 26 పార్టీలు కలిసి ఇండియా ( ఇండియన్‌ నేషనల్‌ డెవలప్మెంట్‌ ఇంక్లూజివ్‌ అలియన్స్‌)గా జతకట్టాయి. భారత్‌ జోడోయాత్రతో నూతన ఉత్సాహంతో ఉండడమే కాకుండా ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విజయంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్‌ విపక్షాలన్నింటిని ఏకతాటిపై తెచ్చి జతకట్టే ప్రయత్నంలో కొంతవరకు సఫలీకృతమైందని అనొచ్చు. ఇండియా 26 జాతీయ, ప్రాంతీయ పార్టీల కలయిక ఏర్పడ్డ కూటమి మంచి రాజకీయ దురందరుల నేతృత్వంలో ప్రస్తుతానికి బలంగా కనబడుతుంది. ప్రస్తుతం ఈ కూటమి లోక్‌సభలో 143 సీట్లు కలిగి ఉంది. అలాగే రాజ్యసభలో 245 సీట్లకుగాను 98 సీట్లు కలిగి ఉంది. దేశం మొత్తంలోని 4036 అసెంబ్లీ స్థానాలకు గాను 1934 చోట్ల ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల అధికారంలో ఉంది. ఇక ప్రాంతాల వారీగా బలాలను బేరీజు వేసుకుంటే దక్షిణాదిన కేరళలో ముఖ్యమంత్రి పినరయ్‌ విజయ్‌ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్‌ కూటమి అలాగే కాంగ్రెస్‌ నేతృత్వంలోని మరో కూటమి యుడిఎఫ్‌ కూడా బలంగా ఉంది. తమిళనాడులోని స్టాలిన్‌ ప్రభుత్వం డిఎంకె 34 పార్లమెంటు స్థానాలను 24 లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను కలిగి ఉంది. వైకోకు చెందిన ఎండిఎంకే కూడా మద్దతుగా ఉంది. కర్ణాటకలో కూడా కాంగ్రెస్‌ పార్టీయే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ తెరాసను బారాసగా మార్చి దేశ రాజకీయాల్లో అడుగు పెట్టాలని చూస్తున్నా ప్రస్తుతానికి దక్షిణాదిలో ఇండియాకు సానుకూలంగానే ఉంది. ఇక ఉత్తరాది విషయానికి వస్తే ఇండియా కూటమికి పురుడు పోసి పేరు పెట్టిన మమత దీదీ తృణమూల్‌ కాంగ్రెస్‌ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టును కొనసాగిస్తుంది. అలాగే అక్కడ




సుదీర్ఘకాలం పాలించిన కమ్యూనిస్టు పార్టీ కూడా కూటమిలో భాగస్వామిగానే ఉండడం కలిసి వచ్చే అంశం. ఇక ఇండియా మొదటి సమావేశానికి వేదికైన బీహార్‌ విషయానికి వస్తే అప్రతిహతంగా విజయయాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నితీష్‌ కుమార్‌ జెడిపార్టీ లాలూ ప్రసాద్‌ యాదవ్‌, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌ నేతృత్వంలోని ఆర్జెడిలు బలంగా ఉన్నాయి. మహారాష్ట్రలో శరత్‌పవార్‌, ఎన్‌సిపి పార్టీ, ఉద్ధవ్‌ థాక్రేకు చెందిన శివసేన పార్టీలు జట్టుకట్టాయి. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన కేజ్రీవాల్‌ హయాంలోని ఆమ్‌ ఆద్మీపార్టీ ఢిల్లీ, పంజాబ్‌ రాష్ట్రాల్లో బలీయశక్తిగా ఎదిగింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్‌ ఎస్పీ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో ఫారుక్‌ అబ్దుల్లా, ముక్తి మహబూబ్‌ పార్టీలు కూటమికి ఊపిరి అందిస్తున్నారు. ఇండియా కూటమి మొత్తంగా చూస్తే బలంగా కనబడుతున్నప్పటికీ మెజార్టీ రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు గత ఎన్నికల్లో ప్రధాన పక్షాలుగా పోటీపడ్డాయి. బీహార్‌లో నితీష్‌ కుమార్‌, లాలూ తనయుడు తేజస్వి యాదవ్‌ నువ్వా నేనా అన్నట్టు మాటల యుద్ధంతో తలపడ్డారు. అలాగే పంజాబ్‌లో ఆమ్‌ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు కుస్తీపడ్డాయి. ఇలా చాలా రాష్ట్రాల్లో హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రాలలో ఆయా పార్టీలు బలమైనవిగా ఉన్నాయి. ఇక్కడే అసలైన సమస్య ఉత్పన్నమవుతున్నది. రాజకీయాలలో శాశ్వత శతృత్వం శాశ్వత మితృత్వం ఉండవు అనేది నానుడి. కానీ క్షేత్రస్థాయిలో విరోధి పార్టీ కార్యకర్తలతో ఒక్కసారిగా మిత్రుత్వం, సీట్ల పంపిణీ విషయంలో కూడా పేచీలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నది. ఇండియా కూటమికి వెన్నుముక ఇండియన్‌ నేషనల్‌ కాంగ్రెస్‌ పార్టీ. కానీ ఆ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే. తాము అధ్యక్ష పదవికి, ప్రధాని పీఠానికి రేసులో లేమని ముందుగానే అస్త్ర సన్యాసం చేశారు. ఇక మిగిలిన వారిలో తృణమూల్‌ కాంగ్రెస్‌ అధినేత్రి పశ్చిమబెంగాల్‌ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బలమైన అభ్యర్థిగా కనబడుతున్నప్పటికీ ఆమె అభ్యర్థిత్వాన్ని మిగిలిన పార్టీలు, ప్రధాని రేసులో తానుకూడా ఉన్నాను అంటున్నబీహార్‌ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ సమర్థిస్తారా? అలాగే మేధావి వర్గంలో మంచి పేరును సంపాదించుకున్న ఆమ్‌ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్‌ వైపు మొగ్గు చూపుతారా లేక అన్ని పార్టీల సమన్వయంతో కాంగ్రెస్‌ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖార్గేనే ఎన్నుకొంటారా అనేది ముంబైలో జరిగే కూటమి మూడవ సమావేశం వరకు వేచి చూడాల్సిందే. ●

# మణిపూర్‌లో మంటలు చల్లారేదెలా?

డా.బుర్ర మధుసూదన్‌ రెడ్డి

ఈశాన్య భారతంలోని మణిపూర్‌ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది. ఈ రాష్ట్రలోయ ప్రాంతంలో మెజారిటీ మైతీ హిందువులు, మైనారిటీలో కుకీలతో పాటు 30కిపైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మైతీలకు సంబంధించిన మిలిటెంట్‌గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మైతీ మెజారిటీ కలిగిన మణిపూర్‌రాష్ట్రంలో మైతీల చేతిలో పాలనాపగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య 'కూకీ, నాగా, జో' (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది. కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మైతీ వర్గం కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మైతీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనుకాడకపోవడం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. మైతీ వర్గానికి చెందిన మణిపూర్‌ ముఖ్యమంత్రి ఎన్‌. బిరేంద్రసింగ్‌ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాల్లో పూర్తిగా విఫలమయిందని పలువురు వాపోతున్నారు. గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్‌ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో అత్యాధునిక ఆయుధాలను లాక్కెళ్లి వైరివర్గాలను కాల్చివేయడం, గృహదహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యథేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం. కడు విచారకరం. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వయంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతితల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకుతెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలను మణిపూర్‌లోని అసాంఘిక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యత గల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్‌ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతోదూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం. ఇటీవల స్థానిక కోర్టు మైతీలకు షెడ్యూల్డ్‌ కాస్ట్‌ హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండప్రాంతంలో మైతీలు భూములను కొనుగోలు చేయడం, కొంత ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించా



రు. ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు భూములను మైతీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతిపోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. 03మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మైతీ పక్షాలు కుకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్‌ తీర్పుకు స్టేఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేలమంది కుకీలను హింసించడంతో కుకీలు కూడా ప్రతిఘటిస్తూ హింసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేలమంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదుకావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60వేల మందిప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్‌ సౌకర్యాలను నిలిపివేత కొనసాగుతున్నది. కుకీవర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడిరోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్సి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌ అయింది. దీంతో మణిపూర్‌ మంటలకు ఆజ్యం పోసినట్లయింది. మైతీ వర్గీయులు దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తిగా న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీవర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్‌ ఇంజన్‌ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖా మంత్రి అమిత్‌షా మణిపూర్‌ పర్యటన చేసి గవర్నర్‌ నేతృత్వంలో శాంతికమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పురాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటివరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మహిళల సామూహిక మానభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూశాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీం కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడితే ప్రత్యేక దర్యాప్తునకు ఆలోచిస్తున్నామని తెల పడం నేటి దుర్భరపరిస్థితులకు అద్దంపడుతున్నది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టేవరకు మణిపూర్‌ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతావనికి మంచిదికాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి. సమస్య పరిష్కారం కాదు. ఒకరిమీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబడటం, మైతీలు మణిపూర్‌ సమగ్రత పాటలు పాడంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ●

ఎడిట్‌ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్‌ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

## కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికెసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశంలోని జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరంలేకుండా త్వరలో కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద అరనిమిషం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయమంత్రి వికెసింగ్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.





ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ స్థానంలో అడ్డంకుల్లేని టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థతో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికతల ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ , మేరఠ్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. జాతీయరహదారిపైకి ప్రవేశించినపుడు టోల్ ప్లాజా వద్ద వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్‌చేసి డేటాను క్రోడీకరిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లకు ఛార్జీలు విధిస్తుంది. టెలికాంతో పాటు అన్ని రంగాలలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమవుతోంది. టెలికమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానమై ఉంది అని మంత్రి తెలిపారు. మరోవైపు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో సిసిఐ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జీపిఎస్ ఆధారిత వ్యవస్థను ఆరు మాసాల్లో తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన వీటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలుపడుతుందన్నారు.

# మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి

## జి20 సదస్సులో మోడీ వర్చువల్‌ప్రసంగం



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మహిళలు సుసంపన్నం అయినపుడే ప్రపంచం ఆర్థిక సమృద్ధి సాధిస్తుందని మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. వారు మరింతగా విద్యావంతులయితే అదిప్రపంచం మరింత పురోగ మించేందుకు దోహదంచేస్తుందని, మహిళల నాయకత్వం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జి20 మంత్రుల స్థాయి సమావేశంలో మహిళలకు సాధికారత కల్పనఅన్న అంశంపై జరిగిన సదస్సులో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. మహిళలు వెల్లడించే అభిప్రాయాలు ఒక స్పష్టమైన మార్పునకు స్ఫూర్తినిస్తాయన్నారు. మహిళల సాధికారత కల్పనకు అన్నింటికంటేప్రభావవంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళల నాయకత్వంలో అభివృద్ధిని సాధించాలి అనే విధానమేననిప్రధాని స్పష్టంచేసారు. ఇందులోభాగంగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ప్రేరణిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిట్లు అయినటువంటి ఈదేశంలో ఓటుహక్కు ఆదినుంచి రాజ్యాంగం మహిళలుసహా పౌరులందరికీ సమానంగా అందిస్తోందన్నారు. అలాగే ఎన్నికల్లో పోటీచేసే హక్కును కూడా సమానత్వప్రాతిపదికన మహిళలకు అందుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికైన మహిళాప్రతినిధులు ఆర్థిక పరివర్తనకు పర్యావరణ సంబంధిత పరివర్తనకు సామాజిక పరివర్తనకు కీలకమైన ప్రతినిధులుగా ఉన్నారన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రతినిధులలో 46శాతం మంది ప్రతినిధులు మహిళలే ఉన్నారని మోడీ గుర్తుచేసారు. వారి సంఖ్య ప్రస్తుతం 1.4 మిలియన్లుగా ఉందన్నారు. స్వయం సహాయకబృందాలల్లో మహిళలకు ప్రేరణ అందించేవ్యవస్థ ఏర్పడిందని, ఒకశక్తివంతమైన వ్యవస్థగా మారుతున్నదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలకు వెన్నుదన్నుగా పనిచేసాయని ప్రధాని కొనియాడారు. మాస్కులు, శానిటైజర్ల తయారీ, వైరస్ కట్టడికి అమలుచేసిన ప్రతిచర్యలోను మహిళలు భాగస్వాములయ్యారని కొనియాడారు. ప్రధానమంత్రి ముద్రయోజనలో సూక్ష్మస్థాయి యూనిట్లకు సాయపడటం కోసం ఒక మిలియన్ రూపాయలవరకూ సుమారు 70శాతం రుణాలను మహిళలకు మంజూరుచేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా లబ్దిదారుల్లో 80శాతంమంది లబ్దిదారులు మహిళలేనని, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకులనుంచి రుణాలు పొందారని మోడీ వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉజ్వలయోజన కింద కోటి కనెక్షన్లు పంపిణీ అయ్యాయని, 2014నుంచి ఐటిఐల్లోని సాంకేతిక విద్య విభాగంలో మహిళల సంఖ్య రెట్టింపు అయిందన,ఇ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్; గణితం పట్టభద్రుల్లో దేశంలో 43శాతంమంది మహిళలేనని గుర్తుచేసారు. చంద్రయాన్, గగన్‌యాన్, మిషన్‌మార్స్‌లవంటిప్రతిష్ఠాత్మక కార్యాచరణల వెనుక కూడా మహిళల శ్రమ ఉన్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మహిళాపైలెట్లు పెరిగారని, వాయుసేనలో యుద్ధవిమానాలనుసైతం నడుపుతున్నట్లు ఆయన గుర్తుచేసారు. సాయుధ బలగాలన్నింటిలో మహిళా అధికారులకు నిర్వహణ భూమికలను ఇచ్చామని వారిని యుద్ధరంగాల్లో మొహరించడం కూడా జరుగుతోందని మోడీ చెప్పారు. పాడి రంగంలో ఒక్క గుజరాత్‌లోనే 3.6 మిలియన్ల మందివరకు ఉన్నారన్నారు. భారత్‌లోని సుమారు 15శాతం యూనికార్న్ స్టార్టప్స్‌లో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలిగా ఉన్నారని మోడీ ప్రశంసించారు. మహిళల నేతృత్వంలోని యూనికార్న్‌ల ఉమ్మడి విలువలు 40 బిలియన్ డాలర్లకుపైబడిందని, మహిళలక ృషికి ఇదొక నిదర్శనమన్నారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను వృద్ధిచేయడంకోసం టెక్ ఈక్విటీ ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు. జి20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మహిళలకు సాధికారత కల్పన అంశంపై కొత్తవర్కింగ్‌గ్రూప్ ఏర్పాటుచేసే సన్నాహాలుచేస్తున్నట్లు మోడీ వివరించారు.



ఢిల్లీలో టమాటా

# ధరల మంటలు

## కిలో రూ.259కి విక్రయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశరాజధాని ఢిల్లీలో టమోటా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మదర్‌డైరీ అవుట్లెట్లలో టమోటాలు కిలో ఒక్కింటికి 259 రూపాయలకు విక్రయిస్తున్నారు. సఫల్ రిటైల్ స్టోర్లలో కూడా ఇవేధరలు కొనసాగాయి. నెలరోజులనుంచి టమోటాధరలకు రెక్కలు వచ్చినసంగతి తెలిసిందే. ఒకప్పుడు ధరలు లేక రోడ్లపైనే పారబోసిన సందర్భాల నుంచి ఇపుడు టమోటాలను అతిప్రియంగా భద్ర పరుచుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వం జోక్యంతో టమోటాలధరలను సబ్సిడీ రేట్లకు విక్రయించారు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ధరలు పుంజు కున్నాయి. వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ గణాంకాలప్రకారం టమోటా రిటైల్‌ధరలు బుధవారం 203 నుంచి ప్రారంభం అయ్యాయి. మదర్‌డైరీకి చెందిన సఫల్ రిటైల్ స్టోర్లలో ఈ ధరలు కిలోకు 259రూపాయలుగా కొనసాగి నట్లు తేలింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, వరదలకు పంట దెబ్బతినడంతో ఉన్న పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుండటంతో సరఫరా కొరత ఏర్పడి డిమాండ్ గణనీయంగా పెరిగింది. కొత్తపంట వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా. ఆజాద్ పూర్ మండికి కొత్త పంట తక్కువగా మాత్రమే వస్తోంది. ఢిల్లీ నగరానికి మొత్తంగా ఆజాద్ పూర్‌మండి నుంచే టమోటాలు సరఫరా అవుతాయి. సరఫరా కొరత కారణంగానే ధరలు మరింతగాపెరిగినట్లు మదర్‌డెయిరీ ప్రతినిధి వివరించారు. ఆజాద్‌పూర్‌మండిలో టోకుధరలు పరిశీలిస్తే కిలో ఒక్కింటికి 170 నుంచి 220 రూపాయలవరకూ పలికింది.ఆజాద్‌పూర్ టమోటా సంఘం అధ్యక్షుడు అశోక్‌కౌశిక్ మాట్లాడుతూ కొత్తపంట వచ్చినా సరఫరా లేమి తో ధరలు పెరుగుతున్నట్లుచెప్పారు. పంట సాగుచేసే రాష్ట్రాల్లో భారీ వర్షపాతం వల్లనే దిగుబడి నశించిందన్నారు. కేవలం 15 శాతం టమోటా మాత్రమే ఆజాద్‌పూర్ మండికి వచ్చిందని ఆరు చిన్నసైజు ట్రక్కుల్లో వచ్చాయని, కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లనుంచి వచ్చినట్లు కౌశిక్ వివరించారు. పరిస్థితి వచ్చే పదిరోజుల్లో కొంత మెరుగవుతుందని ఆకాంక్షించారు.

# వారికి రాళ్లు, సిలిండర్లు ఎక్కడివి?

## 'నూహ్' హింస ముందస్తు ప్రణాళికే!

**గురుగామ్, ఆగస్టు 2:** రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలో హర్యానాలోని నూహ్ జిల్లాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అక్కడ చెలరేగిన హింసపై రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్ మీడియాతో మాట్లాడారు. అది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హింసగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఘర్షణలు చెలరేగిన ప్రాంతాన్ని ఎనిమిది సెక్టార్లుగా విభజించి పోలీసులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం. ఇప్పటి వరకు 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాం. గురుగామ్, రేవారి, సోహ్నా ప్రాంతాల్లో మరికొందరిని అరెస్టు చేశాం అని చెప్పారు. అలాగే ఈ ఘటనల వెనక ఉన్న సూత్రధారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



ఈ హింసలో మొదట రాళ్ల దాడి, నిప్పంటించడం కనిపించింది. ఇది అప్పటికప్పుడు జరిగింది కాకపోవచ్చు. శాంతియుత పరిస్థితులను దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లు కనిపిస్తున్నది. లేకపోతే ఇళ్ల మేడలపై అన్ని రాళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? సిలిండర్లు ఎక్కడివి? అక్కడ అన్నీ సిద్ధంగా ఉన్నాయి. అందుకే ఇక్కడ చెలరేగిన హింస గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఫైరింగ్ కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు కూడా నిప్పంటించారు. వారికి ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి' అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పొరుగున ఉన్న హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని ఢిల్లీలోని సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించారు. నూహ్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు నిరసనకు దిగాయి. ఈ ర్యాలీలు ఢిల్లీ వరకు చేరాయి. ఈ క్రమంలో ఈ ర్యాలీలపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇదిలా ఉండగా, హర్యానాలో చెలరేగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య ఆరుకు చేరిందని తెలిపారు.

# విహార యాత్రలో విషాదం

## నౌకలో అదృశ్యమైన మహిళ మృతి

**సింగపూర్, ఆగస్టు 2:** నడి సముద్రంలో క్రూజ్‌షిప్ నుంచి భారతీయ మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సిసిటివి దృశ్యాలు పరిశీలించిన అనంతరం వారు ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియజేశారు. రీటా సహానీ, జాకేశ్ సహానీ భార్యభర్తలు, నాలుగు రోజుల క్రూజ్‌షిప్ విహార యాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా చివరి రోజైన సోమవారం మలేషియాలోని పెనాంగ్ రాష్ట్రం నుంచి సింగపూర్ వస్తుండగా, 70యేళ్ల జాకేశ్ నిద్రలేచే సమయానికి 64 యేళ్ల రీటా గదిలో కనిపించలేదు. దాంతో ఆయన నౌకలోని సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై తమ ఓవర్‌బోర్డ్ డిటెక్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. నౌక సింగపూర్ జలసంధిలో ప్రయాణిస్తున్న సమయంలో ఏదో సముద్రంలో పడిపోయినట్లు గుర్తించారు. రీటానే జలసంధిలో దూకేసినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రీటా కుమారుడు అపూర్వ సహానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. తన తల్లి జాడ గుర్తించేప్రయత్నాల్లో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయం, విదేశాంగ శాఖ సహాయాన్ని కోరారు. అనంతరం మరో పోస్టు చేసిన ఆయన, తన తల్లి మరణాన్ని ధృవీకరించారు.' నౌక నిర్వాహకులు మాకు ఫుటేజ్‌ను షేర్ చేశారని చెప్పారు. గాలింపు కూడా జరుగుతోంది. అలాగే ఆ ఫుటేజ్ ద్వారా మా అమ్మ చనిపోయిందని తెలిసింది' అని పేర్కొన్నారు. దీనిపై సింగపూర్‌లోని భారత కార్యాలయం కూడా స్పందించింది. ఈ ఘటనలపై తాము సహానీ కుటుంబం, సింగపూర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

# హాలీవుడ్ రేంజ్ దొంగతనం

## పట్టపగలే రూ.100 కోట్లకు పైగా సొత్తు చోరీ

**పారిస్, ఆగస్టు 2:** అత్యంత రదీగా ఉండే ప్రాంతంలో బాగా ఖరీదైన ఆభరణాలు, విలువైన గడియారాలతో ఉండే దుకాణం. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ముగ్గురు దొంగలు పట్టపగలే భారీ లూటీకి పాల్పడ్డారు. ఆయుధాలతో వచ్చి ఆ దుకాణంలో ఉన్న వారిని బెదిరించారు. అనంతరం అక్కడ ఉన్న ఆభరణాలు, వాచ్‌లను తమ బ్యాగుల్లో సర్దుకున్నారు. అనంతరం అక్కడి నుంచి క్షణాల్లో పరారయ్యారు. వాటి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనతో ఖంగుతిన్న ఆ దుకాణం యజమాని పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఫ్రాన్స్‌లో చోటు చేసుకుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సినిమాటిక్ స్టైల్‌లో ఓ భారీ దోపిడీ ఘటన జరిగింది. విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలు ఉండే పియాజె దుకాణంలోకి ముగ్గురు దుండగులు ప్రవేశించారు. ఈ లగ్జరీ దుకాణంలోకి వెళ్లిన ముగ్గురు వ్యక్తుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. వాటితో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితోపాటు లోపల ఉన్న దుకాణ సిబ్బందిని బెదిరించారు. దీంతో వారు వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో దుకాణంలోని నగలు, డబ్బు, ఇతర ఖరీదైన వస్తువులను నింపుకుని, అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఈ చోరీ సంఘటనలో దుకాణంలో ఉన్న కస్టమర్లు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, పారిస్ పోలీసులు వెల్లడించారు. ఈ పియాజె అనే సంస్థ స్విట్జర్లాండ్‌కు చెందినది. రిచ్‌మాంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఉండే ఈ పియాజె సంస్థ విలాసవంతమైన గడియారాలు, ఖరీదైన ఆభరణాలను తయారుచేసి అమ్ముతుంది. ఇందులో ఉండే ఒక్కో గడియారం ఖరీదు కనీసం రూ.9 లక్షల నుంచి రూ.10



లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ చోరీకి గురైన పియాజె దుకాణం ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లోనే అత్యంత రద్దీ ప్రదేశంగా పేరు గాంచిన రూ డెలా ప్రి అనే ప్రాంతంగా జరిగింది. ఈ రూ డెలా ప్రి అనే ప్రాంతంలో మొత్తం అనేక హై ఎండ్ జ్యువెలరీ దుకాణాలు, హై ఎండ్ వాచ్‌లు విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఫేమస్ టూరిస్ట్ ప్రాంతం అయిన వెండోమ్, ఈ రూ డె లా ప్రి అనే ప్రాంతానికి దగ్గర్లోనే ఉంటుంది. అయితే గత ఏప్రిల్‌లోనూ ఇలాంటి భారీ దొంగతనం ఈ ప్రాంతంలో జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌లపై వచ్చిన ముగ్గురు దుండగులు బల్గరీ స్టోర్‌లోకి దూరి కోట్ల విలువైన వస్తువులను దోచుకుని వెళ్లినట్లు వివరించారు.

# దేశంలో కరోనా

## తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95, 665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది.

# మణిపూర్ అమ్మాయిల బాధ్యత నాదే

## కర్ణాటక మంత్రి మంచి మనసు



**బెంగళూరు, ఆగస్టు2:** మణిపూర్ శరణార్థుల విషయంలో కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ మంచి మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 29 మంది మణిపూర్ అమ్మాయిల బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మణిపూర్ అల్లర్ల కారణంఆనే మణిపూర్ నుంచి చాలా మంది ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. ఆ రాష్ట్రం నుంచి కొందరు కర్ణాటక చామరాజ్‌పేట సెయింట్ థెరెస్సా విద్యాసంస్థల్లో ఆశ్రయం పొందుతున్నారు. వాళ్లలో 29 మంది చదువుకునే వయసున్న అమ్మాయిలు ఉన్నారు. ఆగస్టు 1వ తేదీన జమీర్ అహ్మద్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఆ అమ్మాయిలతో మాటామంతీ కలిపిన ఆయన వాళ్ల పరిస్థితికి చలించిపోయారు. తక్షణ సాయంగా రూ.2 లక్షలను ప్రకటించారు. వాళ్ల చదువులు పూర్తి కావాలంటే ఏడేళ్లు పట్టొచ్చు. ఈ ఏడేళ్ల కాలంలో వాళ్లకు అయ్యే ఖర్చంతా నేనే భరిస్తా. వాళ్లు ఇక్కడ ఉన్నంతకాలం సురక్షితంగా ఉండవచ్చు అని ప్రకటించారు. జమీర్ అహ్మద్ నేషనల్ ట్రావెల్స్ భాగస్వామ్య యజమాని. చామరాజ్‌పేట నుంచి వరుసగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారాయన. అందులోమూడుసార్లు జెడిఎస్ నుంచి, రెండుసార్లు కాంగ్రెస్ తరఫు నుంచి నెగ్గారు. ప్రస్తుతం హౌజింగ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారాయన.



# ఉక్రెయిన్‌లో ఓడరేవు

## లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

**కీవ్, ఆగస్టు 2:** ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది. అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది.

# సింగపూర్ మంత్రి జీతం నిలిపివేసిన ప్రధాని లీ

**సింగపూర్,ఆగస్టు 2:** సింగపూర్‌లోని భారతీయ సంతతికి చెందిన రవాణా మంత్రి ఎస్ ఈశ్వరన్ మంత్రిపదవినుంచి తప్పించారు. అంతేకాకుండా ఆయన జీతాన్ని సైతం నిలిపివేసారు. ఆయనపై అవినీతి కేసులు దర్యాప్తుజరుగుతుండటం, ఆయనను గతనెలలోనే అవినీతికి సంబందించి అరెస్టుచేయడంతోప్రధాని లీ ఈ చర్యలు తీసుకున్నారు.సింగపూర్‌ను ఇటీవల కుదిపివేసిన అవినీతి కుంభకోణాలపై ప్రధాని లీ పార్లమెంటులోప్రసంగించారు. సింగపూర్ వాస్తవానికి అవినీతి రహిత సుస్థిర రాజకీయాలు నడిచే దేశంగా పేరుంది. ఇటీవలికాలంలో అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. 61 ఏళ్ల ఈశ్వరన్‌తోపాటు ఇద్దరు పార్లమెంటుసభ్యులు రాజీనామాలు కూడా అవినీతి ఆరోపణలపైనే జరిగాయి. స్పీకర్ తాన్‌చువాన్‌జిన్, చెంగ్‌లీహుయిలకు ఉన్న వివాహేతర సంబంధాలుకూడా వారి పదవకులకు ఎసరుపెట్టాయి. ఈశ్వరన్‌కు నెలకు 6300 డాలర్ల జీతం ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈ జీతం నిలిపివేస్తున్నట్లు లీ చెప్పారు. వార్షిక ప్రాతిపదికన చూఐస్తే 8.20 లక్షల డాలర్లుగా ఉంది. సింగపూర్ అవినీతి నిరోధక చర్యల విచారణ బ్యూరో గతజులై 11వ తేదీ ఆయన్ను అరెస్టుచేసింది. అయితే ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా గైర్హాజరు కింద ప్రభుత్వం పరిగణించింది. బిలియనీర్ ఆంగ్‌బెంగ్‌సెంగ్ ఫార్ములా వన్ రేసింగ్ తెచ్చిన బిలియనీర్‌తో అనేక అవకతవకలు చేసారని ఆయనపై ఆరోపణలున్నాయి. ఒక మంత్రికి ఉన్న రాజకీయ సంబంధాలు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న సంబంధాలను దర్యాప్తుచేయాల్సి ఉందని, అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. సిపిఐబి డైరెక్టర్ కూడా తనవద్దకు వచ్చి ఈశ్వరన్‌కేసు వివరాలు అందించారని, అంతేకాకుండా మంత్రి హోదాలో ఉన్నందున ఆయన్ను విచారించేందుకు అనుమతులు కూడా కోరారన్నారు. ఈశ్వరన్ సిపిఐబి 11వ తేదీ అరెస్టుచేసి తదనంతరం బెయిల్‌పై విడుదలచేసింది. విచారణపూర్తిచేసి సిపిఐబి తన నివేదికను అటార్నీజనరల్ ఛాంబర్స్‌కు అందించిన తర్వాత ఏంచేయాలన్నది నిర్ణయిస్తామని ప్రధాని వివరించారు.కనీసం పదిమందికిపైగా ఎంపిలు సిపిఐబి విచారణలపై ప్రశ్నలు గుప్పించారు. టాన్ చెంగ్ ఇతరులపై ఉన్న వివాహేతర సంబంధాల వ్యవహారాలపై విచారణలు జరిగిన తర్వాత చర్యలు తప్పనిసరి అయ్యాయన్నారు. అంతేకాకుండా వారికి ఎలాంటి ఇబ్బందులులేని నిష్క్రమణ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే టాన్, చెంగ్ ఇప్పటికీ వారి వ్యవహారశైలి మార్చుకోలేదని అందువల్లనే వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని వివరించారు.



# మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది మిస్సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 2:** కోచింగ్ క్లాసులకు వెళ్లిన స్టూడెంట్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం ఎప్పట్లాగే పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుకోలే, విధుల్లో భాగంగా రోడ్డెక్కిన ఓ జర్నలిస్టు ఏమైపోయాడో తెలియదు ఇలా ఒకరిద్దరు కాదు, మూడు నెలల్లో 30 మంది



కనిపించకుండా పోయారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఘోరాలివి. మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాత్మక ఆందోళనలలో చోటు చేసుకున్న ఘోరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంతోమంది కనిపించకుండా పోయారని, వారంతా ఏమయ్యారో తెలియదని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకుండా పోయిందని బాధితులు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు సుమారు 6వేల జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లు అధికార వర్గాల సమాచారం. కుటుంబానికి ఆధారమైన కొడుకు కనిపించకుండా పోవడంతో దిక్కులేనివారిమయ్యామంటూ ఓ జర్నలిస్టు తల్లి వాపోయారు. రెండు నెలల క్రితం స్నేహితుడితో కలిసి వెళ్లిన జర్నలిస్ట్ ఆటమ్ సమరేంద్ర సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. ఇప్పటికీ అతని ఆచూకీ గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. నీట్ కోచింగ్ క్లాసులకు వెళ్లిన పదిహేడేళ్ల కూతురు ఇంటికి తిరిగిరాలేదని ఆమె తల్లి వాపోయింది. జులై 6న బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెళ్లిందని, సాయంత్రం అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేశానని చెప్పింది. ఎక్కడున్నావని అడిగితే నంబోల్‌లో ఉన్నట్లు భయపడుతూ చెప్పిందని, అక్కడేం చేస్తున్నావని అడుగుతుండగానే ఫోన్ కట్ అయిందని వివరించింది. దీంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించామని ఆ తల్లి తెలిపారు. తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై నంబోల్ వెళ్లినట్లు ఓ సిసిటివి ఫుటేజీలో రికార్డైందని పోలీసులు చెప్పారన్నారు. ఆపై తన కూతురు ఎక్కడుందో తెలుసుకోవడం సాధ్యం కావడంలేదని, ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని వాపోయారు. బాధితురాలితో పాటు వెళ్లిన యువకుడు కూడా కనిపించకుండా పోయాడని, అతడి ఫోన్‌లో వేరే సిమ్ వేసి వాడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇంఫాల్ వ్యాలీ మెయిన్ రోడ్‌కు పది కిలోమీటర్ల దూరంలోని టిడ్డిమ్ రోడ్‌లో ఆ ఫోన్ లొకేషన్‌ను పోలీసులు గుర్తించారు. అయితే అక్కడికి వెళ్లేందుకు పోలీసులు భయపడుతున్నారని బాధిత యువతి తల్లి చెప్పారు. మరోవైపు అల్లర్లలో చనిపోయిన వారి మృతదేహాలను ఇంఫాల్‌లోని వివిధ ఆసుపత్రుల మార్చురీల్లో ఉన్నాయని, వాటిని సామూహిక ఖననం చేసేందుకు అనుమతివ్వాలని అధికారులను కోరినట్లు ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతలు చెబుతున్నారు.

# నుహ్ హింసపై ఢిల్లీలో 30 కేంద్రాల్లో భజరంగ్‌దళ్ నిరసనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** హర్యానాలో జరిగిన మతఘర్షణలపై విహెచ్‌పి,భజరంగ్‌దళ్ విభాగాలు భారీ ఎత్తున నిరసనలు లేవదీసాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కనీసం 30 ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలునిర్వహించాయి. ఈర్యాలీలను గమనించిన సుప్రీంకోర్టు సిసిటివి కెమేరాలు, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ర్యాలీల్లో ఎలాంటి హింసలేకుండా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా విద్వేష ప్రసంగాలను కూడా కట్టడిచేయాలని, అవసరమైతే పారామిలిటరీ సిబ్బందిని దించి చర్యలుచేపట్టాలని ఆదేశించింది. ర్యాలీల్లో ప్రతి అంశాన్ని రిపోర్టుచేసేందుకు సిసిటివి నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించింది. విహెచ్‌పి బజరంగ్‌దళ్ విభాగాలు ఢిల్లీలోని 30 ప్రాంతాల్లో ర్యాలీలునిర్వహించాయి. హర్యానాలో చోటుచేసుకున్న హింసపై తీవ్ర నిరసనను ప్రకటించాయి. ఈర్యాలీల్లో జాతీయ దర్యాప్తుసంస్థ విచారణచేయాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు.



కాగా హర్యానా హింస సంఘటనలన్నీ సుప్రీంకోర్టువద్దకు చేరాయి. పిటిషనర్ల కౌన్సెల్ సియుసింగ్ జస్టిస్ అనిరుద్ధబోస్ బెంచ్‌వద్ద దాఖలుచేసి అత్యవసర విచారణకు కోరారు. అయితే జస్టిస్‌బోస్ పిటిషనర్‌నున చీఫ్‌జస్టిస్‌వద్దకువెళ్లాలని సూచించారు. ఈ సమయంలోనే 370వ అధికరణం రద్దుకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారణచేస్తోంది. భోజన విరామసమయంలో పిటిషనర్ చీఫ్‌జస్టిస్‌కు విజ్ఞప్తిచేయడంతో కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసారు. పిటిషన్ల దరఖాస్తులుపరిశీలించిన చీఫ్‌జస్టిస్ విచారణకోసం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ ఎస్‌విభట్టిలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తుందని ప్రకటించారు.

రాజధాని ఢిల్లీకి 80 కిలోమీటర్లదూరంలో ఉన్న నుహ్‌లో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ రాలీలపై జరిగిన విధ్వంసంపై ఢిల్లీలో భారీ నిరసనలు వ్యకక్తం అయ్యాయి. రాళ్లు రువ్వడంతో సుమారు 2500 మందివరకూ ఒక దేవాలయంలో తలదాచుకున్నారు. ఈసంఘటనలపై ఎన్ఐఎ వంటి సంస్థలు దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరడంతో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేసారు.

# భయంతో వణుకుతున్న విపక్షాలు

## గుంట నక్కల మాటలు నమ్మొద్దు: సజ్జల

## నాలుగేళ్ల పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలను హర్షిస్తుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుంట నక్కలు చెప్పే మాటలను నమ్మకూడదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్, జగ్గయ ్యపేట ఎంఎల్‌ఏ సామినేని



జగ్గయ్యపేట-చిల్లకల్లు ఫోర్‌లైనర్ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ఉదయభాను ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి-సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిధిగా ప్రభుత ్వ సలహాదారు సజ్జల, ఆత్మీయ అతిధిగా నందిగామ ఎంఎల్‌ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య దాదాపు 5 కిలోమీటర్ల మేరకు రూ.14 కోట్ల నిధులతో నిర్మించిన ఫోర్‌లైన్ రోడ్డును సజ్జల ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను కార్యకర్తలు నిర్వహించారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉక్కు కళావేదికలో ఉచిత మెగా వైద్యశిబిరం, అలాగే పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద నిరుపేదల ఆకలితీర్చే నిరంతర రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని సజ్జల, డాక్టర్ జగన్మోహనరావు ప్రారంభించారు. తొలుత విప్ ఉదయభాను నివాసం నుండి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బైక్, కార్ల ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిల్లకల్లు-జగ్గయ్యపేట ఫోర్‌లైనర్ రహదారిని ప్రారంభించారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో మణిపాల్ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తదనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో వాహనంపై ఏర్పాటుచేసిన వేదికకు విప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో గంర్రాయి గ్రామ అభిమానులు ఏర్పాటుచేసిన 100 కిలోల భారీ కేక్‌కు కట్‌చేసి పంచిపెట్టారు. మోరె వినోద్, శేషం ప్రసాదు భారీ గజమాలతో ఉదయభానును సత్కరించారు. సభలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మరో తొమ్మిది నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, ప్రజల వద్దకు కొందరు గుంటనక్కలుగా వస్తారని, వారి మాటలు విని మోసపోకూడదని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని కుయుక్తులు పన్నారన్నారు. ఐదేండ్లు పరిపాలించిన చంద్రబాబు ప్రజలకు చెప్పుకోతగిన ఒక్క పథకం కూడా లేదన్నారు. అన్నక్యాంటీన్లలో అంతా దోపిడి జరుగుతుందని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్న సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. 2029 ఎన్నికల్లో కూడా విజయం సాధించేనాటికి దేశంలో ఆ ంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. వైఎస్ఆర్‌కు, జగన్మోహనరెడ్డికి అత్యంత ఆత్మీయుడైన ఉదయభానుకు తగిన ప్రాధాన్యత తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. సభలో ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అసంఖ్యాక అభివృద్ధి పనులు చేశామన్నారు. పారిశ్రామికరంగంతోపాటు జాతీయ రహదారి కలిగివున్న జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రమాదాల నివారణకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు, చెరువు అభివృద్ధికి, యర్రకాల్వ ప్రక్షాళనకు తదితర మౌళిక వసతుల కల్పనకు రూ.15 కోట్లు సమకూర్చాలని సజ్జల సహకారాన్ని కోరారు. పాసింజర్ రైలు ఏర్పాటు గురించి కూడా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. కాగా లేబర్ కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లోవున్న డెత్, డెలివరీ, పెళ్ళి కానుకలు మొత్తం 250 ఫైళ్ళ సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరింపజేయాలని యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివ ప్రసాద్, సభ్యులు వి శ్రీను, చిట్యాల మల్లయ్య, మళ్ళ రామారావు, వి యాదగిరి, వి శ్రీను విప్ ఉదయభాను ద్వారా వినతిపత్రాన్ని సజ్జలకు సమర్పించారు. రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నియోజకవర్గంలోని 11 మంది దివ్యాంగులకు మంజూరుచేసిన స్కూటీలను సజ్జల చేతుల మీదుగా పంపిణీచేశారు. కార్యక్రమాల్లో మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, కనకదుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విప్ ఉదయభాను నివాసంలో జరిగిన పుట్టిన రోజు వేడుకకు పార్టీ నాయకులు, శ్రేణులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తరలిరాగా నివాసం కిక్కిరిసిపోయింది. సర్కిల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# నిన్నటి గుడుంబా అడ్డాలే నేటి గంజాయి డెన్‌లు!

## రెచ్చిపోతున్న గంజాయి మాఫియా - విద్యార్థులను స్మగ్లర్లుగా మారుస్తున్న వైనం

**హైదరాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయి మాఫియా మరోసారి రెచ్చిపోసాగింది. నిన్నటివరకు గుడుండా అడ్డాలుగా వున్న ప్రాంతాలు నేడు గంజాయి డెన్‌లుగా మారిపోయాయి. విద్యార్థులు, వ్యసనపరులే లక్ష్యంగా సాగుతున్న గంజాయి మాఫియా కార్యకలాపాలను నివారించడంలో పోలీసు, అబ్కారీ శాఖ సమిష్టిగా పోరు సాగించక పోవడంతో యువత మత్తులో జోగుతూ తమ జీవితాలను చేతులారా పాడుచేసుకుంటోంది. విద్యార్థులను, యువతను ఒక పథకం ప్రకారం మొదట వ్యసనపరులుగా మారుస్తూ ఆనక వారిని స్మగ్లర్లుగా తయారు చేస్తున నేరగాళ్ల హల్‌చల్ ఇటీవల కాలంలో మరింత పెరిగింది. ఎపి, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కొందరు విద్యార్థులు గంజాయిని హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన ఉదంతాలు మాఫియా డాన్‌ల బరితెగింపుకు అద్దం పడుతోంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని పట్టణాలు గంజాయి మాఫియా డాన్‌లకు సురక్షిత స్థావరాలుగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో హైదరాబా ద్‌తో పాటు వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాలలోని గంజాయి స్మగ్లర్లు వరుసగా పట్టుబడుతుండడం, ఇందులో అత్యధికులు ఇంటర్, డిగ్రీ విద్యార్థులే వుండడం కల కలం రేపుతోంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి విక్రయాలు భారీగా పెరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతునా ్నయి. ఇదివరకు గుడుంబా మహమ్మారి యువ తతో పాటు మధ్య తరగతి ప్రజలను పాడు చేయగా ఇప్పుడు ఆ స్థానాన్ని గంజాయి ఆక్రమించిందని చెప్పాలి. గతంలో గుడుంబా అడ్డాలుగా వున్న ప్రాంతాలుగా పే పొందిన ధూల్‌పేట్, శివార్లలోని నానక్‌రాంగూడ సహా ఇంకొన్ని బస్తీలు నేడు గంజాయి స్మగ్లర్ల కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారడం చెప్పుకోదగ్గ అంశం. దశాబ్దాల పాటు కొనసాగిన గుడుంబా వేలాది మందిని బలికొనగా దీనిని నివారించడంలో దాదాపు విజయం సాధించిన అబ్కారీ, పోలీసు విభాగాలు ఇప్పుడు ఇదే గంజాయి విషయం లో ఉక్కుపాదం మోపలేక పోవడం సర్కారుకు చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. రాష్ట్రంలో గంజాయి ఎపి, ఒడిషాల నుంచి రోడ్డు, రైలు మార్గాలలో రవాణా అవుతోంది. ఎపి నుంచి కిలో వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలకు గంజాయి కొంటున్న ఇక్కడి స్మగ్లర్లు దీనిని కిలో నాలుగు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు అమ్ముతున్న స్మగ్లర్లు దండిగా సంపాదిస్తున్నారు. అల్లం, వెల్లులితో పాటు బెల్లం, ఉల్లిపాయలు ఇతర వస్తువుల మధ్య గంజాయిని చక్కగా ప్యాకింగ్ చేసి ఇక్కడకు తరలిస్తున్నారు. దీనిని విద్యార్థులు, గంజాయి వ్యసనసరుల కోసం పది గ్రాముల ప్యాకెట్‌లను తయారు చేస్తున్న స్మగ్లర్లు వీటిని 80 రూపాయల నుంచి వంద రూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు ఎక్కువగా విద్యార్థులు, వ్యసనపరులు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ గంజాయి ప్యాకెటు మురికి వా డల్లో కూడా బాగానే అమ్ముతుండడం గమనార్హం. ఇక గంజాయి రవాణ మొదట హైదరాబాద్‌కు ఆ తరువాత రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు రవాణా అవుతోంది. గ ంజాయి డెన్‌లకు బాస్‌లుగా వున్న వారు గతంలో గుడుంబా వ్యాపారం చేసిన వారే కావడం గమనార్హం. ఇదే సమయంలో కొత్తవారు కూడా ఇందులో పాలు పంచు కుంటున్నారు. నగరంలోని ధూల్‌పేట్, నానక్‌రాంగూడ, విద్యానగర్, కాటేదాన్, హైటెక్ సిటీతో పాటు అన్ని పారిశ్రామిక వాడలు, భవిష్యత్ ఐటి నగరంగా పేరొందిన వరంగల్, ఇతర నగరాలలో కాలేజీల ప్రాంగణాలలో గంజాయి విక్రయాలు ఇటీవల కాలంలో చాలా వరకు పెరిగినట్లు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు అంగీకరి స్తున్నారు. వరంగల్‌లోని నిట్ సహా రాష్ట్రంలోని పేరుగాంచిన కాలేజీలు, గురు కుల కాలేజీలలో ఇటీవల గంజాయి సేవిస్తూ పట్టుబడుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుండడం గమనార్హం. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై పోరుకు సర్కారు టి.నాబ్ పేరిట కొత్త విభాగం ఏర్పాటు చేసిన తరువాత కొన్ని రకాల డ్రగ్స్ విషయంలో మం చి ఫలితాలు వున్నా గంజాయి విషయంలో ఆశించిన మేరకు ప్రయోజనాలు వుండడం లేదనే అభిప్రాయాలు వున్నాయి.

**గంజాయి మాఫియాను నివారించకుంటే యువత ప్రమాదంలో పడే అవకాశం**

ఇదిలావుండగా గంజాయి స్మగ్లర్లపై కఠినంగా వ్యవహరించడంలో సర్కారీ విభాగాలు విఫలమవుతున్నట్లు విమర్శలు వున్నాయి. వాస్తవం చెప్పాలంటే పోలీసులు, అబ్కారీ అధికారులకు నెలలో కనీసం పది కేసులైనా గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి వుంటాయంటే సందేహం లేదు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై వీటిని అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్లే ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నట్లు చెప్పాలి. నార్కోటిక్ బ్యూరో నిబంధనల ప్రకారం పట్టుబడిన వారికి బెయిలు రాకుండా చేసి, ఆరు నెలలలోపు విచారణ పూర్తి చేసి ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షలు పడేలా చేయగలిగితే ఈ వ్యాపారంలో వున్న వారికి భయం వుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా వున్నాయి. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారు పోలీసులు లేదా అబ్కారీ అధికారులకు పట్టుబడిన సమయంలో నెల రెండు నెలల వ్యవధిలోనే బెయిలు పొందుతూ తప్పించుకుంటున్నారు. ఇలా పారిపోతున్న వారు మళ్లీ కనిపించక పో వడం లేదా ఇతర ప్రాంతాలలో నేరాలకు పాల్పడడం జరుగుతోంది. యువతను ముఖ్యంగా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి మాఫియాపై సర్కారు వెంటనే ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో మెజారిటీ యువత పంజాబ్‌లో వున్నట్లుగా గంజాయికి బానిసలుగా మారే ప్రమాదం వుంది.

# అనంతలో టిడిపి అసెంబ్లీ టికెట్టు దక్కేదెవరికో!

## ఆశల పల్లకిలో నేతలు - నేడు చంద్రబాబు జిల్లా పర్యటన



**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల దగ్గర పడుతున్నాయి. రాజకీయ పార్టీలో వేడి ప్రారంభమైంది. నేతల బుర్రలు వేడెక్కుతున్నాయి. టికెట్ అభ్యర్థులు తెగ టెన్షన్ పడుతున్నారు. అందులో భాగంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీలో అసెంబ్లీ స్థానాల కోసం అభ్యర్థులు మధ్య తెగ పోటీ ఉంది. టికెట్ దక్కించుకునేందుకు నువ్వా నేనా అన్న రీతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు వేల రూపాయిల్లో ప్రయత్నిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు పరిశీలన, పరిశీలించేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ అసెంబ్లీ స్థానాలకు టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు పరిశీలిద్దాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొన్ని స్తానాలు మినహా మెజార్టీ స్థానాలకు టికెట్లు ఎవరికి దొరుకుతాయో అన్నది సస్పెన్షన్ కొనసాగుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాడిపత్రి శాసన సభ స్థానం నుంచి జెసి సోదరులకు టికెట్ దాదాపు ఖరారు అయినట్లే. ఈ స్థానం టికెట్‌ని జెసి అస్మిత్‌రెడ్డికి దాదాపు టికెట్ కాయం అయినట్లే. అయితే వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య ప్రతిష్టాత్మకంగా ఉండడంతో కొడుకులు బదులు మీరే బరిలో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డితో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నట్లు టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి టికెట్టు తండ్రికా కొడుకుకా అన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. రాప్తాడు శాసనసభ్యుల స్థానం టిడిపి టికెట్టు పరిటాల కుటుంబానికి దాదాపు ఖరారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం స్థానం నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేయాలని ఆ మేరకు పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాలని పరిటాల కుటుంబం ఉంది. అయితే పరిటాల కుటుంబానికి కూడా ఒక అసెంబ్లీ స్థానం టికెట్ ఇస్తారని అందులో రాప్తాడు నుంచి తల్లి కొడుకులు ఒకరిని బరిలో దింపుతారని టిడిపిలో చర్చ సాగుతోంది. ఈ విషయంలో కూడా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా ఉంది. పుట్టపర్తి శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కుటుంబానికి టికెట్ దాదాపు ఖరారు అయిట్లే. ఈ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సర్వశక్తులు వడ్డుతున్నారు. అయితే ఈ స్థానం టికెట్ విషయంలో మాజీ మ ంత్రి పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. యువతకు అవకాశం ఇవ్వాలనుకున్నప్పుడు పల్లె కృష్ణ కిషోర్ లేదా ఆయన సతీమణి పేరును పరిశీలించే అవకాశం లేకపోలేదు అని టిడిపిలో చర్చ జరుగుతోంది. ఉరవకొండ శాసనసభ స్థానం నుంచి టిడిపి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్ దక్కుతుంది. ఆ స్థానంలో మరొకరికి అవకాశ: లేదనే చెప్పాలి. హిందూపురం శాసనసభ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు టికెట్టు దక్కుతుంది. అక్కడ మరొక అవకాశం లేదని చెప్పాలి. ఇకపోతే అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పని చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధిలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. కాలవ శ్రీనివాసులు రాయదుర్గం స్థానం నుంచి, బికె.పార్థసారధి పెనుకొండ నుంచి పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే వీరిని టిడిపి అధినేత లోక్‌సభ స్థానాల నుంచి టిడిపి తరుపున బరిలో దింపినా ఆశ్చర్య పడాల్సిందిలేదు.

# వైఎస్సార్సీకి ప్రజలపై శ్రద్ధ లేదు



## వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాల్లేవు :

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతం

**అమలాపురం,ఆగస్టు 2, (ప్రభాతవార్త):** వైసిపి పాలకులకు ప్రజలపై ఏమాత్రం శ్రద్ధ లేదని దోచుకోవడం, దాచుకోవడానికే వారి వారి అధికారాన్ని ఉపయోగించు కుంటున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటషన్ కమిటీ సమావేశం అమలాపురంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటెద్దు బాబి స్వగృహం వద్ద జరిగిని విలేకర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌతమ్ మాట్లాడారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపిలు, ఆరుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉండి కూడా ఈ జిల్లాకు ఏం సాధించారని ప్రశ్నించారు. ఇటీవల సంభవించిన ఏ ముంపు ప్రాంతాన్ని సందర్శించ లేదని వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మంచినీళ్లు తప్ప నా అన్న వాళ్లు ఎవరు అధికార పార్టీ నుంచి పట్టించుకున్న వాళ్లు లేరని బాధితులను వారి మానానికి వారిని వదిలేశారన్నారు. కనీసం సీఎం కూడా ఒక చోట కూడా వరద ప్రాంతాల్లో సందర్శించ లేదని అన్నారు. ఓట్లేసి ఓట్లు వేయించుకుని గెలిచిన ప్రజలతో ఇక పని ఏం ఉందిలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రవేశపెడుతున్న పథకాలతో పాటు మరో పథకం కూడా వైసిపి పాలకుల వద్ద ఉందని ఆ పథకం ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేసే పథకమని అదే వారి ధైర్యంగా భావిస్తున్నారని గౌతమ్ ఆరోపించారు.



ప్రజలు ఆలోచించమని కాంగ్రెస్ పార్టీగా కోరుతోందని ప్రజలు సమిష్టిగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కోనసీమ రైల్వేకి కనీసం 25శాతం గ్రాంట్ కూడా తీసుకురాలేని ఈ ప్రజా ప్రతినిధులకు ప్రజలు అధికారం మీకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఈ ప్రజా ప్రతినిధులు అంతా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు రాష్ట్రం వాటా 25శాతం గ్రాండ్ని సిఎంను అడగలేరా అని ప్రశ్నించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొడుకుగా జగన్‌కు ఎమోషనల్‌గా అవకాశం ఇచ్చారని అయితే దివంగత రాజశేఖర్‌రెడ్డి ఏ రోజు మతతత్వాన్ని బలపరచడానికి స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చే దౌర్భాగ్య పార్టీ దేశంలో ఒక వైసిపి మాత్రమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలకులకు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రజల బాగు అవసరం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసిపికి జగన్ తల్లి విజయమ్మ క్రైస్తవ సోదరుడిగా జగన్ ఓట్లు దండుకున్నారని కనీసం మానవతా వాదిగా కూడా మణిపూర్ సంఘటనను ఖండించ లేని దౌర్భాగ్య స్థితి ఉందని విమర్శించారు. మోడీకి బిజెపికి వంత పాడటమే వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ పడిలేసిన కెరటం అని రానున్న 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని , దేశ సమైక్యత కావాలంటే కాంగ్రెస్ రావాలని గౌతమ్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర్ మాటాల్లడుతూ చమురు సంస్థల నుంచి వచ్చే సిఎస్ఆర్ గ్రాంట్‌నుస్థానిక సమస్యల పరిష్కారానికి వినియోగించడం లేదని ఆ రాయల్టీని దోచుకుంటున్నారని పాలకులపై విమర్శించారు. కనీసం ప్రతిపక్షాలు కూడా నోరు మెదపడం లేదని ఇందుకు వారంతా అవగాహనతో వాటాలు పంచుకుంటున్నారన్నారు. మట్టి, ఇసుక, గ్రావెల్ అయిన కాడికి దోచుకుంటున్నారని, అధికారులు కూడా వైసిపి కార్యకర్తలుగా తయారయ్యారని విమర్శించారు. సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రజలు పక్షాన పోరాటం చేస్తు ందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జులు వ్యవస్థ రద్దయ్యిందని నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను నియమించామన్నారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్లు మండపేట గెడ్డం సురేష్‌బాబు, అమలాపురం మహ్మద్ ఇస్మాయిల్ అరిఫ్, రాజోలు ముషిని రామకృష్ణారావు, పి.గన్నవరంకు సంబంధించి సంగీత సత్యనారాయణ, రామచంద్రపురంకు సంబంధించి మచవరపు శివనారాయణ ఇందులో పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయం

## ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేస్తున్న డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్


**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే అభివృద్దిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయమని డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జులై మాసంలో సాధారణ/అసాధారణ పద్దతులు ద్వారా ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాధారణ పద్దతిలో ఉద్యోగ విరమణ గావించి 20 మంది సిబ్బందికి రూ.7 కోట్లు, 21 లక్షల, 56వేల, 485 రూపాయలను, అలాగే సాధారణ, స్వచ్ఛంద పదవీ విరమణ గావించిన ముగ్గురితోపాటు, 2018లో సాధారణ



పద్దతిలో ఉద్యోగ విరమణ గావించిన ఒకరికి, సర్వీసులో మృతి చెందిన ఐదుగురికి కలిపి మొత్తం 09 మందికి కలిపి రూ.01 కోటి, 91 లక్షల 86 వేల, 530లు వెరసి మొత్తం 29 మంది రైల్వే సిబ్బందికి 9 కోట్ల, 13 లక్షల, 43 వేల, 015ల బకాయిలను, రైల్వే అభివృద్ధికి తమ విశిష్ట సేవలు అందించినందులకు గాను జ్ఞాపకంగా మెమెంటో జ్ఞాపికలను డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ డిఎఫ్‌ఎం కుందా ప్రదీప్‌బాబు, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లు మాట్లాడుతూ.. గత దశాబ్దం క్రితం వరకు రైల్వేలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్‌ఎంలు బకాయిలను పంపిణీ చేసే వారిని, క్రమేణా ఆ విధానాన్ని స్వస్తి పలకడంతో అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేసేవారన్నారు. రైల్వే వ్యవస్థలో డిఆర్‌ఎం డివిజన్‌కు తండ్రి లాంటి వారిని, ప్రతి కార్మికుడికి డిఆర్‌ఎం చేతుల మీదుగా వారి బకాయిలను స్వీకరించాలనే అభిలాష ఉంటుందని, మీరే పంపిణీ చేయడం సముచితంగా ఉంటుందని డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వివరించగానే, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం, ఆనందంగా అంగీకరించడం విశేషమన్నారు. దశాబ్ద కాలం అనంతరం జులై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్ తన స్వహస్థాలతో సిబ్బందిని బకాయిలను పంపిణీ చేయడం ఆనందదాయకం అన్నారు. ఉద్యోగ విరమణ పత్రాల్లో అక్షర దోషాలు ఉంటే తగిన ఆధారాలతో తమ తమ కార్యాలయంలో సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఓ సెల్వకుమార్, ఏడిఎఫ్‌ఎం రవికుమార్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన మాబూ, రాజేశ్వరిబాయ్, చంద్రశేఖర్, మీనాకుమారి, చెంచురెడ్డి, ఖాదర్‌వలీ, రాజశేఖర్, వినయ్‌కుమార్, సెంథిల్‌కుమార్, ఆదం, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సీటుపై బిఆర్‌ఎస్‌లో ఆడియో లీక్ కలకలం!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లో ఆడియో లీక్ బుధవారం కలకలం సృష్టించింది. జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, నర్మెట జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ లీక్ కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనగామ జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ టికెట్‌ను ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా పల్లారాజేశ్వర్‌రెడ్డి లోకల్ వ్యక్తి కాబట్టి అతనికి సపోర్ట్ చేద్దామని జడ్పీచైర్మన్ వ్యాఖ్యానించడం, పల్లాకు టికెట్ ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇద్దామని, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాన్‌లోకల్ వ్యక్తి కాబట్టి పల్లాకు మద్దతు ఇద్దామని ఫోన్‌కాల్‌లో సంభాషించారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వ్యతిరేకంగా టికెట్ ఇవ్వవద్దని అంటుండగా, మరోవైపు ముత్తిరెడ్డి కుమార్తె బహిరంగంగా తనతండ్రిపై కేసులు పెట్టి భూవివాదం జరుగుతుండగా ప్రస్తుతం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# 18,19తేదీల్లో కరెన్సీ కట్ నోట్స్ ఇ- వేలం


**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు టిటిడికి అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన 31 దేశాలకు చెందిన 24,853 చిరిగిన కరెన్సీ నోట్లను ఈనెల 18,19తేదీల్లో టిటిడి ఈ వేలం వేయనున్నారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబర్‌లోగానీ, ్ఠ ఎడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి సంప్రదించాలి.



# బిజెపికిలోకి జయసుధ

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్‌ఛుగ్

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రముఖ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపిలో చేరారు. బుధవారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ జయసుధకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఉన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ గత యేడదిగా బిజెపి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నానని అన్నారు. క్రైస్తవుల ప్రతినిధిగా తన స్వరం వినిపించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందన్నారు. మతం, కులం పరంగా కాకుండా ప్రజలకు సేవ చేయాలని బిజెపిలో చేరానని జయసుధ తెలిపారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. పార్టీలో చేరే అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. అన్ని వర్గాలకు బిజెపి అండగా ఉంటుందని జయసుధకు అమిత్ షా చెప్పినట్లు తెలుస్తుంది. జయసుధకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకున్నామని, జయసుధ చేరికతో పార్టీ మరింత ఉత్సాహం పెరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కుటుంబ అవినీతి, నియంతృత్వ పాలన పోవాలని, ప్రజస్వామ్య పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిఆర్‌ఎస్ ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బస్తీలలో అభివృద్ధిపై జయసుధకు చిత్తశుద్ధి ఉందన్నారు.



# శ్రీవారి సేవలో క్రికెటర్లు

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని బుధ వారం ఉదయం క్రికెటర్లు విజయశంకర్, శ్రీశాంత్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న వీరికి టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 2024లో పేదలకు, దోపిడీదార్లకు మధ్య యుద్ధం యువగళంలో నారా లోకేష్



**వినుకొండ,ఆగస్టు2,ప్రభాతవార్త:** సైకో జగన్‌కు పేదలంటే కోపం జరగబోయేది పేదలకు, దోపిడి దార్లకు మధ్య యుద్ధం రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, యువగళాధిపతి నారా లోకేష్ అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని స్థూపం సెంటర్‌లో జరిగిన యువగళం పాదయాత్ర బహిరంగ సభలో ఆయన ప్రస ంగించారు. లోకేష్ మాట్లాడుతూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అయితే, దోపిడికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అన్నారు. జగన్ ఇసుకాసురుడుగా మారి ప్రజలు ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీ హయాంలో రూ. 1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ వచ్చాక రూ. 5000 చేశాడు. ఇసుక దోపిడిలో రోజుకు జగన్ ఆదాయం రూ. 3 కోట్లు, నెలకు రూ. 90 కోట్లు, ఏడాదికి రూ. 1080 కోట్లు, ఐదేళ్ళకు రూ. 5400కోట్లు దోపిడి చేశారు. జగన్ ఇసుక మాఫియా తవ్విన గుంతల్లో పడి వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ సైకో జగన్ శాండ్ మాఫియా చేసిన హత్యలే. తెదేపా అధికారంలోకి వచ్చాక వీటిపై చర్యలు తీసుకుంటాం. గోదావరి వరదలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలెస్‌లో పడుకున్నాడు. బాధితుల్ని పరామర్శించి ఆదుకోవడానికి ఆయనకు తీరకలేదు. అదే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వరద వస్తే అధికారుల కంటే ముందే అక్కడే ఉండేవారు.

## సకల హంగులతో కోహెడ మార్కెట్

**వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సకల హంగులతో కోహెడ మార్కెట్ నిర్మాణాన్ని చేపడతామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడినతెలిపారు. వ్యాపారులు, ట్రేడర్లు, రైతులకు అన్ని రకాల వసతులు ఇక్కడ కల్పిస్తా మన్నారు. హైదరాబాద్‌లో బుధవారం సమావేశం నిర్వహించినట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 199 ఎకరాల్లో 403 కోట్ల రూపాయలతో నిర్మిస్తామని చెప్పారు. ఇక్కడ 48.71 ఎకరాల్లో షెడ్ల నిర్మాణం, కమీషన్ ఏజెంట్లకు దుకాణాలు, 16.50 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తామని తెలిపారు. అలాగే 11.76 ఎకరాలలో పండ్ల ఎగుమతులకు ఎక్స్‌పోర్టు జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## దివ్యాంగులకు గృహలక్ష్మిలో 5 శాతం రిజర్వేషన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**తెలంగాణలో దివ్యాంగులకు రాష్ట్ర సర్కార్ తీపి కబురు అందించింది. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ పథకంలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఒక్కో నియోజకవర్గానికి 3 వేల చొప్పున మొత్తం 4 లక్షల మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 3లక్షల రూపాయల ఇచ్చే ప్రక్రియ జరుపుతోంది. ఇందులో ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 10శాతం, బిసి, మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోంది. తాజాగా దివ్యాంగులకు కూడా 5శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన కేటాయించాలని నిర్ణయించింది.

## జంగమ కులస్తులను సంచార జాతుల్లో కలపాలి

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని జంగమ కులస్తులు ప్రస్తుతం ఎంబీసీ గ్రూప్‌లో ఉన్నారని, వారందరిని సంచార జాతుల్లో కలపాలని తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమాజం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విశ్రాంత అదనపు డీసీపీ జె.భద్రేశ్వర్, మఠం యెర్రి స్వామి, కోశాధికారిగా ఓమ్నీ ఆసుపత్రి జీఎం బి.విశ్వనాథంఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో 1600 మంది సభ్యులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర జంగమ సమాజం ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు వి.నాగభూషణంతో కలిసి విశ్వేశ్వరయ్య మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో జంగమ సమాజం వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో ఉన్న వారికి ఉన్నత చదువుల కోసం విదేశాల్లో చదువుకోవడానికి వీలుగా ప్రభుత్వం రుణ సదుపాయాలను కల్పించాలన్నారు.

## జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్**



బుధవారం హైదరాబాద్‌లో పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2ప్రభాతవార్త:** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యను భారతరత్న ఇవ్వాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రామ్‌నగర్ గుండులోని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సంగిశెట్టి జగదీశ్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం ప్రత్యేక మ్యూజియంను ఏర్పాటు చేయాలని, నెక్లెస్‌రోడ్‌లో ఆయన స్మారక మ్యూజియం, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పింగళి వెంకయ్యకు ఎంతో గౌరవం కల్పించిందని గుర్తుచేశారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జిఎన్.కేశవ్,శ్రీరాములు, వచన్‌కుమార్, కర్ణం సురేశ్, నవీన్‌కుమార్, శ్యామల రావు, నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులు సాయం అందక చస్తుంటే కెసిఆర్ చారిత్రక నిర్ణయాలపై సంబురాలు చేసుకోవాలా చిన్న దొర?

**మండిపడ్డ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** వరద బాధితులకు సాయం అందక చస్తుంటే, కెసిఆర్ చారిత్రక నిర్ణయాలపై సంబురాలు చేసుకోవాలా చిన్న దొర అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. వర్షాలకు ఇండ్లు కూలి, వరదల్లో కొట్టుకుపోయి 41 మంది ప్రాణాలు పోతే మీకు సంతోషమా అన్నారు. 10వేల ఎకరాల్లో పంటలు మునిగి అన్నదాత కన్నీరు పెడుతుంటే మీకు సంబురాలు కావాలా అన్నారు. రైతన్నలకు రూ.2వేల కోట్ల నష్టం జరిగితే మీకు సంబురమా అన్నారు. వరద బాధితులకు రూ.10వేలు ఎగ్గొటిని చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. కరెంటు నుంచి రిజిస్ట్రేషన్ల వరకు రేట్లు పెంచి, ప్రజల రక్తం తాగిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. మీ దిక్కుమాలిన నిర్ణయాలకు, దగాకోరు పాలనకు, మోసపూరిత హామీలకు కెసిఆర్‌కు చేయాల్సింది సంబురాలకు కాదు బడిత పూజ అన్నారు.

## పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టండి

### ఇక పత్తిని సాగు చేయవద్దు

### రైతాంగానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని పంట చేలన్నీ వరద ముంపునకు గురియిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో వెంటనే రైతులు సస్య రక్షణ చర్యలు ప్రారంభించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించింది. ఏయే పంటలలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై పంటల వారీగా వివరిస్తూ ఒక నివేదికను విడుదల చేసింది. రాష్ట్రంలో ఇటీవల కాలంలో 20 రోజుల్లో ఏకంగా 567.7 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదైందని, ఇది సాధా రణం కన్నా 56 శాతం ఎక్కువని తెలిపింది. భారీ వర్షాల కారణంగా అన్ని పంటల్లో నిల్వ ఉన్న వరద నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలని, అదే సమయంలో తర్వగా కలుపు నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొంది. పంట విత్తి 20 రోజులు దాటితే భాస్వర సంబంధిత ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులను వాడొద్దని స్పష్టం చేసింది. వరద నీరు బయటకు వెళ్లిన తర్వాత సూచించిన మోతాదులో నత్రజని నేలపైన వేయకుండా మట్టిలో కలిసే ట్టుగా వేయాలని తెలిపింది. ఇక వరి నాట్లను స్వల్పకాలిక రకాలనే విత్తుకో వాలని తేల్చిచెప్పింది. నాట్లు వేసే ముందు ఎకరానికి సరిపడగా నారు మడిలో 800 గ్రాముల గుళికలను చల్లాలని సూచించింది.

వరినారు 40 రోజులు దాటిన తర్వాత నాట్లు వేయ డం వల్ల ప్రయోజనం ఉండని పేర్కొంది. కాగా ఇక పత్తికి అదను దాటి పోయినందున దాన్ని సాగు చేయవద్దని హెచ్చరించింది. పత్తి ఆకులు అధిక వర్షాలకు ఎర్రబారినా జాజు రోగంగా భావించి మెగ్నీషియం సల్ఫేట్‌ను పిచికారీ చేయాల్సిన అవసరంలేదని తేల్చిచెప్పింది. వేరుకుళ్లు తెగులు వ్యాపిస్తే ఆక్సి క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతులకు వ్యవసాయశాఖ సూచించింది.

# వేద ధర్మానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





బుధవారం కాచిగూడలోని తుల్జాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఆగస్టు 2,ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం భారతీయ సనాతన ధర్మాన్ని ఆచార వ్యవహారాలను పాటిస్తూనే వేద ధర్మానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చిరంజీవి బ్రహ్మశ్రీ ఘనాపాఠి కె.అనిరుధ్ శర్మచే శుక్ల యజుర్వేద అఖండ 'కాణ్వశాఖ' ఘనపారాయణ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం కాచిగూడలోని తుల్జాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని వేదపండితులచే ఆశీర్వాదం స్వీకరించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మతో కలిసి ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం తలెత్తుకుని తిరిగేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. సబ్బండ వర్గాలకు చేయూతనిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద బ్రాహ్మణులకు వారి స్వీయ నియంత్రణలో స్వశక్తితో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పథకాలతో జీవించేలా బ్రాహ్మణ పరిషత్‌కు రూ.300కోట్లు నిధులు కేటాయించి పదివేలమందికి లబ్ది చేశారని ఆమె పేర్కొన్నారు. వేదపాఠశాల నిర్వహించేందుకు ప్రతి సంవత్సరం రూ.2.50లక్షల గ్రాంటు అందిస్తుందని, ప్రతి వేదపండితునికి నెలకు రూ.5వేల పెన్షన్ అందిస్తుందన్నారు. దేశంలో 29వ రాష్ట్రం అయిన తెలంగాణ రాష్ట్రంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. 577 జీవో ప్రకారం 5625మంది అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేన్నారు. సంప్రదాయాలు, సంస్కృతికి ఆలయాలే నిలయం అని ధర్మపరిరక్షణకు దేవాలయాలే మూలస్థంభం అని అలాంటి ఆలయాలను గత ప్రభుత్వాలు విస్మరించాయని, ప్రస్తుత ప్రభుత్వం ఆలయాల పునరుద్దరణకు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుందన్నారు. వైదిక ఆగమానుసారంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించాలని వేదపండితులను గౌరవించే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గిరీష్‌కులకర్ణి, ఆర్‌విఎస్‌వి ప్రసాద్, ఘనపాఠీలు ఆర్ఎల్ఎస్ మనోజ్,కుమార్, ప్రతాప్ చంద్ర, సూర్యనారాయణ,శివ, ,శ్రీరామ్, కోఠం రాజ్ సీతారాం ఘనపాఠి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**వీరశైవ లింగాయత్‌లను దేశవ్యాప్తంగా ఓబిసిల్లో చేర్చాలి**

**జంతర్‌మంతర్ ధర్నాలో ఆర్.కృష్ణయ్య డిమాండ్**



బుధవారం న్యూఢిల్లీలోని జంతరమంతర్‌వద్ద ధర్నా చేస్తున్న పొన్నంప్రభాకర్, లింగయ్యయాదవ్, ఆర్.కృష్ణయ్య, మస్తాన్‌రావు, విల్సన్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:**పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి ..చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని..అలాగే వీరశైవ లింగాయత్‌లను దేశవ్యాప్తంగా ఓబిసిల్లో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వీరశైవ లింగాయత్ గౌరవాధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్పల ఆధ్వర్యంలో మహాధర్నా" నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌సిపి ఎంపిలు ఆర్.కృష్ణయ్య,బీద మస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, డిఎంకె రాజ్యసభ సభ్యులు విల్సన్ ,జహీరాబాద్ మాజీ ఎంపి సురేష్ షట్కర్, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, రాపోలు అనంద భాస్కర్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి ,చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జగణనలో కులగణన చేయడం తోపాటు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అలాగే ఏపీ,తెలంగాణలో బిసిలుగా కొనసాగుతున్న లింగా యత్‌లు దేశ వ్యాప్తంగా రాజకీయంగా, సామాజికంగా ,ఆర్థికంగా వెనబడిపో తున్నారన్నారు. అందుకు కారణం కేంద్రస్థాయిలో ఓబిసి జాబితాలో లేనందువల్ల విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ బిసి కమిషన్‌నుంచి నివేదిక అంది రెండేళ్లు అవుతున్నా ఇప్పటివరకు ఓబిసి జాబితాలో చేర్చే ప్రయత్నం చేయలేదన్నారు. కావున కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి లింగాయత్‌లను ఓబిసిల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, లింగాయత్ సెంట్రల్ కమిటీ సభ్యులు అప్ప, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి దినేష్ పాటిల్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## జిఓ నంబర్ 46 ప్రకారమే పోలీసు కొలువుల పోస్టులు భర్తీ చేయాలి

**ప్రత్యర్థి ఉద్యోగార్థులకు పోటీగా మరికొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థుల ఆందోళన**





**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల భర్తీలో జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థుల ఆందోళనకు వ్యతిరేకంగా మరో గ్రూపు ఉద్యోగార్థులు సర్కారుకు అనుకూలంగా ఆందోళన చేబట్టడం సంచలనం రేపింది. జిఓ నంబర్ 46కు వ్యతిరేకంగా రెండు వారాల క్రితం కానిస్టేబుల్ ఉద్యోగార్థులు మొదట డిజిపి కార్యాలయాన్ని ఆ తరువాత సచివాలయాన్ని ముట్టడించడం తెలిసిందే. దీంతో రెండు చోట్ల నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు ఉరకు లు, పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ విషయమై అప్పట్లో ఆందోళన చేసిన కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ఇప్పటికీ తమ పోరాటం వదిలేది లేదని చెబుతుండగా వీరి పోరాటానికి వ్యతిరేకంగా మరో గ్రూపుకు చెందిన కానిస్టేబుల్ ఉద్యోగార్థులు బుధవారం నాడు సర్కారుకు అనుకూలంగా జిఓ నంబర్ 46ను యథాతథంగా కొనసాగించాల ని డిమాండ్ చేస్తూ ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేబట్టారు. ప్రభుత్వానికి అనుకూలంగా జరిగిన ఈ ఆందోళన బందోబస్తు నిమిత్తం వ చ్చిన పోలీసులను కొంతసేపు షాక్‌కు గురిచేసింది. జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని గతంలో కొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ఆందోళన చేయడం ఎంతమాత్రం స రికాదని, ఇందులో వారి స్వార్థం వుందని తాజాగా ఆందోళన చేసిన అభ్యర్థులు వెల్లడించారు. 2018 ప్రకారం కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తే అన్ని జిల్లాలకు చెందిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. 2022లో చేబట్టిన భర్తీలో జిఓ నంబర్ 46ను తీసుకువచ్చిందని, దీనివల్ల 33 జిల్లాల అభ్యర్థులకు న్యాయప రంగా దక్కాల్సిన పోస్టులు లభిస్తాయని ఆందోళన చేబట్టిన అభ్యర్థులు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన కొందరు అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కోరుతున్నారని, వారి డిమాండ్‌లో ఎంతమాత్రం న్యాయం లేదని ఆందోళనకారులు చెప్పారు. జిఓ నంబర్ 46ను సర్కారు రద్దు చేయనుందని వారు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇందులో నిజంలేదని ఆందోళన నిర్వహించిన అభ్యర్థులు తెలిపారు. సర్కారు నిజంగా దీనిని రద్దు చేస్తే అన్ని ప్రాంతాల వారు నష్టపోయే ప్రమాదం వుందని, ఇలా జరిగితే తాము చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు.

## తెలంగాణలో పర్యటించనున్న ఇతర రాష్ట్రాల బిజెపి ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు2:** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ధీటుగా బదులు చెప్పగల సరైన ప్రత్యామ్నాయం తామే అని కమలం పార్టీ నేతలు చెబుతున్నారు. ఈసారి ఇతర రాష్ట్రాలకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలను కమలం పార్టీ అధిష్ఠానం రంగంలోకి దించుతుంది. ఇతర రాష్ట్రాల బిజెపి ఎమ్మెల్యేలు తెలంగాణలో పర్యటించేందుకు వస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు 119 మంది ఎమ్మెల్యేలు వారం రోజుల పాటు పర్యటన చేయనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఈనెల 20వ తేదీ నుంచి పర్యటనలను చేయనున్నారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించడం సాధ్యం కాదు

**కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్**

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్టీ జాబితా నుంచి లంబాడిలను తొల గించడం సాధ్యం కాదని బిజెపి ఎంపి సోయం బాబురావు చట్టాల గురించి తెలుసుకోవాలని కేంద్రమాజీ మంత్రి బలరామ్ నాయక్ హితవు చెప్పారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేసి లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపారని వారిని ఆ జాబితా నుంచి తొలగించాలంటే 21 రాష్ట్రాలనుంచి ప్రతిపాదనలు రావాలని అదే విధంగా అసెంబ్లీలు తీర్మాణం చేయాలని ఆయన గుర్తుచేశారు. సోయం బాబురావు మాటలువిద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. ఎంపిగా సోయం బాబు గిరిజనుల కోసం ఏం చేశారో తెలుపాలని ఆయన సవాల్ చేశారు. కేంద్ర సబ్‌ప్లాన్‌నుంచి నిధులు ఎన్ని ఎస్టీలకు వచ్చాయో తెలపాలని కెసిఆర్‌ను సోయంబాబు రావు ప్రశ్నించగలరా అని బలరామ్ నాయక్ నిలదీశారు. లంబాడీలు కొయకమ్యూనిటి వేరువేరుకాదు.సోయం బాబురావు చట్టాలను ముందుగా తెలుసుకోవాలని ఆయన హితవు చెప్పారు.

## స్థాయీ సంఘంలో ఏడు అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** స్థాయి సంఘం సమావేశంలో ఏడు అంశాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు శాంతిసాయిజెన్ శేఖర్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మద్ మాజీద్ హుస్సేన్, రషీద్ ఫరాజుద్దీన్, రాజ్‌కుమార్, సంగీతయాదవ్, నరేందర్‌యాదవ్, సతీష్ బాబు, రాజ్ జితేంద్రనాథ్, సునిత, మహేశ్వరిలతో పాటు కమిషనర్ రోనాల్ రోస్, ఈవిడిఎం ప్రకాష్‌రెడ్డి, అధికారులు జియాఉద్దీన్, అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరిరావు, సరోజ, జయరాజ్ కెనడీ, గీతా రాధిక, ఉపేందర్‌రెడ్డి, సిపిపి రాజేంద్రప్రసాద్, సిఈ దేవానంద్, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు,రాంబాబు,సురేష్‌కుమార్ జోనల్‌కమిషనర్ వెంకటేష్, రవికిరణ్, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత,వెంకన్నతో పాటు సెక్రటరీ లక్ష్మిలు పాల్గొన్నారు.

- జిహెచ్‌ఎంసి చీఫ్ అకౌంట్స్ ఎగ్జామినర్ మార్చి ఏప్రిల్, మే 2023 మాసాలు ఆదాయం, వ్యయం వివరణకు కమిటీ ఆమోదం.
- జిహెచ్‌ఎంసి ఆరు జోన్ల పరిధిలో గల చెరువులో 1170 సిసి కెమెరాలు రెండు సంవత్సరాలు పాటు ఇన్స్టాలేషన్, టెస్టింగ్, కమిషనింగ్, ఆపరేషన్, మెయినెన్స్ నిర్వహణ 18శాతం, జిఎస్‌టి లేకుండా రూ.3,34,95,600 18శాతంజిఎస్‌టితో రూ.3,75,81,089రూపాయలు చెల్లించేందుకు ఆమోదం.
- మెదక్ రోడ్డు సాయినగర్ నుంచి మెట్టుగాని గూడెం వరకు 18 మీటర్ల రోడ్డు వెడల్పు చేసేందుకు 139 ఆస్తుల సేకరణ ఆమోదం.
- రియాసత్‌నగర్ ఇందిరానగర్‌లో అహ్మద్‌కేఫ్ నుండి కైసర్ కిరణ్ స్టోర్ వరకు12ఫీట్లరోడ్లు వెడల్పుచేసేందుకు 42ఆస్తులసేకరణకు కమిటీ ఆమోదం.
- వివిధ ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్‌లకు, పరికరాలు, సహాయ కార్యదర్శి పరికరాలు, ఆర్టిఫిషియల్ లింబ్స్, ఎల్‌బినగర్, ఖైతరాబాద్, సికింద్రాబాద్, కుకట్‌పల్లి జోన్‌లకు సరఫరా చేసిన అలీమ్ కో సంస్థ 313 లబ్దిదారులకు 1,82,28,654 చెల్లించేందుకు, మిగిలిన జోన్‌లలో 159 మందికి రూ.14,28,879 చెల్లించేందుకు కమిటీ ఆమోదం.
- జూన్‌నెలకు సంబంధించి ఆదాయ, వ్యయం వివరాలు సమర్పించిన అకౌంట్స్ విభాగం
- శేరిలింగపల్లి జోన్ ఖాజాగూడ సర్వేనెంబరు 27/2లో పాత 120 ఫీట్ల లింక్ రోడ్డు ఫుట్‌పాత్ నిర్మాణం, ఫెన్సింగ్, గ్రీనరీ, సైక్లింగ్ ట్రాక్, సైన్ బోర్డు తమ సొంత నిధులతో సోహిని బిల్డర్స్ ఎల్ఎల్‌పిసి ఎస్ఆర్ పద్దతిలో మూడు సంవత్సరాలు నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌తో ఒప్పందం చేసుకునేందుకు అనుమతి.





## ఆర్టీసి ఆస్తులపై కన్నేసి విలీనం

**కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు2 ప్రభాతవార్త:**తెలంగాణలో కెసిఆర్ పాలన ప్రారంభమైన నాటి నుంచి ఆర్టీసి కార్మికులు శ్రమదోపిడికి గురైనారని బస్సు డిపోల సంఖ్య 85కు తగ్గినాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్‌రెడ్డి నిందించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక ఆర్టీసిలో ఒక్క ఉద్యోగాన్ని కూడా నియామకం చేయలేదని ఆరోపించారు. ఆర్టీసిలో కారుణ్యనియామకాలను ఎందుకు కెసిఆర్ ఇన్ని రోజులు నిర్లక్ష్యం చేశారని ఆయన నిలదీశారు. బడ్జెట్‌లో వెయ్యికోట్లు పెట్టి ఆర్టీసికి విడుదల చేయలేదని విమర్శలు చేశారు.ఆర్టీసి కార్మికుల సమ్మె సమయంలో కెసిఆర్ ఇచ్చిన ఏ హామి అమలు కాలేదని ఆయన దుయ్యబట్టారు, 2018లో ఆర్టీసి విలీనం మా మానిఫెస్టోలో వుందని అపుడు విలీనం సాధ్యంకాదని అన్న కెసిఆర్ ఇపుడు ఎన్నికల లబ్దికోసం ఈ నిర్ణయం తీసుకున్నారు అని ఆయన అన్నారు. ఆర్టీసి నష్టాలకు కెసిఆర్ కారణమని శ్రీరంగం సత్యం పిసిసి అధికార ప్రతినిధి దుయ్యబట్టారు.ఆర్టీసి ఆస్తులపై కన్నేసి విలీనం చేశాడని ఆయన ఆరోపించారు. ఇది ఎన్నికల స్టంట్ అన్నారు. మరో అధికార ప్రతినిధి కల్వ సుజాత కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైనది అని ఆరోపంచారు, దళితులకు గిరిజనులకు డబుల్‌బెడ్‌రూమ్‌లలో రిజర్వేషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు, మూడెకరాలు దళితులకు ఇవ్వలేదని దళితబంధులో 10లక్షలు ఇచ్చి మూడు లక్షలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

## ఆర్టీసి కార్మికులు కెసిఆర్ కుట్రకు బలికావొద్దు: రాములు నాయక్

**హైదరబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆర్టీసి పై కెసిఆర్‌ది కపట ప్రేమ, ఆర్టీసి కార్మికులను మరోసారి మోసం చేసేందుకు కెసిఆర్ విలీన ప్రకటన చేశారు, కెసిఆర్ కుట్రలకు బలికావొద్దని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత రాములు నాయక్ హితవు చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు తనకు వ్యతిరేకంగా వున్నారని హడావిడిగా ప్రకటన చేశారని ఆయన అభివర్ణించారు. గతంలో ఆర్టీసి విలీనం చేయడం సాధ్యం కాదని కెసిఆర్‌చెప్పారని, విలీనండిమాండ్ అసంబద్ధమైనదని అన్నారని ఇపుడు ఎన్నికల కోసం యు టర్న్ తీసుకున్నారని ఆయన విమర్శలు చేశారు. ఇదే నిర్ణయంముందే తీసుకొని ఉంటే ఆర్టీసి సమ్మెకాలంలో 38మంది కార్మికులు చనిపోయేవారు కాదని ఆవేదనచెందారు. కెసిఆర్ విలీనం ప్రకటన విని కార్మికులుపాలాభిషేకం చేయలేదు,స్థానిక ఎమ్మెల్యేలు హడావిడి చేశారు. సబ్‌కమిటీలో కార్మికులకుఎందుకు స్థానంకలిపించలేదు. డీజిల్‌పై రాష్ట్రప్రభుత్వం వేసే పన్ను ఎందుకు ఎత్తి వేయడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసి విలీనం 2018 కాంగ్రెస్ మెనిఫెస్టోలో వుంది అది మా పేటెంటే అని ఆయన అన్నారు.

## స్కూటీని ఢీకొట్టిన స్కూల్ బస్సు కుమార్తె మృతి, తండ్రికి గాయాలు

**హైదరాబాద్ (నిజాంపేట), ఆగస్టు 2 ప్రభాతవార్త :**అతివేగంతో వచ్చిన స్కూల్ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో తండ్రికి గాయాలవగా కుమార్తె అక్క డికక్కడే మృతిచెందిందిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లిలోని ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట,ప్రణీత్ అంటిల్లా వద్దఉండే కిషార్ కుమార్తె దీక్షిత(8) ఢిల్లీపబ్లిక్ స్కూల్లో మూడవ తరగతి చదువుతోంది. రోజులాగే కిషోర్ తన యాక్టివా స్కూటీపై కుమార్తెను స్కూల్లో దింపడానికి బయలుదేరాడు. మార్గమధ్యం లో రెడ్డిల్యాబ్స్ కంపెనీ వద్ద రోడ్డుక్రాస్ చేస్తుండగా అతివేగంతో దూసుకు వచ్చిన ఢిల్లీపబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సు వారి స్కూటీని వెనుకాల నుండి ఢీకొట్టింది. ఈప్రమా దంలో వెనుకాల కూర్చున్న దీక్షిత ఎగిరి కిందపడ డంతో బస్సువెనుకాల చక్రాలు చిన్నా రిపై నుండి దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతిచెందగా మరోవైపు పడి పోయిన కిషోర్ చేయివిరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు కిషోర్ చికి త్సకోసం స్థానిక వైద్యశా లకు తరలించగా మృతిచెందిన చిన్నారిని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించి బస్సుడ్రైవర్ రహీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## కోళ్లను మింగిన కొండచిలువ

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ఓ పెద్ద కొండచిలువ బుధవారం హాల్‌చల్ చేసింది. స్థానిక చికెన్‌సెంటర్ యజమాని ఇర్ఫాన్ ఉదయం 7గంటల సమయంలో తన దుకాణాన్ని తెరవగానే, ఇది ప్రత్యక్షమవడంతో కంగారు పడిపోయాడు. అది అప్పటికే రెండు కోళ్ళను మింగి ఎటూ కదలలేని స్థితిలో ఉన్నది. సుమారు పదడుగులున్న ఈ పైథాన్ చూడటానికి చాలా భయంకరంగా ఉన్నది. యజమాని ఇర్ఫాన్ ఈ విషయాన్ని సంబంధిత అటవీశాఖాధికారులకు తెలయజేయడంతో, వారక్కడికి చేరుకున్నారు. మింగిన కోళ్ళను రెంటినీ కక్కించి, సమీప అటవీప్రాంతంలో ఆ కొండచిలుకను వదలిపెట్టారు. దీన్ని చూడటానికి జనం ఎగబడ్డారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

## కల్లుగీత సొసైటీలకు 30శాతం వైన్‌షాపులను కేటాయించాలి

**తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలకు 30శాతం వైన్‌షాపు లైసెన్సులను కేటాయించాలని, అందుకు తగిన జీవోను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్‌చేశారు. చిక్కడపల్లిలోని కమిటీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టెవిజయకుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డమీది విజయకు మార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలగౌని వెంకటేశ్‌గౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా నిర్వహిం చిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు కెటిఆర్, వి.శ్రీనివాస్‌గౌడ్‌లు ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత సొసైటీలకు లైసెన్సులు, బార్లు, వైన్స్ షాపులలో 30శాతం కోటా కేటాయించాలని కోరారు. తక్షణమే 2023-25 వైన్‌షాపు టెండర్లలో ఈ హామీని అమలు చేయాలని, వీరితోపాటు ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 10శాతం, ఆరెకటికలకు 5శాతం వైన్స్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్ల ప్రక్రియలో కల్లుగీత సొసైటీలకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, రానున్న ఎన్నికల్లో గౌడ్‌ల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు.

# సెట్స్‌లో మృణాల్ ఠాకూర్ బర్త్‌డే సెలబ్రేషన్స్

గీత గోవిందం వంటి బ్లాక్‌బస్టర్ సినిమాను అందించిన విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే.. విజయ్ దేవరకొండ హీరోగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా పరశురామ్ తెరకెక్కిస్తున్న మూవీని దిల్‌రాజు నిర్మిస్తున్నారు.. విజయ్ దేవరకొండ (‘విడి13) పదమూడో చిత్రంగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో (ఎస్‌విసి 54) 54వ చిత్రంగా ఈ ప్రాజెక్టు తెరకెక్కుతోంది... ఈ మధ్యే మూవీని అధికారికంగా పూజా కార్యక్రమా



లతో లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే.. దిల్‌రాజు, శిరీష్ వంటి వారు ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై నిర్మిస్తుండగా, వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాతోనే దిల్‌రాజు, శిరీష్‌లో వాసు వర్మచేతులు కలిపారు.. ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.. రీసెంట్‌గా సినిమా టీం అంతా కలిసి లొకేషన్స్ వేటను పూర్తిచేశారు.న సినిమా లొకేషన్ల రెక్కీ పూర్తయిన సంగతిని మేకర్స్ ప్రకటించి, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందని అప్‌డేట్ ఇచ్చారు.. మొత్తానికి ఇపుడు షూటింగ్ మాత్రం శరవేగంగా జరుగుతోంది.. మృణాల్‌ఠాకూర్ ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు.. సీతారామం సినిమాలో సీత పాత్రలో నటించి మెప్పించారు.. ఇపుడు విజయ్ దేవరకొండ హీరోగా వస్తున్న ఈసినిమాలో నటిస్తున్నారు. తాజాగా మృణాల్‌ఠాకూర్ పుట్టిన రోజు సందర్భంగా ఆమె బర్త్‌డేను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు.. సెట్‌లోఆమె చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఫొటోలకు ఫోజులు ఇచ్చారను. ఆ ఫొటోల్లో మృణాల్‌ఠాకూర్ నవ్వులు చిందిస్తూ ఉన్నారు.. విజయ్ దేవరకొండ లుక్స్ సరికొత్తగా ఉన్నాయి..

# పెళ్లి ప్రచారంపై తరుణ్ క్లారిటీ



టాలీవుడ్‌లో బాలనటుడిగా సినీరంగ ప్రవేశం చేసిన తరుణ్ లవర్ బాయ్ ఇమేజ్‌తో తెలుగులో అనేక సినిమాలు చేశారు. తరుణ్ కొన్నా ళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలి సిందే.. అయితే తరుణ్ అవివాహితుడు కావటంతో ఎప్పటికపుడు ఆయన వివాహం త్వరలో జరగబో తోందని టాక్‌వస్తోంది.. ఇపుడు కూడ తరుణ్ వివాహం ఫిక్సయింది.. అంటూ సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు.. ఈ ప్రచారం గురించి ఆయన మాట్లాడుతూ, ఈ ప్రచారం నిజం కాదు అని తేల్చి చెప్పారు.. నిజంగా తాను ఏదైనా శుభవార్త చెప్పాలనకుంటే నిరభ్యంతరగా సోషల్ మీడియా వేదికగా లేదా మీడియా ముఖంగా ఆ విషయం చెబుతానని, తనపెళ్లి విషయంలో ఈ పుకార్లు ఎందు కు పుట్టు కొస్తున్నాయో తెలియటం లేదని అన్నారు.

# చక్కటి కుటుంబ కథా చిత్రం ‘కృష్ణగాడు అంటే ఒక రేంజ్’

దిష్వి తిమ్మరాజు, విస్మయశ్రీ హీరోహీరోయిడ్లుగా రూపొందిన చిత్రంకృష్ణగాడు అంటే ఒక రేంజ్ శ్రీతేజ్ ప్రొడక్షన్స్ ప్రై.లి. బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎస్‌కె శ్రీలత పెట్లా రఘురామ్ మూర్తి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు..రాజేష్ దొండపాటి తెరకెక్కించిన ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ పొందింది.. ఆగస్టు 4న ఈ లవ్ అండ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌ను గ్రాండ్ లెవల్‌లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, టిఎఫ్‌సిసి



సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, బెక్కం వేణుగోపాల్, రైటర్ ప్రసన్నకుమార్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈచిత్రంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చక్కటి కుటుంబ కథా చిత్రంగా సినిమాను విజయవంతంగా పూర్తిచేసిన టీంకు శుభాకాంక్షలు అని అన్నారు.. టిఎఫ్‌సిసి సెక్రటరీ నిర్మాత కెఎల్ దామోదర్‌ప్రసాద్ మాట్లాడుతూ, కంటెంట్‌ఉంటే సినిమాలు ఆడుతాయని, కంటెంట్‌ను మాత్రమే కాకుండా కాస్ట్ ఫెయిల్యూర్ కాకుండాచూసుకోవాలని అన్నారు. అవి రెండూ ఉంటే సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. కార్యక్రమంలో బెక్కం వేణుగోపాల్, నిర్మాత పెట్లా రఘురామ్ మూర్తి, దర్శకుడు రాజేష్ దొండపాటి, రిష్మి తిమ్మరాజు, విస్మయశ్రీ, లిరిక్ రైటర్ వరికుప్పల యాదగిరి, రైటర్ ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడారు.

# ‘తిరగబడరసామీ’ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్

యంగ్ అండ్ ప్రామిసంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మాల్వీ మల్హోత్రా చోప్రా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది.. హీరో,హీరోయిన్, రాజారవీంద్రపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. ఈసంద



ర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, ఈచిత్రంమంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్ అన్నారు. రవికుమార్ చౌదరిగారి గత సినిమాల్లోనే యాక్షన్ కామెడీ రొమాన్స్ ఎక్కడా తగ్గకుండా ఉంటాయన్నారు.. ఇవాళ రేపటితో షూటింగ్ పూర్తవుతుందని, పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడ చివరి దశలో ఉన్నాయన్నారు. అతి త్వరలో సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోందన్నారు.. ఈ నెలాఖరు లేదా వచ్చే నెలలో ఈసినిమాను ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఎఎస్ రవికుమార్, నిర్మాత మల్కాపురం శివకుమార్, మాల్వీమల్హోత్రా మాట్లాడారు.



# ‘జైలర్’ట్రైలర్‌ను రిలీజ్ చేసిన నాగచైతన్య

సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ తొలిసారి కలిసి చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు జైలర్.. కోసంప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్నఈచిత్రంలో రజనీకాంత్ టైటిల్ రోల్‌లో కన్పించనున్నారు. ఈచిత్రాన్ని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. కావాలయ్యా, హుకుం పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న జైలర్ థియేట్రికల్ ట్రైలర్‌న యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య లాంచ్ చేశారు.. రజనీ కాంత్ పవర్‌ఫుల్ ప్రెజెన్స్, పెర్ఫామెన్స్,స్వాగ్ అద్భుతంగాఉంది.. రజనీ తనదైన మార్క్‌తో కట్టి పడేశారు. ఆసక్తికరమైన కథాంశంతో ఆకట్టుకునే విజువల్స్‌తో ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్‌ను అందిస్తూ మెస్మరైజ్ చేసి క్యూరియాసిటీని పెంచింది ట్రైలర్. ఈచిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది... ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. ఈసినిమా తెలుగు వెర్షన్‌ను విడుదలచేస్తోంది.




# ‘భోళాశంకర్’ ఫుల్ ప్యాకేజ్ మాస్ ఎంటర్‌టైనర్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్‌మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తునన ఈచిత్రంలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తోంది.. చిరంజీవి సోదరిగా కీర్తిసురేష్ నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. భోళాశంకర్ ఆగస్టు 11న విడుదల కానున్న నేపథ్యంలోచిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన



డడ్లీ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే ..దర్శకుడు మోహర్ రమేష్, నేను పదేళ్లుగా మంచి స్నేహితులం.. లాక్‌డౌన్ పిరియడ్‌లోఓ రోజు కాల్‌చేసి కలిసి ఒక ప్రాజెక్టు చేస్తున్నామని అన్నారు.. హీరో ఎవరని అడిగాను.. గెస్‌చేయమని చెప్పారు.. మెగాస్టార్ చిరంజీవిగారు అని ఆయనే రివీల్ చేశారు. నాకు చాలా షాక్ సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే ముంబై నుంచి వచ్చి మిగతా వాటి గురించి చర్చించాం.. అలా ఈ జర్నీ మొదలైంది.. చిరంజీవిగారి గురించి ఒక్క మాటలోచెప్పాలంటే ఆయన ఎన్‌సైక్లోపీడియా.. పర్ఫుక్షనిస్ట్ ..ఆల్ ఇన్‌వన్ ప్యాకేజ్ ఆయన పంక్చువాలిటీని ఎవరూ మ్యాచ్ చేయలేరు.. ఏడు గంటల షాట్ అని చెబితే మేకప్‌తో సరిగ్గా ఏడుగంటలకు కెమెరా ముందు ఉంటారు.. క్యార్‌వాన్‌లో కూడ వెళ్లరు. నేరుగా సెట్స్‌లోకి వస్తారు. ఇది మెగాస్టార్ స్టైల్‌లోఉంటుంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ సినిమాకు కావాల్సిన ప్రతిది ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు. చాలాగ్రాండ్‌గా నిర్మించారు.. కలకత్తా ,స్విట్జర్లాండ్‌లో కూడ చిత్రీకరణ జరిపాం. యాక్షన్ సాంగ్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. ఇది ఫుల్ ప్యాకేజ్ ఆఫ్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. మెగాస్టార్ చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్ లాంటి స్టార్స్‌తో వర్క్‌చేయటం చాలా ఐతోషంగా ఉంద న్నారు.. మెగాస్టార్ నుంచి ప్రతిరోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకున్నానని, ఆయనది గొప్ప ప్రయాణం అన్నారు.. ఆ ప్రయాణంలో ఎన్నో విషయాలు పంచుకున్నారని అన్నారు.

# ప్రతిక్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది: జేడీ చక్రవర్తి



జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబీషన్ రమ్య, కమల్ కామరాజ్ తదితరులు ముఖ్యపాత్రలో నటించిన ‘దయా’ వెబ్‌సిరీస్ ఈనెల 4న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మిస్నుత్న ఈ వెబ్‌సిరీస్‌ను దర్శకుడు పవన్ సాదినేని తెరకెక్కించారు.. ఈ వెబ్‌సిరీస్‌లో నటించిన జేడీ చక్రవర్తి మీడియాతో మాట్లాడారు. కంటెంట్ ఈజ్ ప్రిన్స్, డైరెక్టర్ ఈజ్ కింగ్ అనే నమ్మేవాడిని నేను. దయా అనే కథను దర్శకుడు చెప్పిన విధానం ఆకట్టుకుంది.. అందుకే ఈ వెబ్ సిరీస్‌లో నటించేందుకు అంగీకరించాను.. కథ మనకున్న స్థలం లాటిదైతే, అందులో అందమైన ఇల్లు కట్టడం డైరెక్షన్ లాంటిది.. సినిమా అనే సౌధాన్ని అందంగా దర్శకుడి ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది.. ఇందులో ప్రతి క్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది.. నటీనటులకు గుర్తింపు తెచ్చే పాత్రలు ఇందు లో ఉంటాయి.. నా మొదటి సినిమా శివతోనే నేను జేడీ అయిపోయా.. అలాగే బాహుబలిలోసత్యరాజ్‌ను కట్టప్పగానే గుర్తుంచుకుంటాం.. ఇలా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ ఉన్న వెబ్‌సిరీస్ దయా లొకేషన్స్ క్యారె క్టర్స్, స్క్రిప్ట్ అన్నీబాగా కుదిరిన సిరీస్ ఇది.. ఇందులో నేను వ్యాన్‌డ్రైవర్ ను.. చేపలను ఒక ఊరి నుంచి మరోఊరికి తీసుకెళ్లటం నా పని.. దయా వరల్డ్‌ను ప్రారంభం నుంచి 10,12 నిముషాల పాటు ఎస్టాబ్లిష్ చేస్తూ వచ్చాడు..ఆ ఫ్రీజర్, వ్యాన్‌డ్రైవర్‌కు ఒకరోజు అమ్మాయి శవం కన్పిస్తుంది.. పోలీసులకు చెపే ్పంత ధైర్యం అతనిలో ఉండదు.. ఈభయంలో ఉండగానే ఇంకో శవం దొరుకుతుది.. సాదాసీదాగా జీవితం గడిపే ఆ డ్రైవర్ జీవితాన్ని ఈఘటనలు ములుపు తిప్పుతాయి.. ఆ ఎమోషన్స్‌అన్నీ దయాలోచూస్తారు. బాలీవుడ్ నాకు పొరుగిల్లు లాంటిది. అందుకే కొంతకాలం అటువైపు వెళ్లి వచ్చా.. అయితే నా బలం తెలుగు చిత్ర పరిశ్రమ. అందుకే మళ్లీ ఇక్కడ ప్రాజెక్టులు చేస్తున్నా.. ఇండస్ట్రీలో డిమాండ్ అండ్ సప్లై గురించి మీకు తెలుసు. నా కోసం విపరీతంగా ఆఫర్స్‌వస్తున్నాయి.. నేను చేయటం లేదని చెప్పటం అబద్ధమే అవుతుంది.. కానీ కొన్ని క్యారెక్టర్స్ నాకు నచ్చక వదిలేస్తున్నవీ ఉన్నాయి..

# ఐశ్వర్యరాజేష్ ‘డియర్’ షూటింగ్ కంప్లీట్

జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్, ప్రధాన పాత్రల్లో ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ‘డియర్’ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది... పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా పూర్తవుతు న్నాయి..డియర్ ప్రాజెక్టుకి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరిగాయి.. దానికి కారణం మ్యూజికల్ కింగ్ జివి ప్రకాష్ కుమార్, అద్భుతమైన నటి ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలిసి నటించటం.. నట్ మెగ్ ప్రొడక్షన్స్ పతాకంపై వరుణ్ తిరిపురేణి, అభిషేక్ రామ్‌శెట్టి, పృధ్వీరాజ్



నిర్మిస్తున్న ఈచిత్రానికి విమర్శకుల ప్రశంసలు అందుకున్న సేతమ్ అయిరమ్ పోన్ ఫేం అనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు.. అద్భుతమైన స్క్రిప్టును రూపొందించటంలలో ఆనంద్ రవి చంద్రన్ దర్శకత్వ ప్రావీణ్యం, మంచి ఎగ్జిక్యూషన్ పంట్ల నిర్మాతలు సంతోషంగా ఉన్నారు.. ప్రీపొ డక్షన్ దశలోనే అనుకున్న ప్రకారం కేవలం 35రోజుల్లోనే సినిమా షూటింగ్ పూర్తయింది. డియర్ చిత్రాన్ని చెన్నై, ఇడుక్కి, కూనూర్ తదితర ప్రాంతాల్లో చిత్రీకరించారు.. ఈచిత్రం ఆడియో ట్రైలర్, ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ విడుదలైన త్వరలోనే అఫీషియల్‌గా అనౌన్స్‌మెంట్ చేస్తారు. ఈచిత్రంలో జివి ప్రకాష్‌కుమార్, ఐశ్వర్యరాజేష్‌తోపాటు కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి తదితరులు నటిస్తున్నారు.

# ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్...

నితిన్ హీరోగా వక్కంతం వంశీ డైరెక్షన్, హరీస్ జైరాజ్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్..డేంజర్ పిల్ల లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. అరె బ్లాక్ అండ వైట్ సీతాకోక చిలుకనా... చీకట్లో తిరగని తళుకున ఒక ముళ్లు కూడ లేనే లేని రోజా పువ్వా.. అవి మనసుకి నచ్చిన అమ్మాయి గురించి రెచ్చిపోయి పాట పాడేస్తున్నారు.. మన హీరో నితిన్, ఇంతకీ అంతలా ఆయన మనసుని దోచుకున్న అమ్మాయి ఎవరో తెలుసా... శ్రీలీల ఓ వైపు ప్రేయసి అందాన్ని పొగుడుతూనే డేంజర్ పిల్ల అని కూడ స్వీటుగా తిడుతున్నాడు మరి.. అసలు వీరిమధ్య అసలు వ్యవహారం తెలుసుకోవాలంటే ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్ సినిమా చూడాల్సిందే అంటున్నారు. డైరెక్టర్ వక్కంతం వంశీ,నిర్మాతలు సుధాకర్‌రెడ్కిడ, నికితారెడ్డి. టాలెంటెడ్ యాక్టర్



నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న అవుట్‌అండ అవుట్ ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్.. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఇప్పటికే 60శాతానికి పైగాచిత్రీకరణ పూర్తయ్యింది.. బుధవారం ఈసినిమా నుంచిడేంజర్ పిల్ల అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని కచ్చితంగాఆయన అభిమానులనే కాదు.. ప్రేక్షకులను కూడ నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు.. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్టుతో కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లోతెరకెక్కుతోంది.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియన్స్‌నిస్తూ నవ్విస్తూనే. సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుంది.. అని డైరెక్టర్ వక్క ంతం వంశీ అన్నారు. శ్రేష్ట్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.. సకల పోషకాల మిళిత మైన ఈ పాలు పసిపిల్లల్ని బాలారిష్టాల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే కొంతమంది తల్లులు ఉద్యోగం, ఇతర కారణాల రీత్యా చంటి పిల్లలకు పాలివ్వడం కొన్ని నెలల్లోనే ఆపేసి డబ్బా పాలను ఆశ్రయి స్తుంటారు. ఇది ఆరోగ్యపరంగా అటు బిడ్డకు, ఇటు తల్లికి మంచిది కాదు. అందుకే బిడ్డకు తల్లిపాల ఆవశ్యకత గురించి మహిళల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి. ఈ క్రమంలో తల్లిపాల వల్ల పిల్లలకు, పాలివ్వడం వల్ల తల్లికి కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

**బిడ్డకు కలిగే ప్రయోజనాలివే..** ఎంతో తాజాగా... ఏ వయసు వారైనా సరే.. ఆహార పదార్థాలు ఎంత తాజాగా తీసుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటారు. ఇది పసిపిల్లలకూ వర్తిస్తుంది. తల్లిపాలు బిడ్డకు ఎప్పటికప్పుడు తాజాగా, వారికి కావాల్సిన ఉష్ణోగ్రత వద్ద లభిస్తాయి. అంతేకాదు. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు.

**జీర్ణవ్యవస్థ పదిలం ....** బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగైదు రోజుల వరకూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను ముర్రు పాలు అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కలగకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాబట్టి పాపాయికి ఈ పాలు పట్టించడం వారి ఆరోగ్యానికి, ఎదుగుదలకు చాలా అవసరం.

**అపార తెలివితేటలు...** తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గాపనిచేస్తుందని అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. కాబట్టి పిల్లలు బాగా చదవాలన్నా భవిష్యత్తులో అభివృద్ధి సాధించాలన్నా పుట్టిన పాపాయికి కొన్ని నెలల తల్లిపాలను అందించడం తప్పనిసరి.

**పోషకాల ఖజానా....** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు, కార్బొహైడేట్లు.. వంటి ఎన్నో పోషకాలతో పాలు పాపాయి శరీరానికి అవసరమైన కొవ్వులు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడతాయి. అలాగే తల్లిపాలు సులభంగా జీర్ణమవడంతో పిల్లలకు మలబద్ధకం, జీర్ణసంబంధిత సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్త పడచ్చు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా..



**వయసుకు తగ్గ బరువు...** ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడ డంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కేవలం ఇప్పుడే కాదు. పెద్దయ్యాక కూడా అధిక బరువు స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా కాపాడతాయి.

**ఆర్నెళ్ల తర్వాత కూడా...** బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. ఆరు నెలలు దాటిన తర్వాత చాలామందిపిల్లలకు ఘనాహారం ఇస్తుంటారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతోపాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**దృఢమయ్యే అనుబంధం..** తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లీబిడ్డలిద్దరి మధ్య ఉండే బంధం మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. నిపుణులు. పిల్లలు తల్లిపాలు తాగుతున్న క్రమంలో తల్లిప్రేమ, ఆప్యాయతను చవిచూస్తారు. అలాగే తల్లిఒడిని మించిన సురక్షితమైన ప్రదేశం మరెక్కడా లేదనే భావన వారిలో కలుగుతుంది. ఈ భావాలన్నీ పిల్లలకు తల్లిపై, తల్లికి పిల్లలపై ఉండే ప్రేమను మరింతగా పెంచి వారిద్దరి మధ్య బంధాన్ని పటిష్ఠం చేస్తాయి.

**ప్రయోజానాలు మరెన్నో...** తల్లిపాలు తాగడం వల్ల క్యాన్సర్లు, గుండె సంబంధిత సమస్యల ముప్పు చాలావరకు తగ్గుతుందనేది నిపుణుల అభిప్రాయం. . తల్లిపాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచడంలోకీలక పాత్ర పోషిస్తాయి. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల శరీరంపై అన్ని రకాల వ్యాక్సిన్లు బాగా జీవిచేస్తాయని కొద్ది పరిశోధనల్లో వెల్లడైంది. తల్లిపాలు తాగిన పిల్లలకు పెరిగి పెద్దయ్యాక మధుమేహం బారిన పడే ముప్పు తక్కువేనంటున్నారు కొన్ని అధ్యయనాలు.

**తల్లికీ ఎంతో మంచిది....** తల్లిపాలు తాగడం వల్ల పాపాయికే కాదు. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అమేటంటే...

- బిడ్డ రొమ్ము పుట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలువడి. ఆక్సిటోసిస్ హార్మోన్ విడుదలవుతుంది ఆది పాలు పడడానికి కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికి దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది ఎందుకంటే మాతృ మరణాల్లో చాలావరకు రక్తస్రావం అగకపోవడమే ప్రధాన కారణం.
- కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి.
- బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగెన్సీలో పెరిగిన బరువును సైతం సులభంగా తగ్గచ్చు. అదెలాగంటే పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు.
- పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడే అవకాశం చాలావరకు తగ్గుతుంది.
- పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికీ, భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.
- బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది.
- బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్/ గర్భాశయ కేన్సర్ ముప్పు తక్కువని, గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ❑



# మిస్ టీన్ విజేతగా యశస్విని

ఎలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి చెందిన పండూరి యశస్విని మిస్ టీఎన్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ సాధించింది.

స్టార్ ఆంధ్రప్రదేశ్ 2023 ఫ్యాషన్ షో గ్రాండ్ ఫినాలేకు రెండు విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా 68 మంది మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. వీరిలో ఫైనల్‌కు చేరిన వారి మధ్య ఉత్సాహభరితంగా సాగిన పోటీలో స్టార్ ఆంధ్రప్రదేశ్ విభాగంలో యశస్విని విజేతగా నిలిచింది. ముఖ్య అతిథులుగా బిగ్‌బాస్ ఫేమ్ అనిల్ రాథోడ్, న్యాయ నిర్ణేతగా మిస్టర్ ఒలింసియా అరుణ్‌పాల్, మిస్ ఇండియా 2022 సంతోషిని హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. స్టార్ ఆంధ్రప్రదేశ్ సీజన్ పోటీల్లో 5వేల మంది అడిషన్స్‌లో పాల్గొన్నారు. వీరిలో 68 మంది మాత్రమే ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తన కుమార్తె విజయంపై యశస్విని తండ్రి పండూరి గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. ❑

# అందమైన నల్లపూసలకీ బిళ్లల కళ

పక్కబిళ్లతో వచ్చిన మంగళసూత్రాల చెయిన్లపై మన ఆడాళ్లు ఎంతలా మనసు పారేసుకున్నారో కదా! హిట్టయిన ఈ ట్రెండ్‌తో మరోసారి మగువల మనసు దోచుకోవాలనుకున్నారు తయారీదారులు. అందుకే నల్లపూసలతో జత చేసేశారిలా.. ఈ జోడి మీకెలా తోచింది మరి.















# సౌందర్యానికి చిట్కాలు

అందంగా కనిపించాలని.. దొరికిన సౌందర్య ఉత్పత్తులన్నీ వాడటం వల్ల వాటిలోని రసాయనాలు హాని చేసే ప్రమాదం ఉంది. బదులుగా ఇంటి చిట్కాలను పాటిస్తే అందమూ ఆరోగ్యమూ మీ సొంతమవుతాయి.



- పాల మీగడలో రెండు చుక్కల నిమ్మ రసం కలిపి స్నానానికి వెళ్లే ముందు రాసుకోవాలి. కాసేపయ్యాక కాస్త పెసర పిండిలో గులాబీ నీళ్లు కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టుకుని స్నానం చేస్తే.. మచ్చలు, మొటిమలు వంటివి తగ్గి ముఖం కాంతులీనుతుంది.
- కీరదోస, నిమ్మరసాన్ని సమపాళ్లలో తీసుకుని చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ముఖానికి రాసుకుని పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసు కోవాలి. ఇలా రోజూ చేస్తుంటే క్రమంగా చర్మఛాయ మెరుగుపడుతుంది.
- రెండు చెంచాల నిమ్మరసంలో చెంచా తీనె, గుడ్డులోని తెల్లసొన వేసి బాగా గిలకొట్టాలి. దీన్ని ముఖం, మెడ, చేతులకు రాసుకుంటే.. నలుపు తగ్గ తుంది. చర్మం బిగుతుగా మారుతుంది.
- చుండ్రు ఇబ్బంది పెడుతున్నప్పుడు నిమ్మరసంలో రెండు చుక్కల ఆలివ్ నూనె కలిపి తలకు పట్టించి మర్దన చేయాలి. ఆపై ఆవిరి పట్టి గాఢత తక్కుగా ఉండే షాంపూతో తలస్నాం చేస్తే సరి. వెంట్రుకలు నిగనిగలాడతాయి. సమస్య దూరమవుతుంది. ❑

**చెలి చిట్కా**

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# కోకోనట్ ఖీర్



కావలసినవి : చిక్కటి పాలు-2 కప్పులు (కాచి, చల్లార్చుకోవాలి) కొబ్బరి బొండాం మీగడ-అరక కప్పు( ఇందులో కాచి చల్లార్చిన పాలలొంచి పావు కప్పు పాలు కలిపి, మిక్సీ పట్టుకోవాలి) కొబ్బరు కోరు - 1 కప్పు, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు, పంచదార - పావు కప్పు. ఏలకులపొడి- పావు కప్పు, ఏలకులపొడి - టీ స్పూన్, ఫుడ్‌కలర్ -కొద్దిగా (అభిరుచిని బట్టి), జీడిపప్పు ముక్కలు, పిస్తా ముక్కలు, కిస్మిస్-గార్నిష్‌కి సరిపడా (అభిరుచిని బట్టి, నచ్చినవి మరిన్ని కలుపుకోవచ్చు. అయితే అన్నిటినీ నేతిలో దోరగా వేయించుకోవాలి)

**తయారీ విధానం :** ముందుగా నేతిలో కొబ్బరి కోరు వేసుకుని గరిటెతో దోరగా వేయించుకుని.. అందులో పంచదార వేసుకుని తిప్పుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగిన అనంతరం పాలు, కొబ్బరి మీగడ మిశ్రమం వేసుకుని దగ్గరపడేవరకూ తిప్పుతూ ఉండాలి. అభిరుచిని బట్టి ఫుడ్ కలర్ వేసుకుని, ఒకసారి కలిపి, చివరిగా ఏలకుల పొడి నేతిలో వేయించి పెట్టుకున్న డ్రైఫ్రూట్స్ ముక్కలు వేసుకుని బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసుకుని వేడి వేడిగా ఉన్నప్పుడే నచ్చిన విధంగా సర్వ్ చేసుకోవచ్చు. ❑

# కౌన్సెలింగ్ చేయించడం మంచిది

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తోంది. పదవ తరగతిలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. అయితే ఇప్పుడు యే కాలేజీ నచ్చలేదని మొండికి వేస్తున్నది. మా మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో అయితేనే చదువుతానని పట్టుపడుతున్నది. ఇక్కడే చదివి ఐఐటిలో సీటు తెచ్చుకుంటానని చెపుతున్నది. బలవంతంగా బయట చదివించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదరిస్తోంది. మా అమ్మాయి ఆరునుంచి పదవతరగతి వరకు ప్రభుత్వం నిర్వహించే ఆదర్శ పాఠశాలలో చదివింది పదవతరగతిలో జిల్లాలో మొదటి స్థానం తెచ్చుకున్నది. దీనితో జిల్లా కలెక్టరు కూడ ప్రభుత్వం తరపున 50 వేలు బహుమతిగా ఇచ్చారు. ఇంకా చాల సంస్థలు సన్మానం చేశారు. దీంతో రాష్ట్ర స్థాయిలో పేరున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాము. అయితే వారం రోజులు కూడ అక్కడ ఉండలేక తిరిగి వచ్చేసింది. పోనీలే అనుకుని మాకు దగ్గరలోని పట్టణంలోఉన్న పేరున్న విద్యాసంస్థలో చేర్పించాము. అక్కడి నుంచి రెండో రోజే వచ్చేసింది. ఎంత బ్రతిమిలాడినా అక్కడ చదవనని మొండికేసింది. కారణం అడిగితే ఆ కాలేజీలో లెక్చరరు సరిగా పాఠాలు చెప్పరని చెప్పింది. అలాగే హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎవరి లోకంలో వారు ఉన్నారని, తాను వారితో కలిసి ఉండలేనని చెప్పింది. తరువాత మరొక ప్రైవేటు జూనియర్ కళాశాలలో చేర్పిస్తే మూడు రోజులకే ఇంటికి వచ్చేసింది. ఇంటి నుంచి రోజు వెళ్ళ రావడానికి వేలుగా ఉన్న మా మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో చదువుతానని అంటోంది. అక్కడ సరైన వసతులు లేవు. మంచి లెక్చరర్లు కూడ లేరంటే తాను స్వయంగా చదువుకుని ఐఐటిలో సీటు సంపాదించుకుంటానని చెపుతున్నది. లెక్చరర్లు చెప్పి చదివిస్తేనే ర్యాంకులు రావడం కష్టం కదా? అలాంటిది స్వంతంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవడం కష్టం కదా అంటే వితండవాదం చేస్తున్నది. తాను ఏకలవ్యునిలాగా చదివి ర్యాంకులు సాధిస్తానంటున్నది. ఎవరు ఎన్ని చెప్పినా వినడం లేదు. ఈ నెల రోజుల్లో రెండు కిలోల బరువు తగ్గింది ఇప్పుడు ఆమె బరువు 37 కిలోలు ఉంది. రుతుక్రమంలో సమస్యలు ఉన్నాయి. అనవసరంగా భయపడుతున్నది. ఏదో గ్రహదోషం ఉంటుందని భావించి శాంతి చేయించాము అయినా ఆమెలో మార్పు రాలేదు. ఈ దశలో మాకు తెలిసిన ఒక లెక్చరరు సైకాలజిస్టుకు చూపమన్నారు. ఆ మాటవిని తనకు మానసిక సమస్యలు ఏవీ లేవని, అలా లోపంఉంటే జిల్లాలో మొదటిస్థానం ఎలా వస్తుందని అంటున్నది. ఆమె అభిప్రాయం నిజమే కదా అనిపిస్తున్నది. మానసిక సమస్యలు ఉన్నవారు చదువులో వెనుక బడతారని విన్నాను. ప్రథమ శ్రేణి విద్యార్థిలో కూడ మానసిక సమస్యలు ఉంటాయి అంటే నమ్మలేకపోతున్నాము. ఈ పరిస్థితులలో ఏమి చేస్తే మంచిదో సరైన సలహా ఇవ్వండి .

- ఒక సోదరి, ఎపి



**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి అనవసరమైన భయం, ఆందోళనకు గురవుతున్నదని భావించక తప్పదు. ఆమె ఎక్కడా ఉండలేక పోతున్నది. బరువు తగ్గింది. రుతుక్రమంలో తేడాలు ఉన్నాయి. ఈ ప్రాథమిక అంశాలను విశ్లేషిస్తే ఆమెలో హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన ఉందని భావించక తపపదు. ఆమె మంచి విద్యార్థి అనడంలో సందేహం లేదు. జిల్లాలో మొదటి ర్యాంకు తెచ్చుకున్న ఆమెలాంటి చాలమంది చదివే కాలేజిలో చదవడానికి భయపడుతుండవచ్చు. ఇప్పుడు తనకంటే బాగా చదివేవారు, తనతో సమానమైన వారితో పోటీపడవలసి ఉంటుందన్న సంకోచం ఆమెను భయానికి గుర్తి చేస్తుండవచ్చు. అందరు బాగ చదివే పిల్లలతో పోటీపడి ప్రథమ శ్రేణిలో నిలవడం కష్టమని ఆమె భావిస్తుండ వచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన తాను చాల డబ్బున్న పిల్లల మధ్య ఉండటానికి సంకోచిస్తుండవచ్చు. వారితో సమానంగా బట్టలు, డబ్బు లేదన్న అంశం ఆత్మన్యూనతకు దారితీసి ఉండవచ్చు. ఆమె నిద్రాహారాలు తగ్గించి రాత్రి పగలు కష్టపడి చదివి ర్యాంకు తెచ్చుకుని ఉంటుంది. దీనివల్ల ఆమెలో దీర్ఘకాళిక ఒత్తిడి కొనసాగి డిప్రెషన్‌కు దారితీసి ఉండవచ్చు. ఇవన్నీ కలసి ఆమెలో పోటీ నుంచి తప్పుకునే మానసిక స్థితిని కల్పించి వుండవచ్చు. క్రీడాకారులుకూడ కొంతమంది క్లిష్టమైన సమయాలలో ఇలా వ్యవహరిస్తుంటారు. ఇలాంటి సమస్యను 'విత్ డ్రాయల్ సింద్రోమ్' అంటారు. అంటే ఉపసంహరించుకోవడం లేదా వెనుదిరిగి పారిపోయే మానసిక లక్షణం అన్నమాట. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించడం, ఉత్తమం. సైకాలజిస్టు అనునయంతో అన్ని విషయాలు రాబట్టి, విశ్లేషించి సమస్యలను తెలుసుకుంటారు. తగిన విధంగా మానసిక చికిత్స అందిస్తారు. ఆమెలో ఉన్న అనవసర భయాలను తొలగించి ఆత్మవిశ్వాసం కలిగిస్తారు. ఇక మీరు భావించినట్టు మంచి మార్కులు తెచ్చుకునే వారిలో మానసిక సమస్యలు ఉండవని భావించడం పొరపాటు. తెలివి తేటలు, మేధస్సుకు మానసిక సమస్యలకు సంబంధం లేదు. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు కూడ, డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. కాబట్టి తక్షణం ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. కొద్ది రోజులు ఆలస్యమైనప్పటికి మానసికంగా కోలుకున్న తరువాత కాలేజీకి పంపండి. లేదా ఐఐటి లాంటి పెద్దలక్ష్యం పెట్టుకోకుండా మీ మండలంలోని కాలేజికి పంపండి. అయినా కౌన్సెలింగ్ తప్పనిసరి అని గుర్తించండి. ❑

# కూలీ రెండు రూపాయలు

**ఆధ్యాత్మికం**



సాయి సచ్చరితలోకనబడే పేరు వామన్ గోండ్‌కర్. సాయిబాబా భిక్ష స్వీకరించిన ఐదు గృహాలలో ఒకటి. ఈయన గృహంలోనేరాధాకృష్ణమాయి కొంతకాలం నివసించింది. ఆమె అనేక సాయి మహిమలను ఈ గృహంలోనే చూపించింది. సాయిబాబా భిక్ష చేసే ఈ గృహం ద్వారా కొన్ని విశేషాలను గ్రహించవచ్చును. సాయిబాబా ఈ గృహాన్ని ఒక వైపు నుంచి ఎక్కి రెండవ వైపు నుంచి దిగాడు నిచ్చేన ద్వారా. అందువలన రాధాకృష్ణమాయికి జ్వరం తగ్గటం సాయి మహిమగా పేర్కొంటారు. ఇది ఒక వింత మార్గము,జలుబ్బును నయం చేసేందుకు. గృహన్ని ఎక్కటం, దిగటం ఒక నిచ్చేన ద్వారా చేశాడు సాయి. ఆ నిచ్చేన తెచ్చిన వ్యక్తికి అణానో, బేడో ఇవ్వక రెండు రూపాయలు ఇవ్వటం అందరినీ ఆశ్చర్య పరచింది. సాయి చెప్పారు 'సేవను ఉచితంగా ఎవరూ పొందరాదు. కష్టమునకు తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలి. ఇక్కడ తగిన ప్రతి ఫలము లేదా కూలీ అంటే, సేవ చేయించుకున్నవాడు ఆ సేవకు ఇవ్వ గలిగిన దానికంటే కొంచెం ఎక్కువగానే అనుకోవాలి. ఆ రెండు రూపాయల విషయంలోని అసలు రహస్యాన్ని శ్రీ శివనేశన్ స్వామి గారు తెలిపారు. ఆ నిచ్చెన తెచ్చినది వెంకూ షింపే కాంబ్లేకర్. అతనికి సంతానం లేదు. సాయి ఇచ్చిన రెండు రూపాయలను మహా ప్రసాదంగా స్వీకరించాడు. వాటిని పూజా మందిరంలో పెట్టుకుని పూజించాడు. రెండు రూపాయలు ఇద్దరి కుమారులకు ప్రతీక కాబోలు. ఇరువురు పుత్రులు జన్మించారు వెంకూషింపే కాంబ్లేకర్‌కే. అతని కోర్కె అలా తీర్చారు గోండ్కర్ గృహం ముందు రెండు రూపాయ లిచ్చి. సాయిబా కష్టానికి తగిన కూలీ నివ్వటమే గాక కాంబ్లేకర్ కోరుకున్నను అతని ఇచ్చను నెరవేర్చాడు. ఈ సంఘటన జరిగింది వామన్ గోండ్కర్ ఇంటి వద్ద. గోండ్కర్ షిరిడీలో భూస్వామి. అతనే లెండీ బాగ్‌ను మారేశ్వర్ ప్రధాన్‌కు విక్రయించాడు సాయి బాబా కోసం. ప్రధాన్ దానిని సంస్థానానికి సమర్పిం చాడు. వామన్ గోండ్కర్ 15 మార్చి 1964న సమాధి చెందాడు. వామన్ గోండ్కన్ వలె సాయికి సేవ చేస్తూ భక్తులకు సహాయ పడుదుము గాక.

- యం.పి.సాయినాథ్



# వన్డే విక్టరీ జోష్‌తో మరో టి20 సిరీస్!

## నేటి నుంచి భారత్ విండీస్ మధ్య ఐదు టి20 సిరీస్

**ట్రినిడాడ్,ఆగస్టు 2:** ప్రయోగాలుచేసి మరీ విండీస్‌పై వన్డేసిరీస్ సొంతంచేసుకున్న టీమిండియా రెండురోజుల వ్యవధిలోనే మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఈసారి వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌లో తలపడుతోంది. హార్ధిక్ పాండ్య నాయకత్వంలోని భారత్ బరిలోని దిగుతుండగా కీలక ఆటగాళ్లను ఎంపికచేసుకుని మరీ విండీస్ సిద్ధం అయింది. కుర్రాళ్లకు సదవకాశం వచ్చిన ఈసిరీస్‌ను వినియోగించుకుంటే వచ్చే ఏడాది జరిగే పొట్టికప్ సంగ్రామంలో ఆడే అవకాశం వచ్చింది. ఇకకొత్తసిరీస్‌లో ఐదు టి20ల సిరీస్ వచ్చింది. యువ బౌలర్లు అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్,ముకేష్‌కుమార్, చాహల్, రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌తోకూడిన భారతబౌలింగ్‌దళం బరిలోకి వస్తున్నది. రోవ్‌మన్‌పావెల్, కేల్ మేయర్స్, రోస్టన్‌ఛేజ్, హెట్‌మెయిర్, పూరన్, హోల్డర్ వంటి హేమాహేమీలైన టి20 బ్యాటర్లను తట్టుకుని పరుగులు కట్టడిచేయాలి. భారత్ వెస్టిండీస్‌లమధ్య టి20 సిరీస్ మ్యాచ్‌లు తొలిటి20 గురువారం జరుగుతుంది. రెండో టి20 ఆరోతేదీ, మూడు ఎనిమిది, నాలుగో టి20 12వ తేదీ ఐదో టి20 మ్యాచ్ ఆగస్టు 13 జరుగుతుంది.రాత్రి ఎనిమిది గంటలకు ఈమ్యాచ్‌లన్నీ ప్రారంభం అవుతాయి. ఇక భారత్ జట్టులో హార్ధిక్ పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ,సంజుశాంసన్, అక్షర్‌పటేల్, చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లుంటారని అంచనా. విండీస్‌నుంచి రోవ్‌మన్‌పావెల్, కేల్‌మేయర్స్, జాన్సన్ ఛార్లెస్, రోస్టన్ ఛేజ్,షిమ్రోఎన్ హెట్‌మెయర్, నికోలస్‌పూరన్; రొమారియో షెపర్డ్, ఒషానె థామస్, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్, అల్జారీజోసఫ్‌లను బోర్డునిర్ణయించింది.


# వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్, కుల్దీప్‌లు టాప్!

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 2:1తో టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్‌కిషన్, కుల్దీప్ యాదవ్‌లు తన స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో ఇషాన్‌కిషన్ 43వ ర్యాంక్, బౌలర్లలో కుల్దీప్ 14వ ర్యాంకును సొంతంచేసుకున్నారు. విధ్వంసక ఓపెనర్ ఇషాన్ రెండో టెస్టు,మూడు వన్డేల్లో వరుసగా నాలుగు అర్ధసెంచరీలు కొట్టాడు. దాంతోఈ లెఫ్ట్ హ్యాండర్ 14 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంకు సొంతంచేసుకున్నాడు. కుల్దీప్‌కూడా ఏకంగా 8స్థానాలు మెరుగుపడి 14వ ర్యాం కులో నిలిచాడు. ఈ సిరీస్‌లో కుల్దీప్‌మూడు వన్డేల్లోను ఏడు వికెట్లు తీసాడు.వన్డేసిరీస్‌లో రెండు, మూడు వన్డేలకు దూరంగా ఉన్న కోహ్లీ, రోహిత్‌లు ఒక్కో స్థానం కోల్పోయారు. అంతకుముందు టాప్10లో హిట్‌మ్యాన్ ఉంటే 11వస్థానం, 8వ స్థానంలో ఉన్న కోహ్లీ 9వ ర్యాంకుకు పడిపోయారు. ఇక బౌలింగ్ రాంకింగ్స్‌లో గాయంతో వన్డే సిరీస్‌కు దూరంఅయిన మహ్మద్‌సిరాజ్ ఒకస్థానం దిగజారి 677 పాయింట్లతోనాలుగో స్థానంలోనిలిచాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజం టాప్‌రాంక్ కాపాడుకున్నాడు. 886 పాయింట్లతో బాబర్ ఆజమ్ తొలిస్థానంలో ఉండగావండర్‌డుసెన్777 పాయింట్లతో రెండు,755 పాయింట్లతో ఫకర్‌జమాన్ మూడోస్థానంలో ఉన్నాడు. టీమిండియానుంచి శుభ్‌మన్‌గిల్ 724 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. ఇకబౌలర్ల విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 705 పాయింట్లతో టాప్‌లో ఉంటే 686 పాయింట్లతో మిచెల్‌స్టార్క్, 682 పాయింట్లతో రషీద్‌ఖాన్‌లు రెండుమూడుస్థానాల్లో నిలిచారు.










# ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్‌లో.. సింధు, ప్రణయ్,శ్రీకాంత్‌ల బోణీ

**సిడ్నీ:** భారత స్టార్ షట్లర్ పివిసింధు, ప్రణయ్; కిడాంబిశ్రీకాంత్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో బోణీచేసారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలిరౌండ్‌లో మాజీ వరల్డ్ ఛాంపియన్ పివిసింధు 21-18, 21-13 తేడాతో భారత్‌కే చెందిన అష్మితా చాలిహాపై గెలుపొందింది. తనకంటే జూనియర్ అయిన అష్మితాపై పివిసింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండుగేమ్స్‌ను వరుసగా గెలిచి రెండోరౌండ్‌కు దూసుకువెళ్లింద.ఇ తొలిరౌండ్‌లో కాస్తపోరాడిన అష్మితా రెండో రౌండ్‌లో సింధు స్మాష్‌లైన్‌గేమ్‌కు చేతులెత్తేసింది. పురుషుల సింగడిల్స్‌లో ఆరోసీడ్ హెచ్‌ఎస్‌ప్రణయ్ 21-18, 16-21, 21-15 తేడాతో హాంకాంగ్ షట్లర్ లీచూక్‌యీని ఓడించాడు. ఈ విజయం కోసం ప్రణయ్ ఎక్కువ శ్రమించాడు. హాంకాంగ్‌ప్లేయర్ గట్టిపోటీ ఇవ్వడంతోమూడు గేమ్స్‌లోనూ ప్రణయ్ ఎంతోకష్టపడాల్సివచ్చింది. రెండో గేమ్ ఓడినా మూడో గేమ్‌లో పుంజుకుని హాంకాంగ్ ప్లేయర్‌ను మట్టికరిపించాడు. ఇక మరో మ్యాయచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 21-18, 21-7 తేడాతో జపాన్ ప్లేయర్ కేంటా నిషిమోటోను చిత్తుచేసాడు. శ్రీకాంత్ ఆడుతూ పాడుతూ ఈగేమ్ గెలిచాడు. ముందురోజు ప్రారంభం అయిన ఈ టోర్నీలో కామన్వెల్త్ గేమ్స్ రజత పతకధారులు డబుల్ షట్లర్లు పుల్లెల గాయిత్రి ట్రీసీ జాలీలు శుభారంభంచేసారు. 17వ ర్యాంకర్ గాయత్రి ట్రీసా 21-16, 21-17 తేడాతో 29వ ర్యాంకర్ కేథరిన్ చోయిజోసెఫైన్‌వు జోడీని మట్టికరిపించారు.

# వర్సిటీ గేమ్స్‌లో అథ్లెట్ పరుగు విడియో వైరల్!



**బీజింగ్:** చైనాలో జరుగుతున్న వేసవి వరల్డ్ యూనివర్సిటీగేమ్స్‌లో మహిళల 100 మీటర్ల రేసు విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొత్త రికార్డులేమీ కాదు కానీ ఈ టోర్నీలో ఒక అథ్లెట్‌ప్రదర్శన విస్తుపోయేలాచేసింది. అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఈ అథ్లెట్ కనీస పోటీ కూడా ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆటకు ముందు వార్మప్ మూవ్‌మెంట్స్‌కూడా చేయలేకపోయింది. ఆమెప్రవర్తన అక్కడున్నవారిని ఆశ్చర్యపోయేలాచేసింది. చెంగ్డూవేదికగా జరుగుతున్న 31వ సమ్మర్ వరల్డ్‌వర్సిటీగేమ్స్ జరుగుతున్నాయి.మహిళల 100 మీటర్ల రేస్ నిర్వహించగా సోమాలియా తరపున నస్రా అబుకర్ ఆలీ అనే అథ్లెట్‌పాల్గొంది. రేసుప్రారంభానికి ముందు ఆటగాళ్లంతా పోటీకి సిద్ధం అవుతూ వార్మప్‌మూవ్‌మెంట్స్ చేస్తుంటే నస్రా వాటిని చేయలేకపోయింది. ఈ పోటీకి ఆమె ఏమాత్రం ఫిట్‌గా లేదు. ప్రారంభం కాగానే అథ్లెట్లు చిరుతల్లా దూసుకుపోతుంటే నస్రా మాత్రం చాలా నిదానంగా పరిగెత్తుతూ కనిపించింది. మిగిలినవారంతా 12 సెకన్లలోపే రేసును పూర్తిచేస్తే నస్రామాత్రం పార్కులో పరుగెడుతున్నట్లు బాధ్యతా రాహిత్యంగా ఉంది. ఈరేస్ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కాగా ఈ అథ్లెట్ నస్రా సోమాలియా అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు మేనకోడలు కావడం ఈ వివాదానికి మరింత ఆజ్యంపోసింది. బంధుప్రీతి కారణంగానే కనీస అర్హతకూడా లేని ఈమెను పోటీలకు ఎంపికచేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

# భద్రత రీత్యా భారత్ పాక్ మ్యాచ్ రీషెడ్యూల్!



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్ కోసం అన్ని జట్లు సిద్ధం అవుతున్నాయి. భారత్ పాక్ మ్యాచ్‌తేదీపై మాత్రం ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. భద్రతా కారణాల రీత్యా ఈమ్యాచ్ తేదీ మార్పుపై బిసిసిఐ, ఐసిసి అధికారిక ప్రకటన చేస్తాయని తెలుస్తోంది. తేదీమార్పుపై అటు పాక్‌క్రికెట్‌బోర్డుకూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముందుగా విడుదలచేసిన షెడ్యూలుప్రకారం భారత్ పాక్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా జరగాలి. అయితే నవరాత్రి ఉత్సవాల ప్రారంభంరోజునే ఈమ్యాచ్ ఉండటంతో భద్రతా సంస్థలు మ్యాచ్‌తేదీనిమార్చాలని బిసిసిఐకి సూచించాయి. దీనితో మ్యాచ్‌తేదీని ఒకరోజు ముందుకు అంటే 14వ తేదీకి మార్చాలని నిర్ణయించినట్లు సమాచారం. పిసిబి కూడా ఈ తేదీకి అంగీకరించింది. పాకిస్థాన్ తలపడే రెండు మ్యాచ్‌ల తేదీలమార్పులకు సంబంధించి ఐసిసి, బిసిసిఐ చేసినప్రతిపాదనలకు పిసిబి అంగీకరించిందని తెలుస్తోంది. అక్టోబరు 14న తెలోమ్యాచ్ అంతకుముందు శ్రీలంకతోజరిగే మ్యాచ్ తేదీ కూడా మార్చాలనినిర్ణయించినట్లు సమాచారం. బాబర్ ఆజమ్ సేనశ్రీలంకతో హైదరాబాద్‌లో అక్టోబరు 12న మ్యాచ్ ఆడాలి. అయితే మొదటిమ్యాచ్ తేదీ మారుతుండటంతో ఈమ్యాచ్‌ను కూడా రెండురోజులముందుకు అంటే అక్టోబరు పదవ తేదీకి జరుపుతారని సమాచారం. దీనితో భారత్‌తోమ్యాచ్‌కుముందు పాకిస్థాన్‌కు మూడు రోజుల వ్యవది లభిస్తుంది. రెండుమ్యాచ్‌ల తేదీలను మార్చేందుకు ఐసిసి, బిసిసిఐలు పిసిబిని సంప్రదించాయి. మరికొన్ని జట్లుకూడా మ్యాచ్‌లను రీషెడ్యూలుచేయాలనికోరుతున్నాయి. దీనితో త్వరలో అప్‌డేటెడ్ షెడ్యూలును ప్రకటించేందుకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.

# వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లకు ఫిట్చ్ రేటింగ్స్ ఎఫెక్ట్

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఫిట్చ్ రేటింగ్ ఏజెన్సీ తగ్గించడం ఇందుకు కారణం. ఎఎఎగా ఉన్న రేటింగ్‌ను ఎఎప్లస్‌కు తగ్గించడంతో పాటు రానున్న మూడేళ్లలో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని సంకేతాలిచ్చింది. పెరుగుతున్న రుణ భారాన్ని ఇందుకు కారణంగా చూపింది. 2011లోనూ ఇలానే స్టాండర్డ్ అండ్ పూర్ రేటింగ్ ఏజెన్సీ అమెరికా రేటింగ్‌ను తగ్గించింది. అప్పట్లో ప్రపంచ మార్కెట్లూ ఇలానే స్పందించాయి. ఇప్పుడూ అదే తరహాలో స్పందించడంతో సూచీలు పతనమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలూ నష్టాల బాటపట్టాయి. దేశీయ సూచీల నష్టానికి కొన్ని ఇతర కారణాలూ తోడయ్యాయి. మొత్తానికి ఫిట్చ్ ఎఫెక్ట్‌తో సెన్సెక్స్ ఓ దశలో 1000కిపైగా నష్టపోయింది. తర్వాత కోలుకుంది. ఆసియా



మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా, యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 66,064.41 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగించింది. ఓ దశలో వెయ్యికిపైగా పాయింట్లు క్షీణించి 65,431.68 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి కాస్త కోలుకుని 676.53పాయింట్లు నష్టపోయి 65,782.78 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 207 పాయింట్లు క్షీణించి 19,526.55 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లూ క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో గత కొన్ని రోజులుగా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నారు. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.

## కింగ్ ఫిషర్‌తోనే మాల్యా పతనం: కిరణ్ మజుందార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా గురించి తెలియని వారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎందుకంటే బ్యాంకులకు రూ.9వేల కోట్లకుపైగా రుణాలు ఎగేసి, విదేశాలకు పారిపోయిన వ్యక్తిగా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన్ను భారత్‌కు తీసుకు వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ఆయనపై ముద్ర పడింది. దీనంతటికీ కారణం ఆయన స్థాపించిన కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ అనే చెప్పుకోవాలి. 2008 వరకు విజయ్ మాల్యా దేశంలో లిక్కర్ కింగ్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యాపారవేత్త. మెక్ డొవెల్, యునైటెడ్ బ్రూవరీస్ సంస్థలకు అధినేతగా ఉన్నారు.



కానీ చివరకు వ్యాపారాలన్నీ అమ్ముకుని, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసేసుకుని విదేశానికి పారిపోయే పరిస్థితికి దారి తీసిన కారణాన్ని మరో ప్రముఖ వ్యాపారవేత్త బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను ఆమె పంచుకున్నారు. మాల్యా తనకు మంచి స్నేహితుడిగా ఆమె పేర్కొన్నారు. తనను సోదరిగా ఆయన పిలిచే వారని చెప్పారు. యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధినేతగా ఉన్న మాల్యా కొత్త వ్యాపారాల్లో ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో 2003లో కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ స్థాపించడమే ఆయన చేసిన పెద్ద తప్పు అని కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. 2008లో ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన తర్వాత నుంచి మాల్యా పతనం మొదలైనట్లు చెప్పారు. 'వేగంగా అంతర్జాతీయ సర్వీసుల్లోకి వెళ్లడమే పెద్ద తప్పిదం. ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి ఆయన సామ్రాజ్య క్షీణత మొదలైంది. ఎయిర్‌లైన్స్ ఆర్థికంగా లాభసాటి కాలేదు. బీర్ వ్యాపారం వెలిగిపోతోంది. దానికే పరిమితమై ఉంటే అతడు ఇప్పటికీ గొప్ప విజయవంతమైన వ్యాపారవేత్తగా కొనసాగే వారు అని కిరణ్ మజుందార్ షా వివరించారు.

## క్షీణించిన అమెరికా క్రెడిట్ రేటింగ్స్


**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగో లేదు. చైనా తర్వాత యుఎస్ పరిస్థితి సన్నగిల్లిందని రేటింగ్ ఏజెన్సీ చర్యలు హెచ్చరిస్తున్నాయి. ఇది నిజంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు షాకింగ్ న్యూసే. ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్ ఆర్థిక, రుణాల పరిస్థితి మరింత దిగజారిందని ఏజెన్సీ పేర్కొంది. 2011 తర్వాత అమెరికా క్రెడిట్ రేటింగ్ పడిపోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఫిట్చ్ అమెరికా రేటింగ్‌ను ఎఎఎ నుంచి ఎఎప్లస్‌కి తగ్గించింది. పెరుగుతున్న అప్పుల భారం దృష్ట్యా తాజా తగ్గింపు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా అప్పులు జిడిపిలో 98శాతంగా ఉన్నాయి. గత 20యేళ్లలో అమెరికాలో పాలనా స్థితి మరింత దిగజారిందని ఫిట్చ్ పేర్కొంది. ఫిట్చ్ అనేది దేశాలు లేదా కంపెనీల క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే ప్రపంచం లోని మూడు ప్రధాన స్వతంత్ర ఏజెన్సీల్లో ఒకటి. అయితే యుఎస్ ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ దీనిని ఏజెన్సీ తాజా చర్యను ఏకపక్షమైనదిగా పేర్కొన్నారు. 2018-2020 మధ్యకాలానికి సంబంధించిన పాత డేటా ఆధారంగా ఏజెన్సీ ఈ రేటింగ్‌ను ఇచ్చిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో రేటింగ్ మరింతగా దిగజారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులు క్రెడిట్ రేటింగ్‌లను ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలు తీసుకోవటానికి బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. కంపెనీ లేదా ప్రభుత్వ సాధనాల్లో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎంత రిస్క్ ఉంటుందో ఇది చూపిస్తుంది. యుఎస్ ప్రభుత్వ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దాని ఆర్థిక



వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద పరిమాణాన్ని కలిగిఉంది. ఇతర దేశాల కంటే స్థిరంగా ఉంది. అయితే ఈ యేడాది ప్రభుత్వం తీసుకున్న రుణంపై భారీ రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారితే అది పరోక్షంగా ప్రపంచదేశాల ఆర్థికాలను దెబ్బతీస్తుంది.

## హార్లే డేవిడ్‌సన్ ధరలు పెంపు!

**ముంబై, ఆగస్టు 2:** హార్లే డేవిడ్‌సన్ ప్రియులకు భారీ షాక్. హీరో మోటోకార్ప్ హార్లే డేవిడ్‌సన్ బైక్స్ లేటెస్ట్ బైక్ ధరలను భారీగా పెంచేసింది. ఏకంగా రూ.,10,500మేర ధరలను పెంచింది. ఈ పెరుగుదల అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని హీరోమోటోకార్ప్ ధృవీకరించింది. ధర పెంపు తర్వాత, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 బైక్ ధర రూ.2,39,500 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ప్రారంభ ధర ఆగస్టు 3 వరకు అందు బాటులో ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారులు రూ.5వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించి బైక్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. హీరో మోటోకార్ప్ గత నెలలో విడుదల చేసిన హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 కొత్త ధరను ప్రకటించింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, హార్లీ డేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్రారంభించినప్పటి నుంచి మంచి ఆదరణ





లభించిందనీ, ఆన్‌లైన్ బుకింగ్‌ల తదుపరి విండోకు వర్తించే కొత్త ధరను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో భాగస్వామ్యంతో, అమెరికా ప్రీమియం ఆటోమొబైల్ హార్లే డేవిడ్‌సన్ భారత మార్కెట్‌లో తన పోర్ట్‌ఫోలియోను అందు బాటులోకి తెస్తోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు హీరో మోటోకార్ప్ ధృవీకరించింది.

## ఇండిగో నికరలాభం రూ.3091 కోట్లు

**ముంబై,ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అత్యధిక లాభాలను నమోదుచేసింది. మొదటి త్రైమాసికంలో రూ.3091 కోట్ల నికరలాభం ఆర్జించింది. రాబడులు కూడా 30శాతం పెరిగాయి. క్రమానుగతంగా లాభాలు 236శాతం లాభాలు ఆర్జించాయి. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో ఇదే కాలంలో చౌకధరల విమానయానసంస్థ 1064.2 కోట్లనష్టం చవిచూసింది. ఏడాది గడిచేసరికి ఒక్కసారిగా లాభాల్లోకి దూసుకువచ్చింది. అదేవిధంగా మార్చి త్రైమాసికంలలో నికరలాభం కూడా 236శాతం పెరిగింది. 919.8 కోట్ల మేర నమోదయి లాభం ఒక్కసారిగా రూ.3091 కోట్లకు చేరింది. టికెట్ల ధరలు పెంచడం, పోటీ నీరసించడంతో ఇండిగో నికరంగా 16,683 కోట్ల అమ్మకాలుచేసింది. గత ఏడాదితోపోలిస్తే 29.7శాతం వృద్ధిని నమోదుచేసింది. 12,855.3కోట్లు గత ఏడాది తొలిత్రైమాసికంలో నమోదుచేసింది. మార్చి త్రైమాసికంతో పోలిస్తే 17.8శాతం పెరిగింది. ఇక రాబడులపరంగాచూస్తే 17160 కోట్లరూపాయలు ఆర్జించింది. నిర్వహణ పనితీరు, సేవల అమలు, మార్కెట్‌సానుకూల పరిస్థితులే రాబడులను పెంచినట్లు సిఇఒ పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ఈత్రైమాసికంలోనే కొత్తగా 500విమానాలను ఆర్డర్‌చేసామని సిఇఒ తెలిపారు.

## బిఎఫ్‌ఎస్ఐ రంగాల్లో లాభాల వృద్ధి

### మోతీలాల్ ఓస్వాల్ అంచనా

**ముంబై, ఆగస్టు 2:** దేశంలోని బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ రంగాల పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని ప్రముఖ ఆర్థికసేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ ప్రకటించింది. దేశీయ బ్రోకరేజి సంస్థ ఈ త్రైమాసికంలో ఈ రంగాల సేవలు 120 విభిన్న కంపెనీల సేవలను పరిగణనలోనికి తీసుకుని అంచనా వేసింది. వీటి అంచనాలు ఏటికేడాది చొప్పున చూస్తే 47శాతం పెరిగినట్లు వివరించింది. నిఫ్టీ 12 నెలల గరిష్టంగాను, ఐదు శాతం డిస్కౌంట్‌లో సుదీర్ఘ కాలంపు సగటులో నడిచినట్లు మోతీలాల్ ఓస్వాల్ వివరించింది. ప్రత్యేకించి బిఎఫ్‌ఎస్ఐ, ఆటో రంగాలు 42 శాతం వార్షిక వృద్ధితో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగం 10,200 కోట్లు లాభాలు ఆర్జించింది. అదే గత ఏడాది తొలి త్రైమాసికంలో 2900 కోట్లు నష్టం చవిచూసింది. నిఫ్టీ 50సూచీలో ఉన్న 43 కంపెనీలు 43శాతం లాభాల్లో వృద్ధిని నమోదు చేసాయి. టాటామోటార్స్ బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులున్నాయి.





బ్యాంకుల రాబడుల వృద్ధి కూడా స్థిరంగా ఉంది. యూనియన్ బ్యాంకు 15 బేసిస్ పాయింట్లు పెరిగినట్లు మోతీలాల్ ప్రకటించింది. ఇక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపరంగా చూస్తే గత ఏడాది నుంచి చూస్తే మొదటి త్రైమాసికంలో రూ.24,300 కోట్లు లాభదాయకతను నమోదు చేసాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.8300 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీలు ఈ సారి లాభాలు పెంచుకోగలిగాయి. ఇక ఐటి సేవలరంగపరంగా కంపెనీల పనితీరు నీరసించింది.

## ఆటో సేల్స్ రివర్స్‌గేర్!

**ముంబై, ఆగస్టు 2:** దేశీయంగా ఆటో అమ్మకాలు జులైలో నెమ్మదించాయి. మారుతి సుజుకీ, హ్యుండాయ్ మోటార్స్ కంపెనీల విక్రయాలు ఒక అంకె వృద్ధికి పరిమితమయ్యాయి. మారుతి సుజుకీ గత ఆర్థిక సంవత్సరం జులైలో మొత్తం 1,75,916 వాహనాలను విక్రయించగా, జులైలో ఈ సంఖ్య స్వల్పంగా 3శాతం పెరిగి 1,81,630 యూనిట్లకు చేరింది. 'ఈ జులైలో మా ఎస్‌యువి అమ్మకాలు 42,620 యూనిట్లు. కేరళ ఓనమ్ పండుగతో ప్రారంభం కానున్న పండుగ సీజన్ నుంచి ఆటో పరిశ్రమ అమ్మకాల్లో వృద్ధి ఆశించవచ్చు' అని కంపెనీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. హ్యుండాయ్ మోటార్స్ ఇండియా ఈ జులైలో 66,701 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే ఏప్రిల్‌లో అమ్మిన 63,851 వాహనాలతో



పోలిస్తే నాలుగు శాతం అధికం. 'స్పోర్ట్ యుటిలిటీ వెహికల్ వాహనాలకు డిమాండ్ లభించడంతో జులైలో దేశీయంగా 60వేలకుపైగా అమ్మకాలను సాధించగలిగాము' అని కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ తెలిపారు. టాటా మోటార్స్ స్వల్పంగా అమ్మకాలు తగ్గాయి. గతేడాది జులైలో 81,790 వాహనాలను విక్రయించగా, ఈ జులైలో నాలుగుశాతం తగ్గుదలతో 80,633 యూనిట్లకు పరిమితమయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 18శాతం వృద్ధి సాధించింది. గతేడాది జులైలో మొత్తం 56,148 యూనిట్లకు విక్రయించగా, ఈ జులైలో 66,124 వాహనాలను అమ్మింది. ముఖ్యంగా ప్యాసింజర్ విభాగంలో 29శాతం వృద్ధిని నమోదు చేసింది. ద్విచక్ర వాహన విక్రయాలకు డిమాండ్ కొనసాగడంతో చెప్పుకోదగిన స్థాయిలో విక్రయాలు జరిగాయి. బజాజ్ ఆటో 10శాతం తగ్గుదలను నమోదు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 12శాతం, హీరోమోటోకార్ప్ 32శాతం, టివిఎస్ మోటార్స్ 4శాతం అమ్మకాలు చొప్పున పెరిగాయి. మొత్తంగా వార్షిక ప్రాతిపదికన ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 3శాతం స్వల్ప పెరుగుదల నమోదు చేశాయి. ఈ జులైలో వీటి విక్రయాలు 3,52,492 యూనిట్లకు చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.